TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక




మంగళవారం మార్చి 10, 2026 | సంపుటి :01 | సంచిక :51 | రంగారెడ్డి | పేజీలు -12 | వెల-1

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## యుద్ధమొస్తే చమురు మంటలే..

## మళ్లీ 1973 నాటి పరిస్థితులు?



ఊహించిందే జరిగింది. ప్రపంచ ఇంధన రవాణాకు జీవనాడి లాంటి హర్మూజ్ మూసివేత, గల్ఫ్ దేశాల చమురు క్షేత్రాలపై దాడులతో అంతర్జాతీయంగా చమురు ధరలు భగ్గుమన్నాయి. నెల రోజుల క్రితం 70 డాలర్ల దిగువన ఉన్న బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర.. నేడు 110 డాలర్లు దాటింది. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న యుద్ధం పదో రోజుకు చేరిన వేళ వీటి ధరలు ఈ స్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో 1973 నాటి చమురు సంక్షోభాన్ని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. మళ్లీ ఆ నాటి పరిస్థితులు తలెత్తుతాయా అన్న భయాందోళనలు వ్యక్తంచేస్తున్నారు. పేజి 2లో ▶

## ఇరాన్ వార్..

## ఆ చిన్న ద్వీపాన్ని టచ్ చేయని ట్రంప్..?

అటు అమెరికా-ఇజ్రాయెల్, ఇటు ఇరాన్ దాడులతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌తోపాటు అల్బాజ్‌లోని నాలుగు చమురు నిల్వ కేంద్రాలు, ఉత్పత్తి కేంద్రంపై ఇజ్రాయెల్ బలగాలు దాడులు చేశాయి. దాంతో ఆ దేశ గగనతలంపై దట్టమైన పొగ అలముకుంది. ఇదే సమయంలో ఒక చిన్న దీవి పేరు వెలుగులోకి వచ్చింది. అదే ప్రపంచ ఇంధన ఎగుమతిలో కీలకమైన ఖర్గ్ ఐలాండ్ . ఈ దాడుల్లో ఇప్పటివరకు దీనిని మాత్రం ముట్టుకోలేదు. అయితే దీనిపై దాడి చేయాలని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆలోచిస్తున్నారట..! పేజి 2లో ▶



## కొత్త సవాళ్లను ఎదుర్కోవాలంటే...

### పోలీసులు అప్‌గ్రేడ్ కావాలి: సీఎం రేవంత్



- అప్‌గ్రేడ్ కావాలి: మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త తరహా నేరాలు పెరుగుతున్నాయని, వాటిని ఎదుర్కోవడానికి పోలీసులు సాంకేతికంగా అప్‌గ్రేడ్ కావాలని సీఎం పిలుపునిచ్చారు.
- సవాళ్లు: కంటికి కనిపించని (సైబర్/టెక్నికల్) నేరాలను కనిపెట్టడం పెద్ద సవాలుగా మారిందని, మనకున్న వనరులతోనే వీటిని అధిగమించాలని చెప్పారు.
- ప్రజల సేవ: ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారానే పోలీస్ శాఖకు గౌరవం పెరుగుతుందని స్పష్టం చేశారు.

హైదరాబాద్: ప్రజలకు మెరుగైన సేవలందించడం ద్వారానే పోలీసుశాఖకు గౌరవం పెరుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్త కొత్త మార్గాల్లో నేరాలు జరుగుతున్నాయని, దీంతో పోలీసులకు సవాళ్లు ఎదురవుతున్నాయని తెలిపారు. మనకున్న రిసోర్సుల ద్వారా మాత్రమే టెక్నికల్ ఛాలెంజ్‌ను అధిగమించగలమన్నారు. పోలీసు అధికారుల రీట్రీట్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భౌతికంగా కనిపించని నేరాలను కనిపెట్టడం సవాళ్లతో కూడుకున్నదని చెప్పారు.

## తాడేపల్లి రిటైనింగ్ వాల్‌కు మంత్రి లోకేశ్ శంకుస్థాపన

- దశాబ్దాల కల: తాడేపల్లి మహానాడు ప్రాంత ప్రజల చిరకాల కోరికైన రిటైనింగ్ వాల్ నిర్మాణానికి మంత్రి లోకేశ్ శంకుస్థాపన చేశారు.
- బడ్జెట్: ప్రకాశం బ్యారేజీ దిగువన కృష్ణా నది కుడి వైపున (0.900 కి.మీ నుండి 2.610 కి.మీ వరకు) ఈ నిర్మాణాన్ని రూ.294.20 కోట్లతో చేపట్టనున్నారు.



2లో..

## ఎఐ మీద కాదు ప్రజారోగ్యం మీద దృష్టి పెట్టండి

### పాలకల్తీ బాధితులను ఆస్పత్రిలో పరామర్శించిన షర్మిల



2లో..

## వెలుగుమట్ల బాధితులకు అండగా తెలంగాణ జాగృతి: కల్వకుంట్ల కవిత



ఖమ్మం: ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం నగరంలోని అంబేడ్కర్ భవనంలో వెలుగుమట్ల బాధితులను ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటివరకూ బాధితులకు ప్రభుత్వం అండగా లేదని విమర్శించారు. పేజి 2లో ▶

## సునీల్ నాయక్ ఈ నెల 12 వరకు విచారణకు హాజరు కావాల్సిందే: హైకోర్టు



విజయవాడ: ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఐపీఎస్ అధికారి ఎం.సునీల్‌నాయక్ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ అర్హతపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ నెల 12 వరకు సునీల్ నాయక్ విచారణకు హాజరు కావాలని హైకోర్టు ఆదేశించింది. గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు సునీల్ నాయక్ విచారణ ఇవాల్టితో ముగియనుంది. అయితే, దర్యాప్తు అధికారి విజ్ఞప్తి మేరకు విచారణను హైకోర్టు పొడిగించింది. మరోవైపు సునీల్ నాయక్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను కూడా 12కి వాయిదా వేసింది.

## తెలంగాణ సమస్యలను ఢిల్లీలో వినిపిస్తా: వేం నరేందర్‌రెడ్డి

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ తరపున రాజ్యసభ సభ్యులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారిద్దరికి రిటర్నింగ్ అధికారి ఇందుకు సంబంధించిన ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వేం నరేందర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించిన ఏఐసీసీ పెద్దలు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ సమస్యలను రాజ్యసభలో, ఢిల్లీలో వినిపిస్తానని పేర్కొన్నారు. వాటిని పరిష్కరించే విధంగా కేంద్రంపై ఒత్తిడి తెస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే అనుభవం గల సభ్యులు రాజ్యసభలో అడుగుపెడుతున్నారని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



## మూసీ పునరుద్ధరణను వ్యతిరేకించడమంటే రాష్ట్రానికి అన్యాయం చేయడమే: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: నల్ల చెరువు అభివృద్ధి చూస్తే ఆనందంగా ఉందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైడ్రా పునరుద్ధరించిన కూకట్‌పల్లి నల్ల చెరువును ప్రారంభించి ఆయన మాట్లాడారు. "సీఎంగా మీ ముందుకు రావడం ఆనందంగా ఉంది. ఆనాడు ఎంపీగా కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని ఉన్నా నిధులు లేక చేయలేకపోయా. ఇప్పుడు అభివృద్ధికి ఎన్ని నిధులైనా ఇస్తాను. చెరువుల పునరుద్ధరణ వల్ల పేదలకు నష్టం కలిగి ఉండవచ్చు. నిర్వాసితుల్లో అర్హులైన పేదలు ఉంటే వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తాం.

## రైతుబంధు పథకం బంద్...

### రాహుల బంద్ స్టార్

సిఎం రేవంత్‌పై కెటిఆర్ వ్యంగ్యాస్త్రాలు



2లో..

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం మార్చి 10, 2026

# సంపాదకీయం

## తర్జుమాలే ఉద్యమంగా!

పదిహేడేళ్ళ కుర్రాడు. చేతిలో చిన్న పుస్తకం. మైదానం. "లేచిపోయినానని ఎవరన్నా అంటే నా మనసుకెంతో కష్టంగా వుంటుంది". తొలి వాక్యమే కలవరపరచింది. నవల చదవడం పూర్తయింది. కకావికలైపోయాడా కుర్రాడు. ఎవడీ చలం? కష్టపడి ఇరవై రూపాయలు సంపాదించాడు. టికెట్ 16 రూపాయలు. మద్రాసు రైలెక్కాడు. వెతుక్కుంటూ తిరువణ్ణామలై చేరుకున్నాడు. కుర్చీలో కూర్చుని వున్నాడు గుడిపాటి వెంకటచలం. చిరునవ్వుతో పలకరింపు. నర్తకి, ఆ అపరిచితుడికి టవల్ యిచ్చి, స్నానం చేసి రండి అంది. పొద్దున మిగిలిన మూడు ఇడ్లీలూ పెట్టింది. నాలుగైదు రోజులు అక్కడే, చలం సమక్షంలోనే వుండిపోయాడు. తిరిగి వెళ్ళడానికి డబ్బుల్లేవు. చలమే తిప్పలు పడి టికెట్ డబ్బులు యిచ్చి పంపించాడు. హైదరాబాద్ వచ్చి 'శశిరేఖ', 'జీవితాదర్శం', 'అరుణ', 'హంపీకన్యలు'... వరసబెట్టి చదివాడు. ముక్తవరం పార్థసారథి పుట్టాడు.

జీవితాదర్శం అంటే శాంతి అని 65 సంవత్సరాల క్రితమే డిస్కవర్ చేశాడు. చదువు వినా మరో మార్గం లేదనీ తెలుసుకున్నాడు. చలం 'యోగ్యతాపత్రం' పరిచిన వెలుతురు దారిలో నడక మొదలెట్టాడు. చలం తన చేతికి యిచ్చిన 'గీతాంజలి'ని శ్రద్ధగా చదువుకున్నాడు. గురుదేవుని నుంచి గురజాడ దాకా ప్రయాణం -- ఒక ఉద్వేగంతో మొదలయింది. కన్యాశుల్కం నుంచి కారల్ మార్క్స్ దాకా కాలి నడక. టాల్‌స్టాయ్ 'ఆనా కెరినినా' ఒక కుదుపు కుదిపింది. సెర్వాంటిస్ 'డాన్ కిహోటే' అల్లకల్లోలం చేసింది. చెహోవ్ పిలిచాడు. గోగోల్ కన్నీళ్ళతో కబుర్లు చెప్పాడు. అటు ఉత్తేజపరిచిన భారతీయ సాహిత్యం, ఇటు సప్తసముద్రాలూ దాటించిన ఇంగ్లీషు లిటరేచర్ జ్ఞానానికి ద్వారాలను బార్లా తెరిచాయి. రాయాల్సిన సమయం ఆసన్నమైందని చిన్న వయసులోనే తెలిసొచ్చింది. ముక్తవరం పార్థసారథి మొదటి కథ 'స్వయంకృతాపరాధం' 1959లో గోల్కొండ పత్రికలో వచ్చింది. నాటి నుంచి 2020 సంవత్సరం దాకా ఆయన రాస్తూనే వున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఉద్యోగం చేస్తూ, ఇద్దరు కొడుకుల్ని చదివిస్తూ, భార్య వసంతతో కలిసి కుటుంబ బాధ్యత మోస్తూ అరవై సంవత్సరాలు రాస్తూ, అనువాదాలు చేస్తూ వుండడం ఒక అరుదైన ఫీట్. పది నవలలు రాశారు. ఆయన మాగ్నం ఓపస్ 'శూన్యం'. పార్థసారథికి బాగా నచ్చిన నవల కూడా అదే. బతుకులోని వేదననీ, విషాదాన్నీ, కన్నీటినీ, వోటమినీ దిగులు అక్షరాలుగా మన ముందు పరవడంలో స్పెషలిస్టు. ఆయన 'రంగుల వల' నాకు చాలా ఇష్టమైన నవల అన్నారు డాక్టర్ జంపాల చౌదరి. "నా 'రంగుల వల' థీమ్ ఫ్యామిలీ, అన్‌హేపీనెస్... అది నా పర్మినెంట్ థీమ్" అన్నారు ముక్తవరం.

చలం అప్పుడెప్పుడో వరవరరావుకి రాసిన వుత్తరంలో, వీలైతే పార్థసారథి అనే కుర్రాణ్ణి కలవరాదూ అని కోరారు. 'శూన్యం' నవలకి రాసిన ముందుమాటలో "పార్థసారథి నాకు చలం యిచ్చిన మిత్రుడు" అన్నారు వరవరరావు. ముక్తవరం చనిపోయారని తెలిశాక, వరవరరావు రాసిన వ్యాసంలో, "ఆయన పుస్తకాల చదువు దాహం, ఆ చదివింది నలుగురికీ చెప్పాలనీ, రాయాలనీ వెంటాడిన తపన, ఆయన దగ్గరికి ఎప్పుడూ పోవాలనే స్నేహాన్ని నిలబెట్టింది," అన్నారు. 'కించిద్విషాదం', 'మనసులోని చలి', 'పర్‌ఫెక్ట్--27', 'నువ్వా నేనూ చిన్నారావు' ముక్తవరం రాసిన మంచి నవలలు. మానసిక సంఘర్షణ అనే అంతర్లోకపు కల్లోలానికి అక్షరరూపం ఇవ్వడం చేతనైనవాడు. ాాఅఇఅవ్ఎ తీఅఎసశ్రీవస శ్రీఅటవ అం ఖ ఎబతీంవ...

ధూళి ఆకాశానికి ఎగిరినా విలువ పెరగదు. జ్ఞానం లేని యాత్రికుడు రెక్కలు లేని పక్షి అని తొలినాళ్ళలోనే గ్రహించిన పార్థసారథి కథలు 'మిణుగురులు' చదివి తీరాలి. నవలలూ కథలే కాకుండా, ప్రపంచ సాహిత్యంలో బాగా నచ్చిన వాటినీ, అందరూ చదవాల్సిన వాటినీ తెలుగులోకి తెచ్చారు ఒక కఠోరమైన క్రమశిక్షణతో! అంతర్జాతీయ రచనల్లో అత్యుత్తమ కథగా తరతరాల పాఠకుల ప్రశంసలు అందుకున్న టాల్‌స్టాయ్ 'డెత్ ఆఫ్ ఇవాన్ ఇలిచ్'ని 'మరణోపనిషత్' పేరుతో తర్జుమా చేశారు. 'వార్ అండ్ పీస్' కంటే 'ఆనా కెరినినా' అంటే ఆయనకి ప్రేమ. "రచయితలందరూ నోబెల్ ప్రైజ్ అందుకోవడమే ఒక శిఖరారోహణ అనుకుంటారు. నోబెల్ ప్రైజ్ అందుకోలేనంత మహానుభావుడు టాల్‌స్టాయ్," అన్నారు ముక్తవరం.మన చిటికెన వేలు పట్టుకుని సాహిత్య లోకవిహారానికి తీసుకువెళ్ళే కరుణ నిండిన తండ్రి ముక్తవరం పార్థసారథి. సూటిగా, గుచ్చుకునేలా మాట్లాడతాడు. మనల్ని షాక్ చెయ్యడానికో, ఎంటర్‌టైన్ చెయ్యడానికో నవ్వించడానికో ప్రయత్నించడు అసలు. ఒక పూట గనక ఆయనతో గడిపితే, మనం ఇంకా పెరటి బావిలోనే వున్నామనీ, ఒక మహాసముద్రాన్ని మిస్సయ్యామనీ ఇట్టే తెలిసొస్తుంది. అయ్యో, ముక్తవరం పార్థసారథి చనిపోయారా! అని మనం ఆశ్చర్యపోనవసరం లేదు. దిగులూ పడనక్కర లేదు. ప్రపంచ సాహిత్యాన్ని కాకపోయినా, కనీసం ముక్తవరం రచనలు, అనువాదాలూ కూడా చదువుకోలేదే అని దిగులుపడాలి. ఆయన రాసిన మొత్తం 69 పుస్తకాలూ అందుబాటులో వున్నాయి. హెచ్.బి.టి., పీకాక్, ప్రజాశక్తి, విశాలాంధ్ర, నవతెలంగాణ, నవచేతన, మైత్రి, విరసం, నవోదయ... అందరూ పార్థసారథి పుస్తకాలు పబ్లిష్ చేశారు.అమెరికా అవతరణ కోసం మూలవాసులైన రెడ్ ఇండియన్లను క్రూరంగా హతమార్చిన మహామానవ విషాదాన్ని డీ బ్రౌన్ 'బరీ మై హార్ట్ ఎట్ వూండెడ్ నీ' అని రక్తాక్షరాలతో రాస్తే, 'నరహంతలు ధరాధిపతులై' అని ముక్తవరం అనువదించారు. ప్రసిద్ధి చెందిన జాక్ లండన్ 'ఐరన్ హీల్'ని 'ఉక్కు పాదం' అని తర్జుమా చేశారు. జాక్ లండన్‌దే 'వైట్ ఫాంగ్', టాల్‌స్టాయ్ 'హాజీ మురాద్', ఇసబెల్లా అలెండీ 'డాటర్ ఆఫ్ ఫార్చ్యూన్', రిచర్డ్ బాక్ 'సీగల్', చెహోవ్, గోగోల్ కథల్ని సరళ సుందరమైన తెలుగు వాక్యంతో మనకి అందించారు. 35మంది నోబెల్ బహుమతి గ్రహీతల కథలతో, వాళ్ళ పరిచయాలతో ఆయన రాసిన 'నోబెల్ తారలు' అమూల్యమైన కాంట్రిబ్యూషన్‌గా నిలిచిపోతుంది. మూడు భాగాల 'నవలా లోకం'లో ప్రపంచ ప్రసిద్ధ నవలల్ని పరిచయం చేశారు. షేక్స్పియర్ కథలు, విశ్వకథా శతకం, 'పగిలిన అద్దం' లాంటివి చదివితే, ఒక జ్ఞాన సముద్రాన్ని యీదినట్టే! ఒక నిజాన్ని కొంచెం మొరటుగా చెప్పుకోవాలంటే, గుడిపాటి వెంకట చలం -- కార్ల్ మార్క్స్‌కి పుట్టిన అక్రమ సంతానంలో అగ్రజుడు ముక్తవరం పార్థసారథి. వామపక్ష భావజాలంతో ప్రభావితుడైన ఈ మంచి రచయిత కారల్ మార్క్స్ రచనల్ని లోతుగా అధ్యయనం చేశాడు. విషాదభరితమైన మార్క్స్ వ్యక్తిగత జీవితం, సౌందర్యరాశి అయిన భార్య జెన్నీ వాన్ వెస్టఫాలెన్‌తో కష్టాల కొలిమిలో కలిసి నడిచిన-- ఇంతవరకూ పాఠకులకు తెలియని-- కుటుంబ జీవితాన్ని 'హశీజవ ఖఅఎ ఋుజూఙ్ఖుశ్రీ' పేరుతో మేరీ గాబ్రియెల్ రాశారు. దానిని 'ప్రేమ -- పెట్టుబడి: కార్ల్, జెన్నీ మార్క్స్ విప్లవం చిగురించిన వేళ' అని శ్రమకోర్చి ముక్తవరం అనువదించారు. ఆ 550 పేజీల పుస్తకాన్ని ప్రజాశక్తి బుక్ హౌస్ 2016లో ప్రచురించింది. "పిల్లలూ... కమ్యూనిజాన్ని తెలుసుకుందామా.." బిని అడమ్ జాక్ జర్మన్ పుస్తకాన్ని సంక్షిప్తంగా పార్థసారథి మనకందించారు. "లోపల గడ్డకట్టిన సముద్రాన్ని పగలగొట్టే గొడ్డలి కావాలి పుస్తకం" అన్న కాఫ్కా మాటల్ని ఇష్టంగా గుర్తు చేస్తారు ముక్తవరం. కాఫ్కా లోకం ఎవరికీ అంతుబట్టదు అంటారాయన. పాబ్లో నెరుడా కవిత్వం వినడానికి లక్షమంది వచ్చేవారనీ, రాచరిక వ్యవస్థ కూలిపోనందుకు బాల్జాక్ గుండెలవిసేలా విలపించాడనీ చెబుతాడు. జీవితాంతమూ చదివీ, రాసీ సాహిత్య తపస్సిద్ధి పొందిన ఈ జ్ఞాని, తెలంగాణ నల్గొండ జిల్లా భువనగిరిలో 82ఏళ్ళ క్రితం పుట్టారు. చదువులేని సమాజాన్ని చూసి కలత చెందారు. అవార్డులూ, సన్మానాలని ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదు. "రైటింగ్ అనేది పార్ట్ ఆఫ్ యువర్ కేరెక్టర్ కావాలి" అన్నాడు. ఎలా అయినా సెర్వాంటిస్ డాన్ కిహోటేని తెలుగులోకి తేవాలని తపించాడు. ఆ కోరిక తీరకుండానే, చిట్టచివరి కల నెరవేరకుండానే మనల్ని విడిచి వెళ్ళిపోయాడు. దేహాన్ని మెడికల్ కాలేజికి, జీవితాన్ని ఉత్తమ సాహిత్యానికీ డొనేట్ చేసిన ధన్యుడు ముక్తవరం పార్థసారథి.

## తాడేపల్లి రిటైనింగ్ వాల్‌కు మంత్రి లోకేశ్ శంకుస్థాపన

మొదటి పేజీ తరువాయి
మంగళగిరి గ్రామీణం: మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి మహానాడు ప్రాంత ప్రజల దశాబ్దాల కలను మంత్రి నారా లోకేశ్ నెరవేర్చారు. తాడేపల్లి పట్టణం సీతానగరం మహానాడు వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టారు. కృష్ణా నదికి ప్రకాశం బ్యారేజీ దిగువన కుడి వైపు 0.900 కి.మీ నుంచి 2.610 కి.మీ వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి రూ.294.20 కోట్లతో పనులు చేపట్టేందుకు రాష్ట్ర మంత్రి మండలి ఇటీవల ఆమోదం తెలిపింది.

హైలెవల్ కెనాల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన మంత్రి లోకేశ్

మంగళగిరి మండలం పెద్దవడ్లపూడి గ్రామంలో హైలెవల్ కెనాల్ ఎత్తిపోతల పథకాన్ని మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. తొలుత పెదవడ్లపూడి గ్రామానికి చేరుకున్న మంత్రికి స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం రూ.14.88 కోట్ల వ్యయంతో నిర్మించిన హైలెవల్ కెనాల్ ఎత్తిపోతల పథకాన్ని మంత్రి ప్రారంభించారు. స్విచ్ ఆన్ చేసి పంపుల ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ పథకం ద్వారా మంగళగిరి, తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల్లోని 25,344 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. నీటిని ఎత్తిపోసేందుకు నాలుగు పంపులను అమర్చారు. ఎన్నికల సమయంలో మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీ మేరకు నిధులు విడుదల చేసి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను పూర్తి చేయించారు.

## వెలుగుమట్ల బాధితులకు అండగా తెలంగాణ జాగృతి: కల్వకుంట్ల కవిత

మొదటి పేజీ తరువాయి
ప్రభుత్వం తరఫున వారికి వైద్య సహాయం కూడా అందలేదన్నారు. అనంతరం ఖమ్మం జడ్పీ కూడలిలో కవిత ఆందోళనకు దిగారు. వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలంటూ ధర్నా నిర్వహించారు. బాధితులతో కలిసి జడ్పీ కూడలిలో రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని సర్ది చెప్పడంతో ఆమె నిరసనను విరమించుకున్నారు.


## రైతుబంధు పథకం బంద్... రాహుల బంద్ స్టార్

మొదటి పేజీ తరువాయి
రాష్ట్రంలో రైతు బంధు పథకాన్ని బంద్ చేసి.. కొత్తగా రాహుల్ బంధు పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ తీసుకు వచ్చారని బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి ఏడాదికి రూ. వెయ్యి కోట్లు పంపడమే రాహుల్ బంధు పథకమని ఆయన అభివర్ణించారు. సంవత్సరానికి రూ.1000 కోట్లు కప్పం కట్టి తన పదవిని సీఎం రేవంత్ రెడ్డి కాపాడుకొంటున్నారని ఆరోపించారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులను ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూలగొట్టడమేనా అని ప్రశ్నించారు. మూడో పంటకు రైతు బంధు వేయాలన్నారు. కానీ నేటికి మూడో నెల వచ్చిన రైతు బంధు వేయడం లేదని రేవంత్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థిక కష్టాలు ఉన్న మాట నిజమైతే రూ.లక్షన్నర కోట్లతో మూసి సుందరీకరణ ఎవరు చేయమన్నారంటూ రేవంత్ ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. రైతు బంధు మీద దృష్టి పెట్టు.. అంతేకానీ రాహుల్ బంధు మీద కాదంటూ సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ చురకలంటించారు. ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వికలాంగుల ఇళ్లను సైతం నిర్దాక్షిణ్యంగా కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సొంత ఇల్లు, ఆయన సోదరుడి ఇల్లు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని.. వాటిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుపై కేటీఆర్ వ్యంగ్య బాణాలు సంధించారు. వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి.. వెయ్యి రోజులు కావస్తున్నా అతీగతీ లేదని విమర్శించారు. ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం, రైతులకు పంట బోనస్, మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామన్న హామీలు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.

## ఏఐ మీద కాదు ప్రజారోగ్యం మీద దృష్టి పెట్టండి

మొదటి పేజీ తరువాయి
కల్తీ పాలు తాగిన ఘటనలో చికిత్స పొందుతున్న బాధితులను సోమవారం రాజమండ్రి ఆసుపత్రిలో ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యం గురించి తెలుసుకొని, బాధిత కుటుంబాలను ఓదర్చారు. ఈ ఘటనలో 11 మంది మరణించగా, ఇంకా 9 మంది ప్రాణాలతో కొట్టుమిట్టాడటం చూస్తే, రాష్ట్రంలో కనీసం స్వచ్ఛమైన పాలు కూడా అందించడంలో నిఘా పెట్టలేని ప్రభుత్వం ఉంటే ఎంత ఊడితే ఎంత అంటూ మండిపడ్డారు. ఏఐ మీద పెట్టే శ్రద్ధలో పావు వంతైనా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజారోగ్యం మీద పెట్టాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. జనాభా కనమని చెప్పడం కాదు. ఉన్న వాళ్లకు ప్రజారోగ్యంపై భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాజమండ్రి కల్తీ పాల ఘటనలో సంభవించిన 11 మరణాలు ప్రభుత్వం చేసిన హత్యలేనని ఆరోపించారు. చనిపోయిన కుటుంబాలకు 25 లక్షల పరిహారం ఇవ్వాలని, చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆమె డిమాండ్ చేవారు. రాష్ట్రంలో పాలు కల్తీ, నెయ్యి కల్తీ, మద్యం కల్తీ, వాగ్దానాలు కల్తీ. మొత్తం పాలనే కల్తీ అని విమర్శించారు. 11 ఏళ్లుగా లైసెన్స్ లేకుండా వరలక్ష్మి డైరీ నడుస్తుంటే చర్యలేవి ? తనిఖీలు ఎక్కడ ? అంటూ ప్రశ్నించారు. ఈ ఘటన యాదృచ్ఛికం కాదు .. పూర్తి నిర్లక్ష్యమని అన్నారు. సైతాన్ సైన్యానికి ఆపద వస్తే తప్పా జగన్ మోహన్ రెడ్డి సైతం బయటకు రారని ఆరోపించారు.

## కొత్త సవాళ్లను ఎదుర్కోవాలంటే...

మొదటి పేజీ తరువాయి

కొత్త సవాళ్లను ఎదుర్కోవాలంటే.. పోలీసు అధికారులు అప్‌గ్రేడ్ కావాలన్నారు.
" సమస్యను బాగా అర్థం చేసుకుంటే సగం పరిష్కార మార్గం దొరికినట్లే. రాష్ట్రమైనా.. దేశమైనా అభివృద్ధి చెందాలంటే శాంతి భద్రతలు బాగుండాలి. శాంతిభద్రతలు బాగున్న రాష్ట్రాలకే పెట్టుబడులు బాగా వస్తున్నాయి. దేశ జనాభాలో 2.5శాతం ఉన్న తెలంగాణ.. దేశ జీడీపీకి 5శాతం వాటాను అందిస్తోంది. దేశ జీడీపీకి తెలంగాణ వాటా 10శాతానికి చేరాలనేది మా ఆశయం. దేశ రాజధాని దిల్లీ అత్యంత తీవ్రమైన కాలుష్యాన్ని ఎదుర్కొంటోంది. బెంగళూరును ట్రాఫిక్ సమస్య వేధిస్తోంది. ముంబయి, చెన్నై నగరాలు వరద సమస్యను ఎదుర్కొంటున్నాయి. పాలకుల దూరదృష్టి లేకపోవడం వల్లే ఇలాంటి సమస్య వస్తోంది. ప్రతి ఒక్కరూ లక్ష్యాలు నిర్దేశించుకొని పని చేయాలి. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలోని వారితో ఎక్కువగా టచ్‌లో ఉండాలి. వారితో స్నేహంగా మెలిగి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## యుద్ధమొస్తే చమురు మంటలే.. మళ్లీ 1973 నాటి పరిస్థితులు?

మొదటి పేజీ తరువాయి
**చమురు ధరలు 300%పైకి**

ప్రపంచ చమురు వాణిజ్యంలో అతిపెద్ద సంక్షోభంగా 1973ని వ్యవహరిస్తారు. అరబ్–ఇజ్రాయెల్ యుద్ధం సమయంలో ఈ పరిస్థితి నెలకొంది. ఇజ్రాయెల్‌కు మద్దతుగా వ్యవహరించిన అమెరికా, నెదర్లాండ్స్, పోర్చుగల్, దక్షిణాఫ్రికా...తదితర దేశాలపై ఒపెక్ దేశాలు చమురు కొనకుండా ఆంక్షలు విధించాయి. చమురు ఉత్పత్తిని తగ్గించాయి. దీంతో అంతర్జాతీయంగా చమురు ధరలు భగ్గుమన్నాయి. ఆయా దేశాల్లో ద్రవ్యోల్బణం పెరిగింది. పెట్రోల్, డీజిల్‌కు తీవ్ర కొరత ఏర్పడింది. అప్పట్లో ఒక్కో బ్యారెల్ 3 డాలర్లు ఉండగా.. ఆంక్షల ఫలితంగా 12 డాలర్లకు చేరింది. శాంతి చర్చల తర్వాత మళ్లీ చమురు ధరలు దిగొచ్చాయి.

**మరికొన్ని సందర్భాలు..**

1978–79లో ఇరాన్‌లో నెలకొన్న ఇస్లామిక్ విప్లవం సమయంలోనూ చమురు ధరలు భగ్గుమన్నాయి. అప్పట్లో 14 డాలర్లుగా ఉన్న చమురు ధర 39 డాలర్లకు చేరింది. ఏకంగా 180 శాతం మేర పెరిగింది.

1980–1981లో ఇరాన్– ఇరాక్ మధ్య యుద్ధ సమయంలోనూ చమురు ధర 25 శాతం మేర పైకెగసింది.

1990–91 మధ్య జరిగిన గల్ఫ్ యుద్ధం సమయంలో చమురు ధరలు 140 శాతం మేర పెరిగాయి. బ్యారెల్ ముడి చమురు 17 డాలర్ల నుంచి 41 డాలర్లకు చేరింది.

2011లో లిబియా అంతర్యుద్ధం సందర్భంలో చమురు ధర 30 శాతం పెరిగింది.

2022లో రష్యా–ఉక్రెయిన్ యుద్ధ సమయంలో 75 డాలర్లుగా ఉన్న చమురు ధర 130 డాలర్లకు చేరింది. తర్వాత కాస్త తగ్గుముఖం పట్టి 85 డాలర్లకు దిగొచ్చింది.

ఇప్పుడెందుకు ఆందోళన

1973 యుద్ధ సమయంలో ప్రపంచ చమురు సరఫరాపై 7–9 శాతం మేర ప్రభావం పడింది. రోజుకు సగటున 4 నుంచి 5.5 మిలియన్ బ్యారెళ్ల చమురు సరఫరా కొరత ఏర్పడింది. ప్రస్తుతం హర్మూజ్ మూసివేత వల్ల రోజుకు 20 మిలియన్ బ్యారెళ్ల చమురు సరఫరా అంటే.. ప్రపంచ చమురు వినియోగంలో 20 శాతంపై ప్రభావం పడుతోందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. హర్మూజ్ మూసివేత ఇలానే కొనసాగితే దీర్ఘకాలంలో చమురు ధరలు మరింత భగ్గుమనే పరిస్థితులు ఉంటాయని పేర్కొంటున్నారు. బ్యారెల్ ధర 145 –150 డాలర్లకు చేరే అవకాశం ఉందని చెబుతున్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలు దీర్ఘకాలం కొనసాగితే బ్యారెల్ చమురు 150 డాలర్లకు చేరొచ్చని ఖతార్ మంత్రి సాదద్ అల్ కాబీ సైతం పేర్కొన్నారు. దీనివల్ల చమురు దిగుమతులపై ఆధారపడే దేశాల్లో ద్రవ్యోల్బణం మరింత పెరుగుతుంది. ఒకవేళ పరిస్థితులు సద్దుమణిగితే చమురు సరఫరా పునరుద్ధరణ జరిగి ధరలు దిగి వస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. 1973 నాటి పరిస్థితులు తలెత్తడం అనేది యుద్ధం ఇంకెంతకాలం కొనసాగుతుందనే దానిపై ఆధారపడి ఉంటుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## ఇరాన్ వార్..

### ఆ చిన్న ద్వీపాన్ని టచ్ చేయని ట్రంప్..?

మొదటి పేజీ తరువాయి
**ఏంటీ ఖర్గ్ ఐలాండ్..?**

పశ్చిమాసియాలోని పర్షియన్ గల్ఫ్‌లో ఒక చిన్న ద్వీపమే ఖర్గ్. ఇరాన్ తీరానికి 25 నుంచి 30 కి.మీ.దూరంలో ఉంది. వైశాల్యపరంగా చిన్నదే అయినా.. ఇరాన్ ఆర్థిక వ్యవస్థలో మాత్రం దీనిపాత్ర వెలకట్టలేనిది. ఇది ఆ దేశానికి ప్రధాన చమురు ఎగుమతి టర్మినల్‌గా ఉంది. 90 శాతం ఎగుమతులను నిర్వహిస్తోందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అక్కడి లోడింగ్ టెర్మినళ్లు రోజుకు ఏడు మిలియన్ బ్యారెళ్ల చమురును హ్యాండిల్ చేస్తున్నాయి. 1960ల నుంచి ఇక్కడ విదేశీ పెట్టుబడులు పెరగడంతో.. ఇరాన్ ఇంధన ఎగుమతులకు కీలకంగా మారింది. ఆ దేశ చమురు క్షేత్రాలకు, అంతర్జాతీయ మార్కెట్లకు మధ్య ప్రధానమైన లింక్‌గా మారిపోయింది.


**చమురు కల్లోలం**

ఇక ఈ యుద్ధంలో అమెరికా, ఇజ్రాయెల్ బలగాలు ఇరాన్ (×త్ఘుఅ) వ్యాప్తంగా ఉన్న అణు కేంద్రాలు, క్షిపణి స్థావరాలు, సైనిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకున్నాయి. కానీ ఖర్గ్‌ను మాత్రం ముట్టుకోలేదు. ఈ దీవిపై దాడి చేసినా.. అంతరాయం కలిగించినా ఇరాన్ ఎగుమతి సామర్థ్యం తీవ్రంగా దెబ్బతింటుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. అలాగే ఇది హర్మూజ్ జలసంధికి అతి సమీపంలో ఉంటుంది. దీంతో ప్రపంచ చమురు ధరలు అమాంతం పెరగొచ్చని, ఇంధన ట్యాంకుల రాకపోకలకు అంతరాయం కలగడానికి కారణం కావొచ్చని విశ్లేషకులు చెప్తున్నారు.


ట్రంప్, నెతన్యాహు సేనలు ఇరాన్‌పై మూకుమ్మడి దాడి చేస్తున్నప్పటికీ.. ఆర్థికంగా చితికిపోయిన ఇరాన్ మాత్రం లొంగడంలేదు. ఈ యుద్ధంలో దూకుడుగా వ్యవహరిస్తూ అగ్రరాజ్యానికి సవాలు విసురుతోంది. మరోవైపు పశ్చిమాసియా దేశాలను ఇబ్బందికి గురిచేస్తోంది. ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన ఈ ఖర్గ్‌పై దాడి చేస్తే.. దాని పోరాట సామర్థ్యాన్ని దెబ్బతీయొచ్చని ట్రంప్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. దానిని టార్గెట్ చేస్తే.. చమురు ఆదాయానికి గండిపడుతుందని భావిస్తున్నట్లు సమాచారం. విస్తారమైన చమురు వనరులను ప్రభుత్వం నియంత్రణ నుంచి బయటకు తీసుకురావడానికి, ఈ ఘర్షణ సమయంలో ఆర్థిక ఒత్తిడి తీసుకురావడానికి వీలవుతుందని యూఎస్ అంచనా వేస్తున్నట్లు తెలుస్తోంది.

ఖర్గ్‌ను అమెరికా టార్గెట్ చేస్తే, గల్ఫ్ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీయొచ్చని, ప్రపంచ ఇంధన మార్కెట్లకు అంతరాయం కలుగుతుందనే తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. దీనిపై దాడి జరిగితే.. యుద్ధం దశ మారవచ్చని, ఇప్పటికే భగ్గుమంటున్న చమురు ధరలు మరింత పెరిగేందుకు దారి తీయవచ్చని ఆర్థికరంగ నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

## వైకాపా హయాంలోని తప్పులను సరిదిద్దుతున్నాం: సీఎం చంద్రబాబు


నంద్యాల: వైకాపా హయాంలో జరిగిన తప్పులను సరిదిద్దుతున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసినట్లు గుర్తు చేశారు. రికార్డులు తారుమారు చేయకుండా పక్కాగా పట్టా ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. క్యూఆర్ కోడ్‌తో పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తున్నామన్నారు. నంద్యాల జిల్లా పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు.. కొత్తబురుజు గ్రామసభలో పాల్గొని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్క పైసా కూడా అవినీతి లేకుండా పట్టా ఇప్పించే బాధ్యత కూటమి ప్రభుత్వానిదన్నారు. సమస్యలన్నీ పరిష్కరించాకే కొత్త పాసుపుస్తకాలు ఇస్తున్నామని, భవిష్యత్‌లోనూ ఎక్కడా తప్పులు జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు." గత ప్రభుత్వ హయాంలో మద్యాన్ని కల్తీ చేసి వేల మందిని పొట్టన పెట్టుకున్నారు. పేదవాడి ఆరోగ్యం కంటే వాళ్లకు డబ్బులే ముఖ్యమా? తిరుమల ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారు. తిరుమల పవిత్రతను దెబ్బతీయాలని చూశారు. వేంకటేశ్వరస్వామిని అపవిత్రం చేయాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించను. ఇతర మతాల సంప్రదాయాలను కాపాడతాం. కుట్రపూరితంగా మత విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తే ఊరుకునేది లేదు. ప్రజల జీవితాలు, ఆరోగ్యంతో ఆడుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో అంతా కల్తీ.. కుంభకోణాలే. ముఠాలు వద్దు.. గ్రామాల ప్రశాంతతే ముద్దు అని అందర్నీ కలిపా. రౌడీయిజం, ముఠా కక్షలు లేకుండా చేశాం. రాయలసీమను రతనాల సీమగా మారుస్తా. ఉద్యానవనంగా చేసి చూపిస్తాం. ఇక్కడి ఉత్పత్తులకు ప్రపంచస్థాయిలో మార్కెట్ కల్పిస్తాం" అని చంద్రబాబు అన్నారు.

# విద్యాసంస్థల ధ్వంసం పై ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే




**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
జిల్లాలో ఎంతో పేరు ప్రఖ్యాతులు గాంచిన అనపర్తి జిబిఆర్ కళాశాల ఇప్పుడు భూకంపం వస్తే కూలిన భవనాల మాదిరిగా ధ్వంసం చేయబడిందని వైఎస్ఆర్సిపి అనపర్తి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ జిబిఆర్ విద్యాసంస్థల గోడలను ధ్వంసం చేయడాన్ని మాజీ ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కి కళాశాల కరస్పాండెంట్ కొండబాబుతో వ్యక్తిగత కక్షలు ఏమైనా ఉంటే వ్యక్తిగతంగానే చూసుకోవాలి కానీ ప్రజల భాగస్వామ్యంతో నిర్మించిన విద్యాసంస్థలు ధ్వంసం చేయడం సరైన విధానం కాదని మాజీ ఎమ్మెల్యే విమర్శించారు. అనపర్తి, పరిసర గ్రామ ప్రజలు కళాశాల ప్రాంతానికి వెళ్లి జరిగిన విధ్వంసాన్ని చూడాలని కోరారు. ఇది భవిష్యత్తు తరాలకు జరిగిన నష్టమని మాజీ ఎమ్మెల్యే సత్తి ఆవేదన వ్యక్తంచేశారు.ఇంకా మాజీ ఎమ్మెల్యే పలు విషయాలు ప్రస్తావించి విమర్శలు గుప్పించారు.

# విజిలెన్స్ అధికారుల ఆకస్మిక దాడులు.

## – షాపులు మూసి పరారైన దుకాణదారులు.

**భారతీయ వెలుగు/శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.**



నెల్లూరు నగరంలోని లస్సీ సెంటర్ వద్ద గల మొబైల్ దుకాణాలపై సోమవారం విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు చేశారు. విజిలెన్స్ అధికారుల దాడులను గుర్తించిన కొంతమంది దుకాణదారులు హుటాహుటిన దుకాణాలు మూసివేసి పరారయ్యారు. దుకాణాల్లో ఎమ్మార్పీ లేని వస్తువులు, నకిలీ వస్తువులు ఉన్నట్లుగా గుర్తించారు. మూడు దుకాణాలను సీజ్ చేసి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ సీఐ నరసింహారావు ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి.

# రోడ్డు భద్రత పై వాహనదారులకు ఎస్ఐ శ్రీను నాయక్ సూచనలు

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**



రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించేటప్పుడు సీట్‌బెల్ట్ ధరించాలని,నిర్ణీత వేగ పరిమితులు పాటించాలని అనపర్తి ఎస్ ఐ శ్రీను నాయక్ సూచించారు. వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్లు ఉపయోగించరాదని, నిర్దేశించిన వేగ పరిమితి పాటించాలని, రోడ్డు దాటే పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్ ఐ శ్రీను నాయక్ సూచించారు. వాహనం నడుపుతున్నప్పుడు మద్యం సేవించరాదని, వాహనాలు సకాలంలో సర్వీసింగ్ చేయించుకోవాలని ఆయన ఈ సందర్భంగా వాహనదారులకు సూచించడం జరిగింది. రోడ్డు సంకేతాలు, కాలుష్యం నుండి రక్షణ పొందడానికి మాస్క్, రాత్రి సమయంలో హెడ్ లైట్లు లైట్లు, పాదచారుల కోసం ఏర్పాటుచేసిన జబ్రా క్రాసింగ్ ఉపయోగించాలని ఎస్ ఐ తెలిపారు. అదేవిధంగా వాహనం నడుపుతున్నప్పుడు వచ్చే ఇతర వాహనాలపై దృష్టి సారించాలని, హఠాత్తుగా వాహనం బ్రేక్ వేయరాదని, రోడ్డు భద్రత గురించి పాఠశాలల్లో పిల్లలకు వివరించాలని తద్వారా భవిష్యత్తులో ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంటుందని ఎస్ ఐ శ్రీను నాయక్ పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా వడ్డేపల్లిని హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్‌పల్లి డివిజన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని సోమవారం పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటారనే అనుమానంతో పోలీసులు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఈ చర్యను ఖండిస్తూ ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనని ఈ సందర్భంగా వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

## - 99 రోజులు.. ప్రభుత్వం కొత్త డ్రామాకు శ్రీకారం

» కాంగ్రెస్ ప్రభుత్వం 06 గ్యారంటీలు తక్షణమే అమలు చేయాలి
» రైతుల ఎదుర్కొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి
» ఏఐఎఫ్‌బి రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి డిమాండ్



**భారతీయ వెలుగు,హైదరాబాద్, మార్చి 09:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రభుత్వం కొత్త డ్రామాకు శ్రీకారం చుట్టినట్టేనని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బి) రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి విమర్శించారు.
హైదరాబాద్, బషీర్ బాగ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎంతో ఘనంగా ప్రకటించిన ఈ 99 రోజుల ప్రణాళికలో స్పష్టమైన కార్యాచరణ కనిపించడం లేదన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రజలకు ఏ విధమైన ప్రయోజనం కలుగుతుందో ప్రభుత్వం స్పష్టంగా వెల్లడించాలని కోరారు.99 రోజుల వ్యవధిని ప్రభుత్వం ఏ ప్రాతిపదికన నిర్ణయించిందో ప్రజలకు తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వం ఎంత బడ్జెట్ కేటాయించిందో కూడా వివరాలు వెల్లడించాలని అన్నారు.కేవలం ప్రకటనలు చేసి ప్రజలను ఆకట్టుకోవడం కాకుండా, ఆచరణలో అమలు అయ్యే విధంగా స్పష్టమైన ప్రణాళికలు ఉండాలని పేర్కొన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో రైతులు, కూలీలు, యువత, మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. రైతులు పంటలకు నీళ్లు లేక ఇబ్బందులు పడుతుండగా, యువతకు ఉపాధి అవకాశాలు తక్కువగా ఉన్నాయని అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.
ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రజల అసలు సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం కార్యక్రమాలు ప్రకటించడం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం కావని, ప్రజలకు ఉపయోగపడే విధంగా సమగ్ర ప్రణాళికలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు చేసి ప్రజా పాలన నిర్వహించాలని అన్నారు. తెలంగాణలో నీళ్లు లేక రైతులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారని తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు కనీసం ప్రాజెక్టు నుండి ఏ విధంగా నీళ్లు తీసుకువచ్చి రైతుల ఇబ్బందులు తొలగించాలని సోయి లేదు అని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసి కొత్త సంక్షేమ పథకాలు ప్రకటించాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పక్షాన నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ప్రజా పాలన అనే పేరుతో కార్యక్రమాలు నిర్వహించడం మాత్రమే కాకుండా, ప్రజల సంక్షేమం కోసం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని అంబటి జోజి రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రతి కార్యక్రమం పారదర్శకంగా అమలు చేయాలని, ప్రజలకు నిజమైన ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేపట్టిన ఈ 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై జిల్లాల వారిగా అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు ఆర్.వి. ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు బి. రాములు యాదవ్. అందే బీరయ్య, రాజు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రామిక మహిళా దినోత్సవం

**భారతీయ వెలుగు,హనుమకొండ, మార్చి 9:**
ఎస్ జి పి ఎ టి-హనుమకొండ కార్యాలయం లో సోమవారం మహిళా పెన్షనర్స్ ఫోరమ్ చైర్మన్ జ్యోతి రమణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ జ్యోతి రమణి మాట్లాడుతూ.. మహిళల హక్కులన్నీ మానవహక్కులని, మనప్రభుత్వాలనిర్ణయాలు అన్నీ మహిళలపై హింసను పెంచు విధంగా ఉంటున్నాయని వాటికి వ్యతిరేకం గా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కో-కన్వీనర్ సుమ మాట్లాడుతూ.. నాటి మహిళలు పోరాటాల వల్లనే మనం ఈనాడు స్వేచ్ఛగా బ్రతుకు తున్నామని, నేటికీ సమాజం లో మహిళలపై జరుగుతున్న హింస లకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలకు మనమంతా



భాగస్వాములము కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారి గౌరవ అధ్యక్షురాలు రమాదేవి మాట్లాడుతూ.. క్లారిజటికిన్ రోజా లగ్జం బర్గ్ తో పాటు అనేక మంది శ్రామిక మహిళలు 8 గంటల పని దినాలకై వారి హక్కుల కొరకు చేసిన పోరాటాలకు గుర్తు గా మార్చి 8 న నిర్వహిస్తున్నము అనేక పోరాటాల ద్వారా సాధించు కున్న పని గంటలను నేటి సామ్రాజ్య వాద, పెట్టుబడి దారి దేశాలు కోళ్లగొడుతూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయి. మన కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ చట్టాల ద్వారా కార్మిక హక్కులు కోళ్లగొట్టా ప్రయత్నిస్తున్నాయన్నారు. అనేక మంది మహిళలు త్యాగల ఫలితం గా మహిళలు సాధించుకొన్న హక్కులను రక్షించు కోవడం తో పాటు, నేటికీ మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులకు, అసమానతలకు,అత్యాచారాలకు వ్యతిరేకం గా జరిగే ఉద్యమలలో భాగస్వాములం కావాలని పిలుపు నిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమం లో కో కన్వీనర్ లైన రాజా కొమురమ్మ విజయలక్ష్మి, సరస్వతి, టి రమాదేవి, అనేక మంది రిటైర్డ్ మహిళా పెన్షనర్లు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదు

» జర్నలిస్టుల పక్షాన పోరాడుతుంది
» త్వరలో భారీగా రాష్ట్ర మహాసభలు
» రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య

**భారతీయ వెలుగు,హైదరాబాద్, మార్చి 09:**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్( టీడబ్ల్యూజేఎఫ్) పట్ల కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులను అయోమయానికి గురి చేయడానికే కొందరు ఈ సంఘం తమదే అంటూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అలాంటి తప్పుడు ప్రచారాలను జర్నలిస్టులు నమ్మవద్దని కోరారు. సోమవారం హైదరాబాద్ లో నల్గొండ జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ గోలి విజయకుమార్, పలువురు జర్నలిస్టులు



టిడబ్ల్యూజేఎఫ్ లో చేరారు. వీరికి మామిడి సోమయ్య సంఘం సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఫెడరేషన్ ఏ ఒక్క రాజకీయ పార్టీకి గానీ, ఏ ఒక్క మీడియా సంస్థకు గానీ అనుబంధం కాదని స్పష్టం చేశారు. సంఘం వ్యవస్థాపక సభ్యులు అన్ని జిల్లాల్లో పర్యటించి సంఘం బలోపేతానికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో కొందరు మాజీ నాయకులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. అన్ని జిల్లాల మహాసభలు త్వరితగతిన పూర్తి చేసి త్వరలో రాష్ట్ర మహాసభ భారీ ఎత్తున నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టుల ప్రధాన సమస్యలు ఇప్పటి వరకు పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లుగా జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఉద్యమానికి టీడబ్ల్యూజేఎఫ్ సిద్ధమవుతుందని మామిడి సోమయ్య హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కో కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రవికుమార్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాతృ మూర్తులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు!

» జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్ర కిషోర్

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:9,**
ప్రతి సంవత్సరం ఇంటర్నేషనల్ ఉమెన్స్ డేను పురస్కరించుకొని సోమవారం వికారాబాద్ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్ర కిషోర్ పాల్గొని మాట్లాడుతూ మహిళల సాధికారతను , వారి సమాన హక్కుల కోసం చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకునే ముఖ్యమైన రోజు. సమాజం అభివృద్ధి చెందడంలో మహిళల పాత్ర ఎంతో కీలకం అన్నారు. ఒక కుటుంబం, మొత్తం సమాజం, ఒక దేశం అభివృద్ధి చెందాలంటే మహిళల శక్తి ఎంతో అవసరం అన్నారు. మహిళ అనేది కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదు, ఆమె ఒక తల్లి, అక్క, చెల్లి, భార్య, స్నేహితురాలు. ప్రేమ, త్యాగం, సహనం, ధైర్యం అనే విలువలకు మహిళలు ప్రతిరూపం. ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ కూడా తమ కుటుంబం కోసం, సమాజం కోసం ముందుకు సాగుతూ ఉండటం మహిళల గొప్పతనం అని తెలిపారు. ఈ రోజున మనం మహిళలకు



గౌరవం ఇవ్వడం మాత్రమే కాకుండా, వారి సమాన హక్కులు, విద్య, భద్రత, అవకాశాలు అందించడానికి కట్టుబడి ఉండాలి. మహిళలు బలంగా ఉంటే సమాజం కూడా బలంగా ఉంటుందని పేర్కొన్నారు.
మహిళ శక్తి--దేశ శక్తి మహిళలను గౌరవిద్దాం, వారి కలలను ప్రోత్సహిద్దాం సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మిద్దాం, జిల్లా కోర్టు లేదని మహిళా న్యాయవాదులు కోర్టు జ్యుడీషియల్ స్టాఫ్ అయిన మహిళలందరినీ ప్రోత్సహిస్తూ మాట్లాడడం జరుగుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో, జిల్లా లీగల్ సెల్ చైర్మన్ సీనియర్



సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్ శాంతి లత, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. వైష్ణవి, వికారాబాద్ జిల్లా కోర్టు అసోసియేషన్ అధ్యక్షులు నూలి బసవరాజ్, ప్రధాన కార్యదర్శి పి. వెంకట్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ పిల్లికండ్ల ఆనంద్, సీనియర్ న్యాయవాదు లు కమాల్ రెడ్డి, చౌదరి యాదవ రెడ్డి, బి. శంకరయ్య, అశోక్ కుమార్, నాగరాజు, బండి నారాయణ, మాధవరెడ్డి, శుభప్రద, సంతోష్ కుమార్, మోహన్ రాథోడ్, పరమేష్, మహిళా న్యాయవాదులు జయలత రెడ్డి, మౌనిక, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు బాణాసంచా తయారీ కేంద్రాలకు హెచ్చరిక

**వేట్లపాలెంలోని బాణసంచా తయారీ కేంద్రంలో ఇటీవల పేలుడు సంభవించిన నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే.బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చర్యలు తీసుకుంటున్నారు. బాణసంచా తయారీలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ డీకే బాలాజీ.. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుతో కలిసి కృత్తివెన్ను మండలంలో విస్తృత తనిఖీలు చేపట్టారు. అనుమతులు లేకుండా బాణసంచా తయారీ కేంద్రాలు నిర్వహించినా, అనుమతులు ఉన్నప్పటికీ.. తయారీలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బాలాజీ హెచ్చరించారు. సోమవారం కృత్తివెన్ను మండలంలోని పలు బాణసంచా తయారీ, నిల్వ కేంద్రాల్లో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, రెవెన్యూ, అగ్నిమాపక సిబ్బందితో కలిసి విస్తృతంగా తనిఖీలు చేశారు. మండలంలోని పడతడిక, చినగొల్లపాలెం, నిడమర్రు గ్రామాల్లో బాణసంచా తయారీ కేంద్రాల్లో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. తయారీ కేంద్రాలకు లైసెన్సులు, ఫైర్ సేఫ్టీ ఎక్విప్‌మెంట్, నిల్వ చేసేందుకు పరిమితులు ఉన్నాయో లేదో ఆరా తీశారు. శిక్షణ పొందిన వ్యక్తులే పని చేస్తున్నారా, బాల కార్మికులు ఉన్నారా? తదితర వివరాలను తెలుసుకున్నారు. భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నారా.. లేదా.. తెలుసుకున్నారు. కూలీల భద్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యాన్ని సహించేది లేదని.. చిన్నారులతో ఎట్టి పరిస్థితుల్లో పని చేయించొద్దని హెచ్చరించారు.**

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం మార్చి 10, 2026

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించండి

## – జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:9,**
ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రజా ఫిర్యాదుల(అర్జీల)ను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. సోమవారము సమీకృత కార్యాలయాల సమావేశము హాలు నందు నిర్వహించిన ప్రజావాణికి 289 దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణికి ప్రజలు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వస్తారని వారికీ సంబంధించిన సమస్యల వివరాలతో ఇచ్చిన దరకాస్తు ను పరిశీలించి సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడం అధికారుల బాధ్యత అని అన్నారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు
జాగ్రత్తగా చదివి, అందులో పేర్కొన్న సమస్యలను పూర్తిగా అర్థం చేసుకుని, అవసరమైన విచారణ జరిపి సరైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్



సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత కాలంలో పరిష్కరించి స్పష్టమైన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలు, ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్, డిపిఓ, అటవీ శాఖ, డీఆర్‌డీఏ, వ్యవసాయ శాఖ, ప్రణాళిక శాఖ, గనుల శాఖ, భూ సేకరణ వివిధ జిల్లా అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై పెండింగ్ ఫైల్స్ అన్నియు క్లియర్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. వారంలోపు అన్ని పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి, గత వారం అందిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించినవి, ఇంకా పెండింగ్ లో ఉన్నవి పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను స్పష్టమైన నమూనాలో సమర్పించాలని ఆదేశించారు.
అనంతరం 99 రోజుల ప్రజా పాలన––ప్రగతి





ప్రణాళిక కార్యక్రమంపై అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, గ్రామ పంచాయతీ, మండల, మున్సిపాలిటీ, జిల్లా స్థాయిలో రోజువారీ షెడ్యూల్ ప్రకారం ప్రజలు, ప్రజా ప్రతినిధులు కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. ప్రతి రోజూ చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు, వివరాలను కార్యక్రమం అనంతరం జిల్లా అధికారుల వాట్సాప్ గ్రూపులో అప్లోడ్ చేయాలని,




ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, రెవెన్యూ అదనపు కలెక్టర్ రాజేశ్వరి, జెడ్పి సిఈఓ, సుదీర్, డిఆర్డిఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.
వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళలకు రంగోలి, క్యారమ్స్, చెస్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్ పోటీలను జిల్లా యువజన క్రీడల అధికారి శిశు సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో పాల్గొని గెలుపొందిన మహిళలకు రేపు జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం లో బహుమతులు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు
తేదీ 9/ 3 /2026 సమీకృత జిల్లా కార్యాలయంలోని మీటింగ్ హాల్ నందు జిల్లావ్యాప్తంగా ఎనిమిదో తేదీ నుండి ప్రారంభమైన హెచ్ పి వి వ్యాక్సినేషన్ సంబంధించి ఐఇసి మెటీరియల్ ను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి నేడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, అడిషనల్ కలెక్టర్ రాజేశ్వరి, జెడ్పీ సుధీర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణకుమారి పాల్గొన్నారు. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక,99 రోజుల కార్యక్రమం లో భాగంగా, 9/3/26 వ తేదీన, మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనితా రామచంద్రన బాలసదనం పరిగి వికారాబాద్ జిల్లా కేంద్రాలను సోమవారం సందర్శించారు. బాలసదనం లో పరిశుభ్రత, పిల్లలు హాజరు, వసతులు, ఆహార పదార్థాల నాణ్యత, పరిశీలించి, తగు సూచనలు ఇవ్వడమైనది. ఈ కార్యక్రమం లో సిబ్బంది సీడీపీఓ పరిగి, సిబ్బంది పాల్గొన్నారు. బాధ్యత లు స్వీకరించిన నూతన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థ లు ) ఉమా శంకర్ ప్రసాద్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా జడ్పిసిఇఓ సుధీర్.

# క్వెస్ట్ ఒలింపియాడ్ టాలెంట్ టెస్టులో గ్లోబల్ మైండ్స్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**భారతీయ వెలుగు,హనుమకొండ, మార్చి 9:**
హైదరాబాదు లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన క్వెస్ట్ టాలెంట్ టెస్ట్‌లో గ్లోబల్ మైండ్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయకేతనం ఎగురవేశారు. సోమవారం రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి విశిష్ట అతిథులు, అతిధులు మాజీ రాజ్యసభ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ రాపోలు ఆనంద భాస్కర్, ట్రైనర్, గిన్నిస్ రికార్డ్ హోల్డర్ జయసింహ, సీనియర్ లయన్ లీడర్, రిటైర్డ్ బ్యాంకర్, కమ్యూనిటీ వెల్ఫేర్ అడ్వకేట్ ఖండాల గోవింద్ రాజ్, ఆస్ట్రాలజర్ దైవజ్ఞ శర్మ, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ తేజావత్ రామదాస్, డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్–ములుగు వేణుగోపాల్ రెడ్డి, కిన్నెర సంగీత విద్వాంసుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మొగులయ్య పాల్గొన్నారు. గోపాల్ మైండ్ స్కూల్ వట్నాల చైర్మన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రతిభాపాటవంతో మెరుగైన మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు.




ఇందులో..
1) ఖుషి కుమారి(సెకండ్ క్లాస్) 'సైన్స్ సుప్రీం స్కాలర్" అవార్డు అనుకున్నారు.
2) బి రోమిత్ గ్రాండ్ ఛాంపియన్(ఇంగ్లీష్),
3) ఎస్ ధీరజ్ ఛాంపియన్(మ్యాస్),
4) సిహెచ్ శ్రీరామ్ ఛాంపియన్(సైన్స్)
5) ఏ రిషిక ఛాంపియన్(ఇంగ్లీష్)
6) బి అన్విత్ ఛాంపియన్(ఇంగ్లీష్)
7) జి గంగోత్రి ఛాంపియన్(ఇంగ్లీష్) అవార్డ్స్ అందుకున్నారు. ఈ సందర్భంగా గ్లోబల్ స్కూల్ మైండ్స్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ఇటువంటి టాలెంట్ పరీక్షలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు ఇదే ఉత్సాహంతో చదువులో రాణించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.
పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారంతో ఈ విజయాన్ని సాధించగలిగామని వారు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని పోటీ పరీక్షల్లో కూడా విద్యార్థులు ప్రతిభ కనబరిచి పాఠశాలకు మరింత కీర్తి తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విజయపాల్ కాలనీ–హనుమకొండ గ్లోబల్ మైండ్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆసియా ఫరూకి, అకడమిక్ డైరెక్టర్ విజయ సారథి, డీన్ పొడిశెట్టి కళ్యాణ్ రామ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ సెమిస్టర్ ఫలితాల్లో జిబిఆర్ విద్యార్థుల ప్రతిభ : ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ పి అబ్బాయి రెడ్డి



**భారతీయ వెలుగు, తూ గో జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
ఆదికవి నన్నయ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ ఐదవ సెమిస్టర్ ఫలితాల్లో అనపర్తి జిబిఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.పి అబ్బాయి రెడ్డి అన్నారు. బీకాం కంప్యూటర్స్ ఆనర్స్ విభాగంలో జి జాహ్నవి లక్ష్మి 9.85,వివిఆర్ లక్ష్మీ శిరీష, 9.65, టి ప్రవల్లిక 9.15 సాధించగా బి సి ఏ ఆనర్స్ విభాగంలో ఎస్ హర్షిత 9.42, ఎస్ ఇందు 9.38, ఏ యశ్వంతి 9.12,బీఎస్సీ కంప్యూటర్స్ ఆనర్స్ విభాగంలో ఐపీఎల్ అనిత దేవి 9.31, ఏ.రీతు గాయత్రి 9.19, ఎస్ దుర్గాభవాని 8.92,బీఎస్సీ జువాలజీ ఆనర్స్ విభాగంలో కే ధనలక్ష్మి 9.08,ఏచు వెంకటలక్ష్మి 8.92, పి శ్రీ లక్ష్మీ దుర్గ 8.69 జిపిఏ సాధించారని ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ పి అబ్బాయి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి(కొండబాబు), కళాశాల డైరెక్టర్లు బి రత్నారెడ్డి, డివిఆర్ఏ పాపిరెడ్డి,కె హరినాథ రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి ఆర్ఎల్ స్వామి,అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థులను అభినందించారు.

# మహిళా శక్తి అనంతం: బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్

**భారతీయ వెలుగు,హైదరాబాద్, మార్చి 09:**
సృష్టికి మూలం మహిళ అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కళ్యాణ నాయక్ అన్నారు. మహిళలను గౌరవించడం భారతీయ సంప్రదాయమని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నవ యువత యువజన సంఘం ఆధ్వర్యంలో కోటకొండలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి, మహిళా దినోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా ఎన్నికైన మహిళ ప్రజాప్రతినిధులను ప్రత్యేకంగా సత్కరించారు. పూలమాల వేసి, శాలువాతో సత్కరించి, మిఠాయిలు తినిపించి, పూల వర్షం కురిపించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ముఖ్యంగా కోటకొండ సర్పంచ్ వెంకట రాములు గౌడ్, పరిసర గ్రామాలైన అభంగాపూర్ సర్పంచ్ రవి, తిరుమలపూర్ సర్పంచ్ లక్ష్మయ్య ,బొమ్మను పాడు సర్పంచ్ రాజు, ఊటుకుంట తండా సర్పంచ్ వెంకట్ నాయక్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులను కూడా నవ యువత నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్ మాట్లాడుతూ . మహిళల స్వావలంబన కోసం, మహిళల ఆత్మగౌరవం కోసం ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని చెప్పారు. దేశ స్వాతంత్రానంతరం చట్టసభలలో మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చేసిన ఘనత నరేంద్ర మోడీని వివరించారు. భారత ఇతిహాసాలలో సైతం మహిళల స్థానం అగ్రగామి అని, మహిళలు లేనిదే సృష్టి లేదని వివరించారు. మహిళా అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాజకీయాలతో పాటు నేడు సమాజంలో వస్తున్న అనేక విభిన్న రంగాలలో కూడా ప్రతిభ చూపి మహిళలు రాణించాలన్నారు. వంటింటికే పరిమితం కాకుండా, ఆకాశంలో సగం అని చెప్పారు. పురుషులకు పోటీగా అన్ని రంగాలలో కూడా దీటుగా పనిచేస్తున్న మహిళలను ప్రోత్సహిస్తేనే కుటుంబ అభివృద్ధి సాధ్యమని అన్నారు. మహిళల సహకారం లేనిదే సమాజం ముందుకు సాగదని, ప్రతి పురుషుడి విజయం వెనకాల ఒక మహిళ ఉంటుందన్నారు. తల్లిగా, భార్యగా, గృహిణిగా తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తుందని చెప్పారు. అనంతరం భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్, నారాయణపేట జిల్లా మాజీ అధ్యక్షులు పగడాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ.. సరిగ్గా ఆరు సంవత్సరాల క్రితం కోటకొండలో మార్చి 8, 2020 తేదీన స్వామి వివేకానంద విగ్రహం ప్రారంభించడం ఒక చరిత్ర అని చెప్పారు. అది శుభదినము అని, కోటకొండ గ్రామంలో అంతటి బహిరంగ సభ, అంతటి వేడుక కనివిని ఎరుగని స్థాయిలో నిర్వహించడం నవ యువత నాయకుల గొప్పతనం అని కొనియాడారు. అప్పటి హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారి చేత స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించడం కోటకొండలో మరుపురాని, తిరుగురాని మహోన్నత అద్భుత ఘట్టం అని గుర్తు చేశారు. దాని గురించి ఎన్ని సార్లు చెప్పుకున్నా, ఎంత చెప్పుకున్నా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని చెప్పారు. నాటి మధుర స్మృతులు నిలిచే ఉంటాయన్నారు. ఎటువంటి రాజకీయ నాయకుల సహకారం లేకున్నప్పటికీ, కార్యక్రమాన్ని న భూతో న భవిష్యత్ అనే రీతిలో తీర్చిదిద్దడం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అదేవిధంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన రోజే తాను నారాయణపేట జిల్లా ఎయిజూ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం నా అదృష్టమని అన్నారు. విగ్రహ ఆవిష్కరణకు, పార్టీలో తన బాధ్యతలకు అవినాభావ సంబంధం ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

### నికార్సైన కార్యకర్తకే ఎయిజూ జిల్లా అధ్యక్ష బాధ్యత : బాలస్వామి

నిజమైన, నికార్సైన సిద్ధాంతంతో స్వామి వివేకానంద సిద్ధాంతాన్ని ఆచరించడం వల్లే నారాయణపేట తొలి బీజేపీ జిల్లా అధ్యక్ష బాధ్యత చేపట్టినట్లు పగడాకుల శ్రీనివాస్ గారిని నవ యువత వ్యవస్థాపక అధ్యక్షులు బాలస్వామి ప్రశంసించారు. ఒక మహాకార్యం సఫలీకృతం కావాలంటే భగవంతుడి ఆశీర్వాదం ఉండాలని, అదేవిధంగా కల్మషం



లేని మనస్తత్వం కలిగి ఉండాలన్నారు. రామాయణ మహాభారతాలలో కూడా పాండవులకు, శ్రీరాముడికి ఇబ్బందులు తప్పలేదని అన్నారు .కానీ, ఇబ్బందులు పెట్టిన వారు కాలగర్భంలో కలిసిపోయారని, కష్టాలు పడ్డ పాండవులు, రాముడు చరిత్రలో దేవుళ్ళుగా మిగిలిపోయారని చెప్పారు. దేవతలకు సైతం రాక్షసుల వల్ల ఇబ్బందులు కలిగాయని, అమృతం చిలుకుతున్న సందర్భంలో రాక్షసుల బెడద తప్పలేదని చరిత్ర ఉదహరించారు. అంతిమంగా ఏ చరిత్ర చూసుకున్న కూడా మంచి వాళ్లకు ఇబ్బందులు తప్ప లేదన్నారు. చరిత్ర సృష్టించడం నవ యువత యువజన సంఘం లక్ష్మని, రాబోవు రోజులలో కోటకొండలో చెరిగిపోని శాశ్వతమైన పనులు కూడా చేపట్టేందుకు ముందుంటామన్నారు. తమ కార్యంలో ఎవరిని కాపీ కొట్టలేమని, నకిలీ పనులు అసలే చేయలేమని బాలస్వామి ఘాటుగా స్పందించారు. మంచితనం చేతకానితనం కాదని స్పష్టం చేశారు. నవ యువత అంటే చరిత్రకు ఆధ్యులం..బాధ్యులం అని బాలస్వామి స్పష్టం చేశారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కోటకొండ సీనియర్ నాయకులు శ్రుతి కిషన్ రావు గారు మాట్లాడుతూ ధర్మకార్యంలో యువత ముందుకు సాగాలన్నారు. క్రమశిక్షణ గల కార్యకర్తలు విద్యార్థులతోనే ఊరు దేశం బాగుపడుతుందని చెప్పారు. అంతకుముందు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి, కొబ్బరికాయలు కొట్టి అంజలి ఘటించారు. కార్యక్రమంలో నవ యువత యువజన సంఘం నాయకులు పగుడాకుల రవి,ఎంగలి సిద్దు, చర్లపల్లి అంజి, కమ్మరి మహేష్, చెవుల రవి , డాక్టర్ సురేందర్, ఎంగలి నవీన్, చుక్క గోవిందు, చుక్క రాజు, సాకలి రామకృష్ణ, కావలి నరసింహులు, కంచె కుమార్, వేపూరు కాంతు రెడ్డి, చుక్క ఆశప్ప, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మూసాపేట జనతా నగర్ లో ఇఫ్తార్ విందు కార్యక్రమం...



**భారతీయ తెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట జనతా నగర్లో కాంగ్రెస్ నాయకుడు సలీం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఇఫ్తార్ విందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి పి సి సి




ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. హిందూ ముస్లిం సోదరులు తమ పండుగలను మతసామరస్యంతో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాలి బాలాజీ, సత్యం శ్రీరంగం,శేరి సతీష్ రెడ్డి, తూము వేణు, సంజీవరావు, గంధం రాజు, తూముమనోజ్ కుమార్, ప్రవీణ్, కృష్ణ రాజ్పుత్, సాయిబాబా చౌదరి, పొడుగు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని సప్తగిరి కాలనీలో శ్రీ భ్రమ మల్లికార్జున స్వామి వారి జాతర సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవం సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, నాయినేని శ్రీనివాసరావు (తులసి) ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మర్యాద అశోక్, సంతోష్ యాదవ్, రాజులు, చైతన్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# సిలిండర్ బుకింగ్‌లో కీలక మార్పులు రెండో సిలిండర్ బుకింగ్ గడువు 25 రోజులకు పెంపు

దేశీయ గ్యాస్ సిలిండర్ల బుకింగ్‌కు సంబంధించి నిబంధనల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఒక సిలెండర్ డెలివరీ తర్వాత మరొక సిలిండర్ బుక్ చేయడడానికి కనీస గడువును 21 రోజుల నుంచి 25 రోజులకు కేంద్రం పెంచినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. సిలిండర్లు నిల్వచేసుకోవడం, బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించేందుకు కేంద్రం తాజా నిర్ణయం తీసుకున్నట్టు చెబుతున్నారు. ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధం వలన కలిగే ఇంధన సరఫరా అంతరాయాలను అధిగమించేందుకు కేంద్రం తాజా చర్యలు చేపట్టింది. చమురు రిఫైనరీలకు ఎల్పీజీ ఉత్పత్తిని పెంచాలని, వాణిజ్య అవసరాల కంటే గృహ అవసరాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించింది.
ఈగా, ఇంతకుముందు 55 రోజులకు సిలిండర్లు బుకింగ్ చేసుకునే వారు ఇప్పుడు 15 రోజుల్లోనే సిలెండర్లు బుక్ చేసుకుంటున్న సందర్భాలు చోటుచేసుకుంటున్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కేంద్రం సైతం ఎల్జీపీ భాగస్వాముల కోసం ప్రయత్నాలు చేస్తోందని, అల్జీరియా, ఆస్ట్రేలియా, కెనడా, నార్వే దేశాలు ఇండియాకు ఎల్పీజీ అమ్మేందుకు సంప్రదింపులు సాగిస్తున్నాయని ఆ వర్గాలు చెప్పాయి. క్రూడాయిల్ బ్యారెల్ ధర 130 డాలర్లు దాటనంత వరకూ పెట్రోల్, డీజిల్ ధరలు పెరగకపోవచ్చని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత్ వద్ద తగినన్ని ఇంధన నిల్వలు ఉన్నాయని పేర్కొన్నాయి. క్రూడ్ ఆయిల్ బ్యారల్ ధర 100 డాలర్లు దాటకపోవచ్చని అంచనా వేస్తున్నామని, దేశంలోని ఏ ఒక్క పెట్రోల్ బంక్‌లోనూ పెట్రోల్, డీజిల్ కొరత ఉండదని ఆ వర్గాలు చెప్పాయి. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్ నిల్వలు కూడా తగినంత ఉన్నాయని, ఏటీఎఫ్ ఉత్పత్తి, ఎగుమతిదారుగా ఇండియా ఉన్నందున ఏటీఎఫ్ గురించి ఆందోళన అవసరం లేదని కూడా తెలిపాయి.





హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు రాగిర్ శ్రీనివాస్ గౌడ్ నువ్వు ఎల్లప్పుడు ఇలానే నవ్వుతూ అందరినీ నవ్విస్తూ ఇలాంటి పుట్టినరోజులు ఇంకా ఎన్నో జరుపుకోవాలని మా అందరి కోరిక జర్నలిస్ట్ అందరి తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు, సత్యం గౌడ్ భాగ్యనగర్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు, సాయి చంద్ర గౌడ్ ,జీూా గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ, దొంతి నవీన్, రాజు, సంపత్,

# జగన్ శ్రద్ధంతా బలప్రదర్శనల పైనే: షర్మిల



కంబాలచెరువు(రాజమహేంద్రవరం): బలప్రదర్శనలపై ఉన్న శ్రద్ధ జగన్‌కు ప్రజలపై లేదని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 'కల్తీపాల ఘటన' బాధితులను సోమవారం ఆమె పరామర్శించారు. అనంతరం ఆసుపత్రి బయట విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించే తీరిక జగన్‌కు లేదని దుయ్యబట్టారు. వైకాపా నాయకులకు, సైతాన్ సైన్యానికి ఇబ్బంది వస్తేనే పరామర్శలకు వెళ్తారన్నారు. 11 ఏళ్లుగా వరలక్ష్మీ డెయిరీ సంస్థ అనుమతులు లేకుండా నడుపుతుందంటే అందులో జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యమూ ఉందని విమర్శించారు.

# రెవెన్యూ దస్త్రాల దహనం కేసు.. నిందితులకు సుప్రీంకోర్టులో చుక్కెదురు



దిల్లీ: అన్నమయ్య జిల్లా మదనపల్లెలో రెవెన్యూ దస్త్రాల దహనం కేసులో ఇద్దరు నిందితులకు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో ఏ3గా ఉన్న మాధవరెడ్డి, ఏ4గా ఉన్న మునిరత్నానికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. దర్యాప్తు పురోగతికి తాము అడ్డురాలేమని జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌తో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. నిందితుల్లో ఒకరు మాజీ మంత్రి పెద్దిరెడ్డి మాజీ పీఏ కాగా, మరొకరు ప్రధాన అనుచరుడిగా ఉన్నారు.

# ఒంటిమిట్ట శివారులో జాతీయ రహదారిపై మరమ్మతులు



ఒంటిమిట్ట : కడప- రేణిగుంట జాతీయ రహదారిపై ఒంటిమిట్ట శివారు నుంచి మరమ్మతు పనులను ప్రారంభించారు. నెర్రెలతో, గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా ఉన్నాయి. నిత్యం వేలాది వాహనాలు తిరుగుతున్నాయి. దీంతో వాహన చోదకులు భయాందోళనకు గురవుతున్నారు. ఈనెల 26 నుంచి శ్రీరామ నవమి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఒంటిమిట్ట సీతారాముల కల్యాణ వేదిక ప్రాంగణం నుంచి మల్లేశ్వరపురం వరకు దెబ్బతిన్న రోడ్డులో ఒక వరుస యంత్రాలతో తొలగించి, మరమ్మతు పనులు చేపట్టారు.

# షాద్ నగర్ లో 'హెచ్.పి.వి' వ్యాక్సినేషన్ ప్రారంభం

## గర్భాశయ క్యాన్సర్ రహిత సమాజమే లక్ష్యం.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్ నగర్ /మార్చి 09: భారతీయ తెలుగు**





మహిళల్లో ప్రాణాంతకంగా మారుతున్న గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిన హెచ్.పి.వి వ్యాక్సినేషన్ కార్యక్రమం షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా ప్రారంభమైంది. స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి, 14 నుండి 15 ఏళ్ల వయస్సు గల బాలికలకు టీకాలు వేసే ప్రక్రియను ప్రారంభించారు. మార్కెట్లో రూ. 4,000 నుండి 5,000 వరకు ధర పలికే ఈ 'గార్డసిల్' వ్యాక్సిన్‌ను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది. ఇది హెచ్ పి వి-6, 11, 16, మరియు 18 వంటి నాలుగు ప్రమాదకర వేరియంట్ల నుండి రక్షణ కల్పిస్తుంది. మొదటి రోజు మొత్తం 17 మంది బాలికలకు విజయవంతంగా వ్యాక్సిన్ అందించారు.

భారతదేశంలో సుమారు 15 లక్షల మంది మహిళలు సర్వైకల్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. భవిష్యత్ తరాలను ఈ మహమ్మారి నుండి కాపాడేందుకు బాలికలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి." డాక్టర్ వి. విజయలక్ష్మి, తెలిపారు

### వైద్య నిపుణులుమాట్లాడుతూ

షాద్నగర్ డివిజన్‌లోని అన్ని గ్రామాలలోని 14-15 ఏళ్ల బాలికల తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయించి, క్యాన్సర్ రహిత భవిష్యత్తును అందించాలని వైద్య నిపుణులు కోరారు.

### డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ

మున్సిపల్ చైర్మన్ అగ్గనూరి బసవం, వైస్ చైర్మన్ అందే మోహన్, ఆసుపత్రి సూపరింటెంట్ విష్ణువర్ధన్, ఇన్చార్జి డాక్టర్ స్రవంతి, మరియు డాక్టర్ విజయ్ పాల్గొన్నారు. వీరితో పాటు స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, హెల్త్ ఎడ్యుకేటర్లు మరియు ఆశా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పేదల సొంతింటి కల సాకారం: 30 మందికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ

## లబ్ధిదారులకు పట్టాలు అందజేసిన కౌన్సిలర్ అనిత రఘునాథ్ యాదవ్

**భారతీయ తెలుగు/మార్చ్ 9/షాద్ నగర్**



షాద్ నగర్: మున్సిపాలిటీ నిరుపేదల దశాబ్దాల కల నెరవేరిందని, సొంత ఇంటి యజమానులైన వారి ముఖాల్లో ఆనందం చూడటం సంతృప్తిని ఇస్తోందని 22వ వార్డు కౌన్సిలర్ నడికూడా అనిత రఘునాథ్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని, తన వార్డుకు చెందిన 30 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.

### మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు. తో

కలిసి అనిత రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ.. "పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమం నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. వారన్నారు నా వార్డులో అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తాను" అని తెలిపారు. నేడు పట్టాలు అందుకున్న లబ్ధిదారులు తమ సొంతింటి కల నిజమైనందుకు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చీపిరి రవి యాదవ్, అందె జంగరాజ్ ముదిరాజ్, అశోక్ యాదవ్, అగ్రాపు కాలనీ వాసు మరియు మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నారాయణపేట పట్టణశీ లో 24 గంటల ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలు కొనసాగించాలి - యూసుఫ్ తాజ్

**నారాయణ పేట జిల్లా మార్చి 09,(భారతీయ తెలుగు):**



నారాయణపేట్‌లో 24 గంటల ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ప్రారంభించాలని డిమాండ్

నారాయణపేట్ వార్డు నెం.23 స్వతంత్ర అభ్యర్థి,సామాజిక సేవకుడు డాక్టర్ మహమ్మద్ యూసుఫ్ తాజ్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి నారాయణపేట పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఆయన అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) ప్రహ్లాద్ రెడ్డి కి ఒక వినతిపత్రం సమర్పించారు.కొన్ని నెలల క్రితం నారాయణపేట్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని అప్పక్ పల్లి ఆసుపత్రికి మార్చిన కారణంగా నారాయణపేట్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో పేద ప్రజలు చాలా కష్టాలు ఎదుర్కొంటున్నారని చెప్పారు.నారాయణపేట నుండి ఉప్పంపల్లి ఆసుపత్రి వరకు దూరం సుమారు 5--6 కిలోమీటర్లు ఉండగా, అక్కడికి వెళ్లడానికి ఆటో ఛార్జీలు రూ.500 నుండి రూ.600 వరకు అవుతున్నాయని,ఇది పేద ప్రజలకు పెద్ద భారంగా మారిందని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం నారాయణపేట్ పాత ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే ఓపీ సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అక్కడ 24 గంటల ఎమర్జెన్సీ సేవలు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.

దంత నొప్పి,వాంతులు, మోషన్స్,జ్వరం,చిన్న పిల్లలకు జ్వరం వంటి అనేక సమస్యల సమయంలో ప్రజలు ఉప్పంపల్లి వరకు వెళ్లాల్సి వస్తోందని,అక్కడికి వెళ్లడం కష్టంగా ఉండటంతో చాలామంది ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని తెలిపారు.అందువల్ల ప్రభుత్వం వెంటనే స్పందించి నారాయణపేట పట్టణం ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటల అత్యవసర వైద్య సేవలు ప్రారంభించాలని డాక్టర్ మహమ్మద్ యూసుఫ్ తాజ్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట్ ప్రజలకు 24 గంటల వైద్య సేవలు అందే వరకు ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తానని తెలిపారు. అలాగే యువత కూడా ప్రజల సమస్యలపై స్వరం వినిపించాలని పిలుపునిచ్చారు.

# ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా

## ఇఫ్తార్ విందుకు హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ
## ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన ఇడెన్ ప్లాజా ఫంక్షన్ హాల్ యాజమాన్యం

**భారతీయ తెలుగు/ మార్చ్0 9/షాద్ నగర్**





పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని ఇడెన్ ప్లాజా ఫంక్షన్ హాల్ యాజమాన్యం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు వేడుకలకు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరైనారు.ఈ ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని,పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు.ఈ వేడుకలలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ,కౌన్సిలర్ గౌస్ జానీ,అడ్డు ఏజాజ్,మాజీ కౌన్సిలర్ చింటు ప్రతాప్ రెడ్డి,నాయకులు పర్వేజ్,మాజీ ఎంపిటిసి కాట్న రవీందర్,లక్కాకుల రమేష్,రమేష్ గౌడ్,శివచారి తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో 'ప్రజాపాలన ప్రగతి' జోష్.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో 5కే రన్ షురూ

## 99 రోజుల ప్రణాళికలో ఉత్సాహంగా సాగిన 5కే రన్

**భారతీయ తెలుగు/మార్చ్ 9/షాద్ నగర్**





షాద్‌నగర్ పురపాలక సంఘం పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా 4వ రోజు కార్యక్రమంగా నిర్వహించిన 5కె రన్ (ఐదు కిలోమీటర్ల పరుగు) పట్టణంలో సందడి నెలకొల్పింది. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ జెండా ఊపి ఈ పరుగును ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజాపాలనలో భాగంగా అభివృద్ధి పనులతో పాటు ప్రజల ఆరోగ్యంపై అవగాహన కల్పించడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యాయామాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన షాద్‌నగర్ నిర్మాణానికి యువత, విద్యార్థులు నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

తరలివచ్చిన విద్యార్థులు, పట్టణ ప్రముఖులు

మున్సిపల్ కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ పరుగులో వందలాది మంది పాఠశాల విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. "ప్రగతి ప్రణాళిక - మన బాధ్యత" అంటూ నినాదాలు చేస్తూ పట్టణ పురవీధుల్లో పరుగు తీశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరమని, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రగతి కార్యక్రమాలు చేపడతామని మున్సిపల్ కమిషనర్ ఈ సందర్భంగా తెలియజేశారు...

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా 2కే రన్

**భారతీయ తెలుగు
పరిగి**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా థీమ్స్ వివరిస్తూ పరిగి పురపాలక సంఘం ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు.తాసిల్దార్ ఆఫీస్ నుండి కొడంగల్ చౌరస్తా వరకు నిర్వహించిన 2కె రన్.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, వైస్ చైర్మన్ హనుమంతు, కమిషనర్ వెంకటయ్య, ప్రారంభించారు. వారు మాట్లాడుతూ .. పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు, యూసుఫ్, అఖిలా బాదం శ్రీనివాస్, అభిభ్ ఉన్నిసా అయూబ్, ఎజాస్, నరేష్ శ్రీనివాస్,వీ.రవీంద్ర,సునీత శశాంక్ రెడ్డి, భాస్కర్, రవికుమార్, డాక్టర్ చంద్రకాంత్,పురపాలక సంఘ అధికారులు దశరథ్, మహేందర్,శేఖర్ ,దొరశెట్టి శాంత కుమార్,లింగమయ్య ముదిరాజ్, శ్రీనివాస్, పోలీసులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ తెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం మార్చి 10, 2026

# పోగొట్టుకున్న బంగారు బ్రాస్లెట్ భక్తునికి అప్పగింత



**భారతీయ తెలుగు ప్రతినిధి, వేములవాడ**
వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుడు పోగొట్టుకున్న సుమారు నాలుగు తులాల బంగారు బ్రాస్లెట్‌ను ఆలయ సిబ్బంది నిజాయితీగా తిరిగి అప్పగించారు. సోమవారం ఆలయ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా లింగాల ఘనపురం మండలం కుందారం గ్రామానికి చెందిన రేసు సతీష్ దర్శనానికి వచ్చిన సమయంలో బ్రాస్లెట్ పడిపోయిందని, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది డప్పు నాగమణి దొరకగానే ఆలయ పర్యవేక్షకుడు శ్రీనివాస్ శర్మకు, పోలీసులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. విచారణ అనంతరం భక్తునికి బ్రాస్లెట్‌ను అందజేశారు. నిజాయితీగా వ్యవహరించిన నాగమణిని ఆలయ అధికారులు అభినందించి స్వామివారి వస్త్రం, లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎస్పీఎఫ్ ఏఎస్ఐ మహేందర్ సిబ్బంది ఉన్నారు.

# రాజన్న ఆలయంలో ఘనంగా ముగిసిన శివకళ్యాణ ఉత్సవాలు



**భారతీయ తెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన శివకళ్యాణ మహోత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఐదో రోజు ఉదయం ఔపాసనం, బలిహరణం, ఆవాహిత హోమం, జయాది హోమం, పూర్ణాహుతి, నాగవల్లి, త్రిశూల యాత్ర వంటి పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం అవభృథ స్నానం నిర్వహించి, రాత్రి ఏకాదశ ఆవరణ పూజలను వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా వేద పారాయణాలు, సంగీత--వాద్య కార్యక్రమాలు నిర్వహించారు. శివకళ్యాణం, రథోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. చివరగా మౌన ప్రదక్షిణ అనంతరం రాత్రి 10:30 గంటలకు ఏకాంత సేవతో ఉత్సవాలు ముగిశాయి.

# భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

**45,851 మంది భక్తుల దర్శనం**



**భారతీయ తెలుగు ప్రతినిధి, వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. భక్తులు కోడె మొక్కులు, అభిషేకాలు, అన్నపూజలు, కుంకుమ పూజలు నిర్వహిస్తూ స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం 3:50 గంటల వరకు మొత్తం 45,851 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు త్రాగునీరు, క్యూలైన్లు తదితర సౌకర్యాలు కల్పించాలని ఈవో రమాదేవి అధికారులకు సూచించారు. రద్దీని దృష్టిలో ఉంచుకొని సేవా సమితి సభ్యులను కూడా వినియోగించి ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.

# మహిళలు చట్టాలు,హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

**– సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్**



**భారతీయ తెలుగు ప్రతినిధి, వేములవాడ:**
మహిళలు తమ హక్కులు, చట్టాలపై అవగాహన పెంపొందించుకుని ధైర్యంగా ముందుకు రావాలని వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ సూచించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి, మహిళా న్యాయవాదులు కోర్టు సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. అనంతరం అజయ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ మహిళలకు సమాజంలో సమాన హక్కులు కల్పించేందుకు రాజ్యాంగం ప్రత్యేక రక్షణలు కల్పించిందని తెలిపారు. మహిళల అభివృద్ధి సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, మాజీ అధ్యక్షులు గుండ రవి, ఏజీపీలు బొడ్డు ప్రశాంత్ కుమార్, పుప్పాల భాను కృష్ణ, మహిళా న్యాయవాదులు కొడిమ్యాల సంగీత, జక్కుల పద్మ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు

**భారతీయ తెలుగు ప్రతినిధి ఇల్లందకుంట మార్చు 9**
కరీంనగర్ జిల్లా ఉమ్మడి జమ్మికుంట మండలం ప్రస్తుతం ఇల్లందకుంట మండలం బూజునూరు ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎస్‌సి 1982--83 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత ఉత్సాహభరితంగా, ఆనందోత్సాహాలతో, స్నేహస్ఫూర్తిని మరింత బలపరిచే విధంగా ఘనంగా నిర్వహించబడింది. ఎన్నో సంవత్సరాల తర్వాత ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని పలకరించుకోవడం, పాఠశాల రోజులలోని తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ నవ్వులు పూయించడం, పాత రోజుల్ని నెమరువేసుకోవడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బాల్య స్నేహాలు కాలం గడిచినా మరువలేనివని మరోసారి ఈ సమావేశం ద్వారా అందరూ అనుభవించారు.

ఎన్నో సంవత్సరాలుగా ఈ ఆత్మీయ సమ్మేళనం ఎప్పుడు జరుగుతుందా? అసలు జరుగుతుందా లేదా? అనే సందేహాలు చాలా మంది మిత్రుల్లో ఉండేవి. కొంతమంది మిత్రులకు గ్రూప్ కాల్ చేసినప్పటికీ, మెసేజ్‌లు పంపినప్పటికీ స్పందన రాకపోవడం కూడా జరిగింది. అంతేకాకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలనే ప్రయత్నం గతంలో రెండు సార్లు ప్రారంభమైనప్పటికీ వివిధ కారణాల వల్ల నిలిచిపోయింది. అందువల్ల ఈసారి కూడా కార్యక్రమం జరుగుతుందా లేదా, మిత్రులు నిజంగా వస్తారా అనే అనుమానాలు కొందరిలో కనిపించాయి.



అయితే ఈ సందేహాలన్నింటినీ పక్కనపెట్టి “ఎలాగైనా సరే ఈ కార్యక్రమాన్ని తప్పకుండా నిర్వహించాలి” అనే సంకల్పంతో మిత్రులు ముందుకు వచ్చారు. ముఖ్యంగా మధుసూదన్ రెడ్డి , , కే. రమ, అహల్య కలిసి అనేక రోజుల పాటు ఫోన్ ద్వారా చర్చలు జరుపుతూ, ఎవరు వచ్చినా సరే కార్యక్రమాన్ని నిర్వహిద్దామని ధృఢ నిర్ణయం తీసుకున్నాం. చివరకు అందరి సహకారంతో ఆత్మీయ సమ్మేళనం విజయవంతంగా నిర్వహించబడడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఇది నా జీవితంలో ఒక మధురమైన జ్ఞాపకంగా ఎప్పటికీ నిలిచిపోతుంది.

నేను ఆఫీస్ విధుల్లో బిజీగా ఉన్నప్పటికీ, సమయం చూసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రోత్సహిస్తూ వెన్నుతట్టి నిలిచిన నా మిత్రులు కే. రమ, ఎం. రమ, అహల్య, మధుసూదన్ రెడ్డి, సురేందర్‌లకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా బూజునూరు పాఠశాల ఆవరణలో చక్కగా టెంట్ ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని అందంగా నిర్వహించడానికి సహకరించిన మిత్రులు పద్మ, సంపత్ రెడ్డి, దిందిగాలా లక్ష్మీనారాయణ, మల్లారెడ్డి, జలందర్, తోకల మల్లారెడ్డి, అక్బర్, పెద్దన్న తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే ఆలస్యమైనా అమృతం వంటి రుచికరమైన భోజనం ఏర్పాటు చేసి అందరినీ ఆతిథ్యంతో ఆదరించిన ఏనుగు మధుసూదన్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు. ఎన్నో పనుల మధ్యలోనూ, సుదూర ప్రాంతాల నుండి ప్రత్యేకంగా విచ్చేసి మనందరితో కలిసి ఈ స్నేహ సమ్మేళనాన్ని మరింత సార్థకం చేసిన నా చిన్ననాటి స్నేహితులందరికీ పేరుపేరునా అభినందనలు, ధన్యవాదాలు.

ప్రత్యేకంగా, కార్యక్రమానికి పిలవగానే ఎంతో వయోభారం ఉన్నప్పటికీ విచ్చేసి మనలను ఆశీర్వదించిన మన గురువులకు మనసారా పాదాభివందనం తెలియజేస్తున్నాం. వారు చెప్పిన సందేశాలు, ఇచ్చిన ఆశీర్వాదాలు మన అందరికీ జీవితాంతం మార్గదర్శకంగా నిలుస్తాయి.

ఇదే సందర్భంలో కార్యక్రమ నిర్వహణలో ఎవరైనా మిత్రులకు అసౌకర్యం కలిగినా, కొందరిని సరిగా పలకరించలేకపోయినా, మా నుండి తెలియక ఏమైనా అపశ్రుతులు జరిగినా అందరూ పెద్ద మనసుతో క్షమించాలని వినమ్రంగా కోరుకుంటున్నాను. మన అందరి మధ్య ఉన్న ఈ స్నేహబంధం ఇలాగే ఎల్లప్పుడూ కొనసాగాలని, మరిన్ని ఆత్మీయ సమావేశాలు భవిష్యత్తులో జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# 2కె రన్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్

**భారతీయ తెలుగు ప్రతినిధి జమ్మికుంట మార్చి 9**
జమ్మికుంట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం జమ్మికుంట పట్టణంలో 2కె రన్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.

పట్టణంలోని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, యువత, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్న ఈ 2కె రన్ కార్యక్రమాన్ని చైర్మన్ ప్రశాంత్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతిరోజూ వాకింగ్ చేయడం ఎంతో ముఖ్యమని తెలిపారు. నిత్య వాకింగ్ అలవాటు చేసుకోవడం వల్ల శారీరక ఆరోగ్యం మాత్రమే కాకుండా మానసిక





ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు.

ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, ముఖ్యంగా యువత మరియు పట్టణ ప్రజలు ఎక్కువగా వాకింగ్, వ్యాయామం చేయాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు పెద్దఎత్తున సహకరించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాకర్స్ అసోసియేషన్ నాయకులు, వాకర్స్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బందికి చైర్మన్ ప్రశాంత్ కుమార్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, కౌన్సిలర్లు ఒగ్గు రమేష్, మాచర్ల రాజు, మాజీ కౌన్సిలర్ దిడ్డి రామ్మోహన్, ఏఈ వికాస్, టిపిఎస్ రాజ్ కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్‌తో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు పలువురు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# నారీశక్తి చీరను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**– మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి**
**– రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**భారతీయ తెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమ అగ్రవాల్ ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రంపేటకు చెందిన వెల్డి రేఖ మూడు నెలల పాటు శ్రమించి రూపొందించిన నారీశక్తి చీరను కలెక్టర్



ఆవిష్కరించారు. వివిధ క్రీడలు, రక్షణ, ఇతర రంగాల్లో మహిళలు సాధించిన విజయాలను ప్రతిబింబించేలా ఈ చీరను రూపొందించినట్లు తెలిపారు.అలాగే తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం (టీడీఎఫ్) ఆధ్వర్యంలో “వనిత చేయూత -- మహిళా సాధికారత” కార్యక్రమం కింద ముస్తాబాద్ మండలానికి చెందిన మహిళలకు కుట్టు శిక్షణ అందించారు. శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, కుట్టు మెషిన్లు అపెరల్ పార్క్‌లో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ పొందిన మహిళలు నేర్చుకున్న నైపుణ్యాలను ఉపాధి సాధనలో సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ గీత, చేనేత జౌళి శాఖ ఏడీ సంతోష్, టీడీఎఫ్ అధ్యక్షుడు మట్టా రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం..జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**–అనుమతి లేకుండా గైర్హాజరైన హెడ్‌మాస్టర్ పై ఆగ్రహం**
**–పారిశుధ్యం పై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్**

**భారతీయ తెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు పారిశుధ్యం, విద్యార్థులకు అందే సౌకర్యాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇస్నాపూర్‌లోని జెడ్పీ హైస్కూల్, డంపింగ్ యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం, పారిశుధ్యం, ఉపాధ్యాయుల హాజరు తదితర అంశాలను ఆమె పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా కృషి చేస్తుందన్నారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు చదువుపై మరింత దృష్టి సారించాలని సూచించారు. హాల్ టికెట్లు అందాయా, అందులో వివరాలు సరిగ్గా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు రివిజన్ చేస్తున్నారా అని



ప్రశ్నిస్తూ ఎలాంటి ఆందోళనలకు గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన షెడ్యూల్ సరిగా అమలు కావడం లేదని గుర్తించిన కలెక్టర్, సంబంధిత సంస్థకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు గుడ్లు అందించడం లేదని గమనించి, వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల హెడ్‌మాస్టర్ అనుమతి లేకుండా గైర్హాజరు కావడంపై ఆగ్రహించిన కలెక్టర్ హెచ్‌ఎంకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, అదేవిధంగా కొంతమంది ఉపాధ్యాయులు గైర్హాజరు కావడం పై ఎంఈఓ వివరణ ఇవ్వాలని, పర్యవేక్షణ లోపించినందుకు ఎంఈఓకు కూడా షోకాజ్ నోటీసు ఇవ్వాలని జిల్లా విద్యాధికారికి సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని కలెక్టర్ స్పష్టం చేసారు. శానిటేషన్ గ్రాంట్ కింద ఎంత మందిని ఎంగేజ్ చేసుకుంటున్నారో, వారి పేర్లు, ఎప్పటి వరకు పేమెంట్ చేశారన్న వివరాలను అందించాలని సూచించారు. పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ సరిగ్గా లేకపోవడం, డైనింగ్ హాల్ సరిగా శుభ్రం చేయకపోవడం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డును పరిశీలించిన కలెక్టర్, అక్కడ మంటలు చెలరేగిన ప్రాంతాన్ని 24 గంటల్లో వాటర్ ట్యాంకర్ల సహాయంతో పూర్తిగా ఆర్పివేయాలని ఆదేశించారు. సెగ్రిగేషన్ ప్రాంతంలో ఉన్న లెగసీ వ్యర్థాలను 48 గంటల్లో పూర్తిగా తరలించి ఆ ప్రదేశాన్ని శుభ్రం చేయాలని సూచించారు. డంపింగ్ యార్డ్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అక్రమంగా చెత్త వేయకుండా 24 గంటల పర్యవేక్షణ ఉండేలా ఒక కార్మికుడిని నియమించాలని ఆదేశించారు. అలాగే వ్యర్థాలను సేకరించే మున్సిపల్ ఆటోలు, ప్రైవేట్ వాహనాల ద్వారా చెత్తను ఎక్కడ ప్రాసెస్ చేస్తున్నారు, ఎక్కడికి తరలిస్తున్నారనే అంశంపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయా అంశాలపై వెంటనే చర్యలు తీసుకొని యాక్షన్ టేకన్ రిపోర్ట్ ను సమర్పించాలని సంబంధిత మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఈ సందర్శనలో కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్ పర్సన్ సుమలత, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# చైర్మన్ ములుగు ప్రశాంత్ నియంతలా వ్యవహరిస్తున్నారు
# 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ తీవ్ర విమర్శలు

**భారతీయ తెలుగు ప్రతినిధి జమ్మికుంట మర్చి 9**
జమ్మికుంట పట్టణ విలేకరులందరికీ ముందుగా మా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని జమ్మికుంట మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ అన్నారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ పట్టణంలో ప్రజాస్వామ్య విధానాలను పూర్తిగా పక్కనబెట్టి నియంతలా వ్యవహరిస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. ప్రజల చేత ఎన్నుకోబడిన వార్డు కౌన్సిలర్లకు కనీస గౌరవం ఇవ్వకుండా, తన ప్రైవేటు వ్యక్తులను వెంటబెట్టుకొని మున్సిపాలిటీ వ్యవహారాలు నడిపించడం పూర్తిగా అప్రజాస్వామ్య చర్య అని ఆమె ఆరోపించారు.
ప్రతి వార్డులో జరిగే పనులు సంబంధిత కౌన్సిలర్లకు తెలియకుండా తన అనుచరులతోనే పనులు చేయించడం ద్వారా చైర్మన్ ప్రశాంత్ మున్సిపల్ వ్యవస్థను తన వ్యక్తిగత స్వార్థాల కోసం ఉపయోగించుకుంటున్నారని ఆమె విమర్శించారు.



ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లపై కక్షపూర్వకంగా వ్యవహరిస్తూ అవమానకరంగా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
పట్టణ ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులను పక్కనబెట్టి ప్రైవేట్ సైన్యాన్ని వెంటబెట్టుకొని ప్రతి వార్డులో తిరుగుతూ భయభ్రాంతులకు గురిచేయడం చైర్మన్ ప్రశాంత్ యొక్క అహంకారపూరిత వైఖరికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో చైర్మన్ ఒక అధికారి మాత్రమే కాని రాజు కాదని, కానీ ప్రశాంత్ మాత్రం "నేనే రాజు -- నేనే మంత్రి" అన్నట్లుగా ప్రవర్తిస్తూ మున్సిపాలిటీ పరిపాలనను వ్యక్తిగత రాజ్యంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు.
వార్డుల్లో ఏ సమస్య ఉన్నా సంబంధిత కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోరుతారని, అయితే చైర్మన్ ప్రశాంత్ మాత్రం నియమ నిబంధనలు పట్టించుకోకుండా తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.
ఇప్పటికైనా చైర్మన్ ప్రశాంత్ తన అహంకార ధోరణిని విడిచి ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని, లేనిపక్షంలో ఈ విషయాన్ని ఉన్నతాధికారులు, మంత్రులు మరియు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకునేలా పోరాటం చేస్తామని ఆమె హెచ్చరించారు.
జమ్మికుంట మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ఉండాలని, ప్రజల చేత ఎన్నుకోబడిన కౌన్సిలర్లను అవమానించడం ఆపాలని ఈ సందర్భంగా శ్రీపతి స్వర్ణలత నరేష్ డిమాండ్ చేశారు.

# చిచ్చర పిడుగు 'అయాన్ష్'

– ఒకే రోజు రెండు మెడల్స్ సాధించిన కరాటే కిడ్

**భారతీయ తెలుగు ప్రతినిధి గోదావరిఖని మార్చి 09:**



గోదావరిఖని తిలక్ నగర్ డౌన్ కు చెందిన రాకం శ్వేత-కిరణ్ కుమారుడు కరాటే కిడ్ అయాన్ష్ (8) ఆదివారం జరిగిన 5వ రాష్ట్రస్థాయి ఓపెన్ ఇన్ ఆల్ స్టైల్ కుంగ్ ఫూ, కరాటే చాంపియన్ షిప్-2026, అంతర్ రాష్ట్రీయ కరాటే చాంపియన్ షిప్ -2026 టోర్నమెంట్స్ లో పాల్గొని ఒకే రోజు రెండు మెడల్స్ సాధించాడు. స్థానిక చంద్రశేఖర్ నగర్ లోని గుడ్ మార్నింగ్ గ్రామర్ స్కూల్ లో 3వ తరగతి చదువుతున్న ఈ సూపర్ కిడ్ డ్రాగన్ షోటోకాన్ కరాటే క్లబ్ మాస్టర్ పి.చందు వద్ద కరాటేలో గత 5నెలలుగా శిక్షణ పొందుతున్నాడు. అయాన్ష్ పాల్గొన్న మొదటి టోర్నమెంట్స్ ఇవే కాగా.. ఒకే రోజు వేర్వేరు చోట్ల జరిగిన రెండు టోర్నమెంట్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచి రెండు మెడల్స్, సర్టిఫికెట్లు అందుకున్నాడు. ఆదివారం జగిత్యాల జిల్లా ధర్మపురిలో డ్రాగన్ స్వోర్డ్ కుంగ్ ఫూ అకాడెమీ నిర్వహించిన టోర్నమెంట్ లో కటాస్ విభాగంలో రజత పతకం సాధించగా, మంచిర్యాల జిల్లా రామకృష్ణా పూర్ లో జెన్ షిటో ర్యూ కరాటే స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన టోర్నమెంట్ లో ప్రతిభ కనబరిచి కాంస్య పతకం అందుకున్నాడు. కాగా 8సంవత్సరాల వయసులోనే అత్యంత ప్రతిభ కనబరిచిన ఈ చిన్నారి భవిష్యత్ లో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పతకాలు అందుకోవాలని మాస్టర్ చందు, తల్లిదండ్రులు శ్వేత-కిరణ్ ఆకాంక్షించారు.

# పది సంవత్సరాల నీటి కలను నెరవేర్చిన
# గుండ్లపల్లి సర్పంచ్ మమత నరసింహ యాదవ్

**భారతీయ తెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి మార్చి 9**
. మెదక్ జిల్లా నరసాపురం నియోజకవర్గం శివంపేట మండలంగుండ్లపల్లి గ్రామంలో గత పది సంవత్సరాలుగా ఎస్సీ కాలనీలో మంచినీటి సమస్య నీ పబ్బన్న కుంటలో బోరు మోటర్ దించి కిలోమీటర్ పైప్ లైన్ తీసుకొచ్చి నిటి సమస్యనుతీర్చడం జరిగిందని గుండ్లపల్లి గ్రామ సర్పంచ్ మమత నరసింహ యాదవ్ తెలియజేశారు గ్రామంలోని ఎటువంటి సమస్యలైనా తాను దగ్గర ఉండి పనులను చేయిస్తానని గ్రామ అభివృద్ధి తన వ్యయంగా పరిపాలనను సాగిస్తానని తాను ప్రజల మనిషిని నేడు పార్టీలు మారిన కూడా గ్రామ అభివృద్ధి కోసమేనని గ్రామ ప్రజలు తనని ఎటువంటి దృధ అభిప్రాయంతో మనసులో పెట్టుకొ వద్దని తాను గ్రామ అభివృద్ధి కోసమే పాటుపడి ఎల్లవేళలా కృషి చేస్తానని వారు తెలియజేశారు తాను గ్రామ అభివృద్ధి కోసం మే సర్పంచ్ గా నిలబడాలని నిలవడంతో తనపై నమ్మకంతో గ్రామ ప్రజలు ఓటు వేసి మరి నన్ను సర్పంచ్గా గెలిపించిన వారందరికీ కృతజ్ఞత గా గ్రామ అభివృద్ధి చేయడమే తన లక్ష్యంగా







వ్యవహరిస్తానని పత్రిక ముఖంగా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో శివంపేట మాజీ సొసైటీ చైర్మన్ చింతల వెంకట్ రామ్ రెడ్డి గుండ్లపల్లి సర్పంచ్ పెంజర్ల మమత నర్సింహ యాదవ్ ఉప సర్పంచ్ మస్కూరు సత్యనారాయణ వార్డ్ మెంబర్స్ ఉప్పునూతల దత్తు గౌడ్ ఉప్పునూతల సత్యనారాయణ గౌడ్ బోల సదానందం మస్కూరి సంతోషపరుశురాం మాజీ సర్పంచ్ తాటి కిష్టయ్య గౌర్రె సత్యనారాయణ రెడ్డి బజారి మల్లారెడ్డి బజారి శ్రీనివాస్ రెడ్డి ఎండిమొహీనుద్దీన్ నక్కలపల్లి మల్లేష్ యాదవ్ పెంజెర్ల మహేష్ యాదవ్ పెంజర్ల్ ఆనంద్ యాదవ్ విభూతి రాజు కుల్లా కుమార్ మస్కూరి ప్రేమ్ దాస్ మరియు కొంతంపల్లి ఉప సర్పంచ్ బొల్లారం కుమారా వాడు మెంబర్లు సారా శంకర్ లాల్ ఉప్పరి సంతోష్ గొల్ల వెంకటేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు చాలా హర్షం వ్యక్తం చేశారు

# చైర్మన్ అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం

**ఎజెండాలో పొందుపరిచిన అంశాలపై చర్చ**

**భారతీయ తెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎజెండాలో పొందుపరిచిన 16 అంశాలతో పాటు టేబుల్ ఎజెండాలోని 6 అంశాలను పాలకవర్గ సభ్యులు చర్చించి అన్ని అంశాలకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పాలకవర్గ సభ్యుల సహకారం, అధికారుల సమన్వయంతో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే తమ తమ వార్డుల్లో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై సభ్యులు సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ కే. సంపత్ కుమార్, టీపీఎస్ జి.అభినవ్, ఏఈ అనన్య, సానిటరీ ఇన్స్పెక్టర్ ఎస్. సుకుమార్, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






# మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని సీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని స్కా వెంజర్ల సన్మానించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య

**భారతీయ తెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి మార్చ్9**
మ్మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి లో అంతర్జాతీయ మహిళా దినోత్సవన్ని పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఆధ్వర్యంలో పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్లు హాలిమ, శకుంతల, రేణుక లకు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ స్కావెంజర్ సిబ్బందికి నా హృదయపూర్వక అభినందనలు .మన పాఠశాల శుభ్రత, పరిశు భ్రతను కాపాడడంలో మీ పాత్ర ఎంతో ముఖ్యమైనది. మీరు ప్రతిరోజూ కష్టపడి పని చేయడం వల్లనే పాఠశాల ప్రాంగణం పరిశు




భ్రంగా ఉంటుంది. పరిశుభ్రమైన వాతావరణం ఉంటేనే విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి మంచి విద్యను అభ్యసించగలరు. మీరు చేసే పని సాధారణమైనది కాదు, అది చాలా గౌరవప్రదమైనది. మీరు పాఠశాలకు ఎంతో సేవ చేస్తున్నారు. మీరు కూడా మీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. పనిలో శుభ్రతకు సంబంధించిన నియమాలను పాటిస్తూ, సురక్షితంగా పనిచేయాలని కోరుకుంటున్నాను. ఏదైనా సమస్యలు ఉంటే సంకోచం లేకుండా పాఠశాల నిర్వహణకు తెలియజేయండి. మనం కలిసి వాటిని పరిష్కరిద్దాం. మన పాఠశాల అభివృద్ధికి మీరు అందిస్తున్న సహకారం అమూల్యం. మీ అందరి సహకారంతో మన పాఠశాలను మరింత శుభ్రంగా, అందంగా, ఆదర్శ పాఠశాలగామార్చుకుందాం. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు సాంబయ్యతో పాటు ఉపాధ్యాయులు లివెంకటస్వామి, శ్రీనివాస్, నరసింహారెడ్డి, విజయ్ మోహన్, ఖదీర్, రాము, వెంకట్ రెడ్డి, ధనరాజ్ లతో పాటు మహిళా ఉపాధ్యాయులైన అర్చన, నవనీత, అమూల్య, శైలజ,వాణిశ్రీ,జయసుధ, పద్మజ, రేణుక, రాధిక, సిఆర్పి రాజు,జూ.అసిస్టెంట్ మల్లేష్ మొదలైన వారు పాల్గొన్నారు

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**భారతీయ తెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ అర్బన్ మండలంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పర్యటించి అనుపురం, మారుపాక, చీర్లవంచ, గుర్రవానిపల్లి, కోడుముంజ గ్రామాల్లో రూ.50 లక్షలతో నిర్మించనున్న ఐదు మహిళా సమైక్య సంఘ భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పార్టీ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలి..మాజీ సీఎం కేసీఆర్

–కేసీఆర్ ను కలిసిన సింధు ఆదర్శరెడ్డి

**భారతీయ తెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి, భారతినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సోమవారం ఎర్రవల్లి ఫామ్ హౌస్లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కే.సి.ఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సింధు ఆదర్శ్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయనను కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు.



ఈ సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీల్లో మాజీ మంత్రి హరీశ్ రావు సూచనల మేరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితో గెలవడం జరిగిందని తెలియజేశారు. ఈ విజయంపై కేసిఆర్ ఆదర్శ్ రెడ్డిని అభినందించారు.
అనంతరం పటాన్చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితులు, పార్టీ బలోపేతం అలాగే భవిష్యత్ కార్యక్రమాలపై ఆయనతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పార్టీని నియోజకవర్గంలో మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# వ్యాల్ల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**భారతీయ తెలుగు ప్రతినిధి గోదావరిఖని మార్చి 09:**
గోదావరిఖని ఫైవ్ ఇంక్లైన్ మదీనా మసీద్ ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ పార్టీ కీ నన్ను ఆహ్వానించిన ముస్లిం మత పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతూ రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు సోదరీమణులు కఠోర దీక్షతో అందరు కూడా ప్రతిరోజు ఎంతో కష్టంతో శ్రద్ధతో ప్రతిరోజు కూడా నీతి నిజాయితీతో రంజాన్ మాసంలో రోజా దీక్ష తీసుకొని నెల రోజుల పాటు ఉపవాసం ఉండి రంజాన్ పండుగ జరుపుకుంటారని తెలియజేశారు. అదేవిదంగా ఈరోజు ఇఫ్తార్ విందులో పాల్గొన్న





సోదరులకు ప్రత్యేకంగా ముందస్తు రంజాన్ శు భాకాంక్షలు తెలుపుతూ మైనార్టీ సోదరులందరూ ఐక్యముత్యంగా ఉంటూ ఆనందంగా జీవించాలని ఆ అల్లా దీవెనలు ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని తెలిపారు. అదేవిధంగా ముస్లిం సోదరుల కుటుంబాలలో ఏదైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే మా ఫౌండేషన్ తరపున సహాయ సహకారాలు అందించడానికి ఎల్లవేళలా ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా,ముజీబ్ అక్బర్, గుమ్ శావలి, అబ్దుల్ ఖాదీర్, మీర్జా హస్సేన్, చిస్థి ఏజాజ్, షరీఫ్ ఉమర్ భాయ్, సయ్యద్, అక్బర్, రాజ్ మొహమ్మద్, యాఖుబ్, బొబ్బిలి సతీష్, ఎరవెల్లి శ్రీనివాస్ రావు బూరుగు వంశీకృష్ణ, కొండా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ తెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/26/A0320
మంగళవారం మార్చి 10, 2026

# సెస్ కార్మికుల 72 గంటల విధుల బహిష్కరణకు మద్దతు ఇవ్వాలి




**భారతీయ తెలుగు ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా**

సెస్ కార్మికులు చేపట్టనున్న 72 గంటల విధుల బహిష్కరణ నిరసనను విజయవంతం చేయాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలువాల స్వామి కోరారు. ఈనెల 11వ తేదీ ఉదయం 6 గంటల నుండి 14వ తేదీ ఉదయం 6 గంటల వరకు సెస్ కార్మికులు విధులను బహిష్కరిస్తూ నిరసన చేపడతారని తెలిపారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారంలో యాజమాన్యం మొండి వైఖరి ప్రదర్శించడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఈ సందర్భంగా వేములవాడ, సిరిసిల్ల, చొప్పదండి, మానకొండూరు నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు, జిల్లాలోని సర్పంచ్‌లకు, వేములవాడ--సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్‌లకు, సెస్ చైర్మన్, ఎండీ, డైరెక్టర్లకు మెమొరాండాలు అందజేసినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రజలు, పవర్‌లూమ్ కార్మికులు, రైతులు, వ్యాపారులు, విద్యుత్ వినియోగదారులు ఈ నిరసనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీయూఈఈయూ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ నాయక్, కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా బాలికల విద్యాలయ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి



**భారతీయ తెలుగు, అందోలు**

రాష్ట్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో పని చేస్తున్న ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది సమస్యలు సత్వరమే పరిష్కరించాలని కోరుతూ టి ఎస్ యు టి ఎఫ్ ఆధ్వర్యంలో కె జి బి వి చౌటాకూర్, పుల్కల్ పాఠశాలల్లోని సిబ్బంది సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ కె జి బి వి, లలో పనిచేసే సిబ్బందికి బేసిక్ పే ఇవ్వాలని, వారిని రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కె జి బి వి, సిబ్బందికి కూడా హెల్త్ కార్డులు ఇవ్వాలని, కేర్ టేకర్ లను నియమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ యు టి ఎఫ్, పుల్కల్ మండల ప్రధాన కార్యదర్శి తేరటి నరసింహ, కార్యదర్శి బి శ్రీనివాస్, కె జి బి వి, లలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోరపట్ల గ్రామంలో అక్రమ కల్లు దుకాణం నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోండి

- ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ శ్రీనివాస్ రావుకు వినతి






**భారతీయ తెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**

సంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో. ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ శ్రీనివాసరావుకు, సోమవారం. బోరపట్ల గ్రామానికి చెందిన కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘ సభ్యులు కలిసి. గ్రామానికి చెందిన అంజా గౌడ్, ప్రవీణ్ గౌడ్, ఇద్దరూ గత అయిదారు నెలల నుండి సొసైటీకి విరుద్ధంగా కల్లు దుకాణం నడుపుతూ. సొసైటీ సభ్యులందరికీ తీవ్ర ఇబ్బందుల గురి చేస్తున్నారని వారు అన్నారు. ఇప్పటికే వారిపై చర్యలు తీసుకోవాలని గతంలో ఇచ్చిన ఫిర్యాదులతో కేసులు నమోదు చేసినప్పటికీ అక్రమంగా నడుస్తున్న కల్లు దుకాణంకు ఎక్సైజ్ అధికారులు సిల్ వేసి నడపవద్దని ఆదేశాలు జారీ చేసిన వారు ఎక్సైజ్ అధికారుల మాటలు వినకుండా తన ఇష్టానుసారంగా. ఆ యొక్కకల్లు దుకాణం సిల్ ను తొలగించి మళ్లీ అక్రమంగా కల్లుదుకాణం నడుపుతున్నారని. ఇలాంటి వారిపై చెట్టరీత్య చర్య తీసుకుని అక్రమంగా నడుస్తున్న కల్లు దుకాణంను బందు చేయాలని వారు ఫిర్యాదు చేశారు, అలాగే గ్రామానికి చెందిన కొంత మంది తమ స్వార్థం కోసం గౌడ కులస్తుల ఉపాధిని దెబ్బ తీసే విధంగా నిత్యము ఈ యొక్క సొసైటీ పై చేస్తున్న ఫిర్యాదులు పట్టించుకోవద్దని వారు జిల్లా అధికారులకు కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు రామా గౌడ్, బోరపట్ల కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు సత్య గౌడ్. చెన్నగౌడ్, అంజా గౌడ్, నరసింహ గౌడ్, మల్లేశం గౌడ్, అంజా గౌడ్, నరసింహ గౌడ్. సత్యనారాయణ గౌడ్. నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా సైబర్ భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం









**- ఏసిపి గిరి కుమార్ ఆధ్వర్యంలో వరంగల్‌లో నిర్వహణ**

**భారతీయ తెలుగు ప్రతినిధి మర్చి 9**

వరంగల్: ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ నగరంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ తరపున మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ మరియు డిజిటల్ అవగాహనపై ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏసిపి గిరి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. మహిళలపై పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో వారికి అవగాహన కల్పించడం, డిజిటల్ ప్రపంచంలో జాగ్రత్తగా ఉండే విధానాలను వివరించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.

కార్యక్రమానికి హాజరైన మహిళలు, విద్యార్థినులు మరియు యువతతో పోలీస్ అధికారులు ప్రత్యక్షంగా మాట్లాడి, ప్రస్తుతం సమాజంలో విస్తృతంగా జరుగుతున్న సైబర్ మోసాలు, ఆన్‌లైన్ వేధింపులు, ఫేక్ సోషల్ మీడియా అకౌంట్లు, ఓటీపీ మోసాలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని, తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు.

ఈ సందర్భంగా ఏసిపి గిరి కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుతం సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని అన్నారు. ముఖ్యంగా మహిళలు, యువత, విద్యార్థినులు ఎక్కువగా సోషల్ మీడియా మరియు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను వినియోగిస్తున్నందున సైబర్ నేరస్తులు వారిని లక్ష్యంగా చేసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండటం చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు.

మహిళలపై సైబర్ వేధింపులు జరిగితే భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లేదా ప్రభుత్వం అందుబాటులో ఉంచిన హెల్ప్‌లైన్ నంబర్ల ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ప్రతి ఫిర్యాదును పోలీసులు గంభీరంగా తీసుకొని తగిన చర్యలు తీసుకుంటారని ఆయన స్పష్టం చేశారు. మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి తమ సమస్యలను తెలియజేస్తే చట్టపరంగా పూర్తి రక్షణ కల్పిస్తామని చెప్పారు.

అలాగే ఆన్‌లైన్ బ్యాంకింగ్, డిజిటల్ పేమెంట్స్, యూపీఐ లావాదేవీలు వంటి సందర్భాల్లో అపరిచితులకు ఓటీపీలు, పాస్‌వర్డ్లు లేదా బ్యాంక్ వివరాలు చెప్పకూడదని ఆయన హెచ్చరించారు. ఫేక్ కాల్స్, లాటరీ మెసేజ్‌లు, ఉద్యోగాల పేరుతో వచ్చే మోసాల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సాధికారత, వారి భద్రత మరియు గౌరవం సమాజానికి అత్యంత ముఖ్యమని ఏసిపి గిరి కుమార్ పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్న ఈ కాలంలో వారి భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారని తెలిపారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో, ధైర్యంతో సమాజంలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు మరియు విద్యార్థినులు పోలీస్ అధికారులు అందించిన సమాచారాన్ని ఆసక్తిగా వినిపించి, సైబర్ నేరాలపై మరిన్ని వివరాలు తెలుసుకున్నారు. మహిళలు తమకు ఎదురయ్యే సమస్యలను ఎలా ఎదుర్కోవాలి, ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై కూడా అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రపంచ మహిళా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మహిళల అభివృద్ధి, భద్రత మరియు సమాన హక్కులు సాధించడంలో సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, విద్యార్థినులు మరియు పలువురు మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో మహిళలకు అభినందనలు తెలియజేస్తూ సైబర్ భద్రతపై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## యువత ఆధునిక నైపుణ్యాలు పెంచుకోవాలి: కలెక్టర్

మారుతున్న పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా యువతలో ఆధునిక నైపుణ్యాలు పెంపొందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అన్నారు.సోమవారం ములుగురోడ్డులోని వరంగల్ ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగ యువతకు ఉపాధి నైపుణ్యాలను పెంపొందించే ఆరు అధునాతన కోర్సుల ఉచిత శిక్షణ కార్యక్రమాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. డిగ్రీలు ఉంటే సరిపోదని ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు ఉంటేనే ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలబడగలరన్నారు. ఐటీఐలలో నూతనంగా తీసుకువచ్చిన అధునాతన కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ మంగునూరి చందర్ మాట్లాడుతూ అధునాతన కోర్సులలో ఉచిత శిక్షణ కోసం ఆసక్తి కలిగిన అభ్యర్థులు ములుగురోడ్‌లో ఉన్న వరంగల్ ప్రభుత్వ ఐటీఐ కార్యాలయంలో నేరుగా సంప్రదించి పేరు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హనుమకొండ ఐటీఐ ప్రిన్సిపల్ సక్రు, కాజీపేట ఐటీఐ ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, కార్యాలయాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈశాన్య రాష్ట్రాల్లో దాడులు ఆందోళనకరం అరుణాచల్ బీజేపీ ఎంపీ తపిర్ గావో

ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు ఢిల్లీ సురక్షితం కాదని బీజేపీ ఎంపీ అన్నారు. కేంద్ర ప్రభుత్వంతోపాటు బీజేపీ ప్రభుత్వం ఉన్న దేశ రాజధానిలో ఈశాన్య ప్రజలపై జరుగుతున్న దాడులపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన బీజేపీ ఎంపీ తపిర్ గావో సోమవారం పార్లమెంట్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో ఈశాన్య రాష్ట్రాల ప్రజల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈశాన్య రాష్ట్రాల ప్రజలపై జాతి వివక్షత చూపడంతోపాటు దాడుల సంఘటనలు కొనసాగుతున్నాయని తెలిపారు. 'ఢిల్లీలోనే కాదు, దేశవ్యాప్తంగా ఉన్న అన్ని మెట్రోపాలిటన్ నగరాల్లో కూడా ఈశాన్య ప్రాంతాల ప్రజలు జాతి వివక్ష, దాడులు, హత్యలను ఎదుర్కొంటున్నారు' అని అన్నారు. కాగా, ఈ అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తుతామని బీజేపీ ఎంపీ తపిర్ గావో తెలిపారు. తమ ప్రాంతం పౌరులను రక్షించడానికి బలమైన చట్టపరమైన చట్రాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతామని చెప్పారు. కేంద్ర హోంమంత్రిని కూడా ప్రతినిధి బృందం కలుస్తుందని అన్నారు. ఈశాన్య ప్రాంతాల ప్రజలపై వివక్ష, హింసను నివారించడానికి అట్రాసిటీ చట్టం లాంటి చట్టాన్ని తీసుకురావడాన్ని కేంద్రం పరిగణించాలని ఆయన సూచించారు.

## భారతీయులను రప్పించే ప్రక్రియ కొనసాగుతోంది: కేంద్రం

పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా అక్కడ చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి రప్పించే పక్రియ కొనసాగుతోందని పౌరవిమానయాన శాఖ వెల్లడించింది. పలు చోట్ల నుంచి 50 విమానాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. గత 2 రోజుల్లో 100 సర్వీసుల్లో ప్రయాణికులను తరలించినట్లు వెల్లడించింది. దుబాయ్, అబుదాబి, రస్ అల్ ఖైమా, ఫుజైరా, మస్కట్, జెడ్డాల నుంచి విమానాలు సురక్షితంగా నడిచాయని ఓ ప్రకటనలో పేర్కొంది. ఆయా విమానాశ్రయాల్లో పరిస్థితులు, సాధ్యాసాధ్యాలకు అనుగుణంగా విమానాలు నడుస్తున్నట్లు పేర్కొంది. టికెట్ ధరలు సహేతుకంగా ఉండేలా విమాన ఛార్జీలను కూడా నిశితంగా పరిశీలిస్తున్నట్లు పౌర విమానయాన శాఖ వెల్లడించింది.

## లిక్కర్ కన్నా సారాయే బెటర్

- గతంలో లాగా సారా దుకాణాలు తెరవాలి
- జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సోమవారం సంచలన** వ్యాఖ్యలు చేశారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో బాంబు పేలుస్తానని అన్నారు. సచివాలయం ఎదుట మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సారా దుకాణాలు ఓపెన్ చేయాలని అసెంబ్లీ సమావేశాల్లో కోరుతానని అన్నారు. గతంలో సారా తాగిన వారంతా ఆరోగ్యంగా ఉన్నారని అన్నారు.

సారా తాగి 115 సంవత్సరాల పాటు బ్రతికిన జనం, ఇప్పుడు లిక్కర్ తాగి 80 ఏళ్లకే చనిపోతు న్నారని పేర్కొన్నారు.సైన్టిఫిక్ గా సారా ఆరోగ్యానికి హానికరం కాదని,ఇటీవల కొన్ని రాష్టాలు సారా దుకాణాలు ప్రారంభించారని గుర్తు చేశారు.మధ్యప్రదేశ్, ఒడిస్సా రాష్ట్రాలలో ప్రభుత్వాలు అధికారికంగా సారా దుకాణాలను నడుపుతున్నారని వివరించారు. వచ్చే బ్జడెట్ అసెంబ్లీ సమావేశాల్లో జీరో అవర్లో సారా దుకాణాల అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావిస్తానని స్పష్టం చేశారు.

## గో హత్య నిరోధక చట్టం అమలు చేయటం లో ప్రభుత్వం వైఫల్యం - విహెచ్పి

- అక్రమ పశువధశాలలు ప్రభుత్వానికి కనబడవు . విహెచ్ పి




**భారతీయ తెలుగు కరీంనగర్ మార్చి 9**

విశ్వహిందూ పరిషత్ గోరక్ష విభాగ్ ఆధ్వర్యములో గోరక్ష ప్రాంత సమావేశం కోటి లో జరిగింది.ఈ సమావేశములో బక్రీద్ సందర్భంగా గో హత్య జరుగకుండ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి అని అన్నారు. అనేక స్థలాల్లో ఇల్లీగల్ గో వధశాలలు తెలంగాణలో చాలా ఉన్నవనీ ,వాటిపైన ఎలాంటి చర్యలు లేవు అన్నారు.గో మాఫియా దారులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందనీ,హిందూ సమాజాన్ని చైతన్యం చేస్తూ గోమాత కోసం పోరాటం చేస్తామనీ,అఖిలభారతీయ గోరక్ష సహ్ ప్రముఖ్ ఆకారపు కేశవరాజు అన్నారు. క్షేత్ర గోరక్ష ప్రముఖ్ యాదగిరి రావు ప్రాంత కార్యదర్శి లక్ష్మినారాయణ,సహకార్యదర్శి రమేష్ ప్రాంత గోరక్ష ప్రముఖ్ సుభాష్ చందర్ , ప్రాంత సహ్ ప్రముఖ్ రాజారాం,ఊటుకూరి రాధాకృష్ణ ,రమేష్, స్వారాజ్యం, శివానంద్ వివిధ జిల్లాల కార్యకర్తలు పాల్గొన్నారు.

TGTEL/26/A0320
BVBV భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం మార్చి 10, 2026

# భవిష్యత్తు వాతావరణ పదజాలం - భౌమ్యావరణ భవిష్యత్తు

వాతావరణ పదజాలం అంటే: ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో వాతావరణానికి సంబంధించిన శాస్త్రీయ పదాలు మరియు భావనలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. వాతావరణ మార్పులు, పర్యావరణ పరిరక్షణ, శక్తి వినియోగం, జీవవైవిధ్యం వంటి అంశాలను అర్థం చేసుకోవడానికి ఉపయోగించే ప్రత్యేకమైన పదాలను వాతావరణ పదజాలం (క్లైమేట్ ఒకేబులరీ ) అని అంటారు. ఈ పదాలు ప్రధానంగా క్లైమేట్ చేంజ్ , పర్యావరణ శాస్త్రం, భూగోళ శాస్త్రం మరియు జీవశాస్త్రం వంటి రంగాలలో ఉపయోగించబడతాయి. సాధారణంగా చెప్పాలంటే, వాతావరణానికి సంబంధించిన ప్రక్రియలు, సమస్యలు, ప్రభావాలు మరియు పరిష్కారాలను వివరించడానికి ఉపయోగించే పదాల సమాహారమే వాతావరణ పదజాలం.

వాతావరణ పదజాలంలో అనేక ముఖ్యమైన భావనలు ఉన్నాయి. ఉదాహరణకు గ్లోబల్ వార్మింగ్ , కార్బన్ ఫుట్ప్రింట్ , రెన్యువబుల్ ఎనర్జీ , బయోడైవర్సిటీ , సస్టైనబుల్ డెవలప్మెంట్ వంటి పదాలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా వినిపిస్తున్నాయి. ఈ పదాలు వాతావరణ మార్పుల కారణాలు, వాటి ప్రభావాలు మరియు వాటిని తగ్గించే మార్గాలను వివరించడానికి ఉపయోగపడతాయి. శాస్త్రవేత్తలు, ప్రభుత్వాలు, పర్యావరణ సంస్థలు మరియు విద్యార్థులు ఈ పదజాలాన్ని ఉపయోగించి వాతావరణ సమస్యలను అర్థం చేసుకుని పరిష్కారాలపై చర్చిస్తున్నారు. వాతావరణ పదజాలం యొక్క ప్రధాన పాత్ర ప్రజలకు అవగాహన కల్పించడం. వాతావరణ మార్పులు ఎలా జరుగుతున్నాయి, అవి మన జీవన విధానంపై ఎలా ప్రభావం చూపుతున్నాయి అనే విషయాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయడంలో ఈ పదాలు సహాయపడతాయి. ఉదాహరణకు "గ్లోబల్ వార్మింగ్" అనే పదం ద్వారా భూమి ఉష్ణోగ్రత పెరుగుతున్న సమస్యను సులభంగా అర్థం చేసుకోవచ్చు. అలాగే "కార్బన్ ఫుట్ప్రింట్" అనే పదం మన దైనందిన కార్యకలాపాల వల్ల వాతావరణంలోకి విడుదలయ్యే కార్బన్ ఉద్గారాలను గుర్తు చేస్తుంది. ఈ విధంగా వాతావరణ పదజాలం ప్రజలలో పర్యావరణ బాధ్యతను పెంచుతుంది.

ఇంకా ఒక ముఖ్యమైన పాత్ర విధానాల రూపకల్పనలో కనిపిస్తుంది. ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన విధానాలు రూపొందించేటప్పుడు ఈ శాస్త్రీయ పదజాలాన్ని ఆధారంగా తీసుకుంటాయి. ఉదాహరణకు సుస్థిర అభివృద్ధి, పునరుత్పత్తి శక్తి వినియోగం, కార్బన్ ఉద్గారాల తగ్గింపు వంటి కార్యక్రమాలు ఈ భావనల ఆధారంగానే అమలు చేయబడుతున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో జరిగే పర్యావరణ సమావేశాలు మరియు ఒప్పందాలలో కూడా ఈ పదజాలం కీలక పాత్ర పోషిస్తుంది. వాతావరణ పదజాలం విద్యా రంగంలో కూడా చాలా ప్రాముఖ్యత కలిగి ఉంది. పర్యావరణ శాస్త్రం చదివే విద్యార్థులు మాత్రమే కాకుండా సాధారణ ప్రజలు కూడా ఈ పదాలను అర్థం చేసుకోవడం అవసరం. ఎందుకంటే వాతావరణ మార్పులు ప్రతి వ్యక్తి జీవితాన్ని ప్రభావితం చేసే సమస్య. కాబట్టి వాతావరణ పదజాలం ద్వారా ప్రకృతి వ్యవస్థలు ఎలా పనిచేస్తాయి, మన చర్యలు వాటిపై ఎలా ప్రభావం చూపుతాయి అనే విషయాలను సులభంగా అర్థం చేసుకోవచ్చు.

వాతావరణంలో వాటి పాత్ర: వాతావరణ పదజాలం అనేది కేవలం శాస్త్రీయ పదాల




సమాహారం మాత్రమే కాదు. ఇది ప్రపంచం ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలను అర్థం చేసుకోవడానికి మరియు వాటికి పరిష్కారాలు కనుగొనడానికి ఒక ముఖ్యమైన సాధనం. ఈ పదజాలం ద్వారా ప్రజల్లో అవగాహన పెరిగి ప్రకృతి సంరక్షణకు మరింత ప్రాధాన్యం లభిస్తుంది. చివరికి వాతావరణ పదజాలం మనందరినీ ప్రకృతితో సమతుల్యంగా జీవించే దిశగా మార్గనిర్దేశం చేస్తుంది. ప్రపంచం వేగంగా మారుతున్న కాలాన్ని మనం చూస్తున్నాము. ముఖ్యంగా వాతావరణ పరిస్థితులు గతంతో పోలిస్తే విపరీతంగా మారుతున్నాయి. ఈ మార్పులను అర్థం చేసుకోవడానికి, వాటిని ఎదుర్కోవడానికి కొత్త భావనలు, కొత్త పదజాలం మన జీవితంలోకి వచ్చాయి. ఈ పదజాలాన్ని "ఏ క్లైమేట్ ఒకేబులరీ అఫ్ ది ఫ్యూచర్" అని చెప్పవచ్చు. భూమి ఉష్ణోగ్రత పెరుగుదల, ప్రకృతి వైపరీత్యాలు, జీవవైవిధ్యం తగ్గుదల, నీటి కొరత వంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ పదాలు భవిష్యత్తు ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి అత్యంత అవసరమైనవిగా మారుతున్నాయి. ఈ సందర్భంలో వాతావరణ మార్పు (క్లైమేట్ చేంజ్) అనే భావన ప్రపంచవ్యాప్తంగా ప్రధాన చర్చగా మారింది.

వాతావరణ మార్పులలో ముఖ్యమైన అంశం గ్లోబల్ వార్మింగ్. పరిశ్రమలు, వాహనాలు, బొగ్గు మరియు పెట్రోలియం వంటి ఫాసిల్ ఇంధనాల అధిక వినియోగం కారణంగా గ్రీన్ హౌస్ వాయువులు వాతావరణంలో ఎక్కువగా చేరుతున్నాయి. ఫలితంగా భూమి సగటు ఉష్ణోగ్రత పెరుగుతోంది. దీనివల్ల హిమ పర్వతాలు కరుగుతుండటం, సముద్ర మట్టం పెరగడం, తీవ్రమైన ఎండలు మరియు భారీ వర్షాలు వంటి అసాధారణ వాతావరణ పరిస్థితులు పెరుగుతున్నాయి. ఈ పరిణామాలు భూమిపై ఉన్న జీవవైవిధ్యాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మనిషి చేసే ప్రతి చర్యకు పర్యావరణంపై ప్రభావం ఉంటుందని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యము. అందుకే కార్బన్ ఫుట్ ప్రింట్ అనే భావన ప్రాముఖ్యత పొందింది. ఒక వ్యక్తి, సంస్థ లేదా దేశం తన కార్యకలాపాల ద్వారా వాతావరణంలోకి విడుదల చేసే కార్బన్ డైఆక్సైడ్ పరిమాణాన్ని కార్బన్ ఫుట్ప్రింట్ అంటారు. విద్యుత్ వినియోగం, వాహనాల ప్రయాణం, పరిశ్రమల కార్యకలాపాలు ఇవన్నీ కార్బన్ ఉద్గారాలను పెంచుతాయి. భవిష్యత్తులో పర్యావరణాన్ని రక్షించాలంటే ఈ కార్బన్ ముద్రను తగ్గించడం అత్యంత అవసరం.

ఈ సమస్యలను తగ్గించడానికి ప్రపంచ దేశాలు ఇప్పుడు నెట్ జీరో ఏమిషన్స్ అనే లక్ష్యాన్ని స్వీకరిస్తున్నాయి. దీనర్థం వాతావరణంలోకి విడుదలయ్యే కార్బన్ ఉద్గారాలను తగ్గించి, అదే స్థాయిలో వాటిని చెట్లు లేదా ఇతర ప్రకృతి వనరుల ద్వారా తిరిగి శోషించే విధానాన్ని అమలు చేయడం. చెట్లను విస్తృతంగా నాటడం, పర్యావరణానికి హాని కలిగించే పరిశ్రమలను నియంత్రించడం, శుద్ధమైన శక్తి వనరులను ప్రోత్సహించడం ఈ లక్ష్యానికి కీలకమైన చర్యలు.




ఇదే సమయంలో భవిష్యత్తు శక్తి అవసరాలను తీర్చడానికి రెన్యువబుల్ ఎనర్జీ ఎంతో ముఖ్యమైంది. సౌరశక్తి, గాలి శక్తి, జల విద్యుత్ వంటి పునరుత్పత్తి అయ్యే వనరుల ద్వారా శక్తిని ఉత్పత్తి చేయడం వాతావరణ మార్పులను తగ్గించడంలో సహాయపడుతుంది. ఫాసిల్ ఇంధనాలపై ఆధారపడకుండా పర్యావరణానికి హాని తక్కువగా కలిగించే ఈ శక్తి వనరులు భవిష్యత్తు ప్రపంచానికి ఆశాజ్యోతి లాంటివి.

వాతావరణ మార్పులు పూర్తిగా నివారించలేని పరిస్థితి ఏర్పడినప్పటికీ, వాటి ప్రభావాలను తగ్గించడానికి సమాజం సిద్ధంగా ఉండాలి. దీనిని క్లైమేట్ రెసిలియన్స్ అని అంటారు. వరదలు, తుఫాన్లు, ఎండలు వంటి ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని జీవన విధానాన్ని కొనసాగించగల సామర్థ్యాన్ని పెంచడం ఇందులో ముఖ్యమైన అంశం. ఉదాహరణకు నీటి సంరక్షణ, పర్యావరణానికి అనుకూల వ్యవసాయం, చెట్ల పెంపకం వంటి చర్యలు సమాజాన్ని మరింత స్థిరంగా నిలబెడతాయి. భూమిపై ఉన్న జీవజాతులన్నింటి సమాహారాన్ని బయోడైవర్సిటీ అంటారు. ఇది ప్రకృతి సమతుల్యత కు మూలాధారం. కానీ వాతావరణ మార్పులు, అడవుల నాశనం, కాలుష్యం వంటి కారణాల వల్ల అనేక జీవజాతులు అంతరించిపోతున్నాయి. జీవవైవిధ్యం తగ్గిపోతే ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది. అందువల్ల జీవవైవిధ్య సంరక్షణ భవిష్యత్తు ప్రపంచానికి అత్యంత అవసరం. ఇక అభివృద్ధి అనే పేరు మీద ప్రకృతిని నాశనం చేయకుండా ఉండటానికి సుస్థిర అభివృద్ధి (సస్టైనబుల్ డెవలప్మెంట్) అనే భావనకు ప్రాధాన్యం పెరిగింది. ప్రస్తుత తరానికి అవసరాలను తీర్చుకుంటూనే భవిష్యత్ తరాల అవసరాలను దెబ్బతీయకుండా అభివృద్ధి సాధించడం సుస్థిర అభివృద్ధి లక్ష్యం. ఇది పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక అభివృద్ధి మరియు సామాజిక సమానత్వం అనే మూడు స్తంభాలపై ఆధారపడి ఉంటుంది. మొత్తంగా చూస్తే "ఏ క్లైమేట్ ఒకేబులరీ ఆఫ్ ది ఫ్యూచర్" అనేది కేవలం పదాల సమాహారం మాత్రమే కాదు. ఇది మన భూమి భవిష్యత్తును కాపాడేందుకు అవసరమైన అవగాహనను కలిగించే ఒక మార్గదర్శక వ్యవస్థ. వాతావరణ మార్పుల ప్రభావాలను తగ్గించడానికి ప్రపంచ దేశాలు, ప్రభుత్వాలు, శాస్త్రవేత్తలు, సామాన్య ప్రజలు కలిసి పనిచేయాలి. ప్రకృతిని గౌరవించడం, వనరులను సమర్థంగా వినియోగించడం, జీవవైవిధ్యాన్ని సంరక్షించడం ద్వారా మాత్రమే మన భూమిని భవిష్యత్ తరాలకు సురక్షితంగా అందించగలుగుతాము.

ప్రపంచ వాతావరణ మార్పులు - పరిష్కార మార్గాలు: ఇప్పటి ప్రపంచంలో మానవాళి ఎదుర్కొంటున్న అత్యంత కీలకమైన సమస్యల్లో ఒకటి క్లైమేట్ చేంజ్. గత కొన్ని దశాబ్దాలుగా పరిశ్రమల విస్తరణ, అటవీ నాశనం, జనాభా పెరుగుదల మరియు ఫాసిల్ ఇంధనాల అధిక వినియోగం వల్ల భూమి వాతావరణ వ్యవస్థలో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ మార్పులు కేవలం ఉష్ణోగ్రత పెరుగుదలకే పరిమితం కాకుండా వర్షపాతం నమూనాలు, గాలిమార్గాలు, సముద్ర ప్రవాహాలు మరియు జీవవ్యవస్థలపై కూడా ప్రభావం చూపుతున్నాయి. వాతావరణ మార్పులు మానవ సమాజానికి మాత్రమే కాకుండా భూమిపై ఉన్న అన్ని జీవరాశులకు కూడా తీవ్రమైన సవాళ్లను సృష్టిస్తున్నాయి. వాతావరణ మార్పుల ప్రధాన కారణాల్లో ఒకటి గ్లోబల్ వార్మింగ్ , అంటే భూమి సగటు ఉష్ణోగ్రత క్రమంగా పెరగడం. పరిశ్రమలు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, వాహనాలు మరియు బొగ్గు, పెట్రోలియం వంటి ఫాసిల్ ఇంధనాల వినియోగం వల్ల వాతావరణంలో కార్బన్ డైఆక్సైడ్, మీథేన్ వంటి గ్రీన్ హౌస్ వాయువులు అధికంగా చేరుతున్నాయి. ఈ వాయువులు సూర్యుని నుండి వచ్చే ఉష్ణాన్ని భూమి చుట్టూ నిల్వ ఉంచడం వల్ల భూమి వేడెక్కుతోంది. దీని ఫలితంగా హిమపర్వతాలు కరుగుతున్నాయి, సముద్ర మట్టం పెరుగుతోంది, అలాగే అసాధారణ వాతావరణ పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

వాతావరణ మార్పులు - జీవవైవిధ్యంపై తీవ్ర ప్రభావం: ఈ పరిణామాల వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రకృతి విపత్తులు పెరుగుతున్నాయి. తీవ్రమైన తుఫాన్లు, భారీ వరదలు, అడవి అగ్నిప్రమాదాలు, కరువులు వంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. కొన్ని దేశాల్లో భారీ వర్షాలు పడుతుండగా, మరికొన్ని ప్రాంతాలు తీవ్ర ఎండలను ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను, వ్యవసాయాన్ని మరియు ప్రజల జీవన విధానాన్ని ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు ఈ ప్రభావాలను ఎక్కువగా అనుభవిస్తున్నాయి. వాతావరణ మార్పులు జీవవైవిధ్యంపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. భూమిపై ఉన్న వివిధ రకాల జంతువులు, పక్షులు, మొక్కలు మరియు సూక్ష్మజీవుల సమాహారాన్ని బయోడైవర్సిటీ అంటారు. ఈ జీవవైవిధ్యం ప్రకృతి సమతుల్యతకు మూలాధారం. కానీ అడవుల నాశనం, కాలుష్యం మరియు వాతావరణ మార్పుల వల్ల అనేక జీవజాతులు తమ నివాసాలను కోల్పోతున్నాయి. కొన్ని జాతులు పూర్తిగా అంతరించిపోతున్నాయి. ఇది ప్రకృతి సమతుల్యతకు పెద్ద ప్రమాదాన్ని కలిగిస్తుంది.

ప్రపంచవ్యాప్తంగా మరో పెద్ద సమస్య సముద్ర మట్టం పెరగడం. హిమపర్వతాలు మరియు ధృవ ప్రాంతాల మంచు కరుగడం వల్ల సముద్ర మట్టం క్రమంగా పెరుగుతోంది. దీనివల్ల తీర ప్రాంత నగరాలు, ద్వీప దేశాలు మరియు సముద్ర తీర గ్రామాలు ప్రమాదంలో పడుతున్నాయి. అనేక ప్రాంతాల్లో ప్రజలు తమ నివాసాలను వదిలి ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ పరిస్థితిని క్లైమేట్ మైగ్రేషన్ అని అంటారు. భవిష్యత్తులో ఇది పెద్ద సామాజిక మరియు ఆర్థిక సమస్యగా మారే అవకాశముంది.

వాతావరణ మార్పులు ప్రపంచం మరియు భారతదేశం ఎదుర్కొంటున్న సవాళ్లు -- పరిష్కార మార్గాలు భారతదేశం కూడా వాతావరణ మార్పుల ప్రభావాన్ని తీవ్రంగా అనుభవిస్తున్న దేశాలలో ఒకటి. భారతదేశంలో వ్యవసాయం ప్రధానంగా మాన్సూన్ వర్షాలపై ఆధారపడి ఉంటుంది. కానీ వాతావరణ మార్పుల కారణంగా మాన్సూన్ వర్షపాతం అస్థిరంగా మారుతోంది. కొన్ని సంవత్సరాల్లో భారీ వరదలు సంభవిస్తే, మరికొన్ని సంవత్సరాల్లో తీవ్ర కరువు ఏర్పడుతోంది. దీని వల్ల రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మరియు ఆహార భద్రతపై కూడా ప్రభావం పడుతోంది.

భారతదేశ వాతావరణ మార్పులు - పరిష్కార మార్గాలు: భారతదేశంలో నీటి కొరత కూడా పెరుగుతున్న సమస్యగా మారుతోంది. భూగర్భ జలాల అధిక వినియోగం, చెరువులు మరియు వాగుల నాశనం, పట్టణీకరణ వంటి కారణాల వల్ల అనేక ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రమవుతోంది. అలాగే పట్టణాల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు "హీట్ ఐలాండ్" ప్రభావాన్ని పెంచుతున్నాయి. దీని వల్ల నగరాలలో వేసవికాలంలో తీవ్రమైన వేడి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. భారతదేశం కూడా ఈ సమస్యలను ఎదుర్కోవడానికి ప్రపంచ దేశాలతోపాటుగా అనేక చర్యలను చేపడుతున్నాయి. ముఖ్యంగా కార్బన్ ఉద్గారాలను తగ్గించడం అత్యంత ముఖ్యమైన చర్య. అనేక దేశాలు నెట్ జీరో ఏమిషన్స్ లక్ష్యాన్ని ప్రకటించాయి. అంటే వాతావరణంలోకి విడుదలయ్యే కార్బన్ ఉద్గారాలను తగ్గించి, అదే స్థాయిలో చెట్లు మరియు ప్రకృతి వ్యవస్థల ద్వారా వాటిని శోషించడమే ఈ లక్ష్యం. దీని కోసం భారీ స్థాయిలో అటవీ సంరక్షణ మరియు చెట్ల నాటకం చేపడుతున్నారు. ఇక భవిష్యత్తులో శక్తి అవసరాలను తీర్చడానికి రెన్యువబుల్ ఎనర్జీ వినియోగం పెంచడం చాలా ముఖ్యమైంది. సౌరశక్తి, గాలి శక్తి మరియు జల విద్యుత్ వంటి శక్తి వనరులు పర్యావరణానికి తక్కువ హాని కలిగిస్తాయి. ప్రపంచంలోని అనేక దేశాలు ఇప్పటికే ఈ శక్తి వనరులను విస్తృతంగా ఉపయోగించడం ప్రారంభించాయి. భారతదేశం కూడా సౌరశక్తి ఉత్పత్తిలో ప్రపంచంలో ప్రముఖ దేశంగా ఎదుగుతోంది.

ఇవే కాకుండా అభివృద్ధి ప్రకృతికి హాని కలగకుండా ఉండే విధంగా సస్టైనబుల్ డెవలప్మెంట్ విధానాలను అమలు చేయడం అవసరం. అంటే ప్రస్తుత తరానికి అవసరాలను తీర్చుకుంటూనే భవిష్యత్ తరాల అవసరాలను దెబ్బతీయకుండా అభివృద్ధి సాధించడం. దీనిలో పర్యావరణ సంరక్షణ, ఆర్థిక అభివృద్ధి మరియు సామాజిక సమానత్వం అనే మూడు అంశాలు సమానంగా ఉండాలి. మొత్తం మీద వాతావరణ మార్పులు ప్రపంచ మానవాళి ఎదుట నిలిచిన ఒక పెద్ద సవాలు. ఈ సమస్యను ఒక దేశం లేదా ఒక సమాజం మాత్రమే పరిష్కరించలేరు. ప్రపంచంలోని అన్ని దేశాలు, ప్రభుత్వాలు, శాస్త్రవేత్తలు మరియు సామాన్య ప్రజలు కలిసి పనిచేయాలి. ప్రకృతిని గౌరవించడం, వనరులను జాగ్రత్తగా వినియోగించడం, చెట్లను నాటడం మరియు జీవవైవిధ్యాన్ని సంరక్షించడం ద్వారా మాత్రమే మన భూమిని భవిష్యత్ తరాలకు సురక్షితంగా అందించగలుగుతాము. ప్రకృతి పరిరక్షణ మనందరి బాధ్యత అని గుర్తించి ప్రతి వ్యక్తి తన వంతు కృషి చేయడం అత్యంత అవసరం.

**ప్రకృతిని గౌరవించి కాపాడితే - అది వనరులనిస్తూ భౌమ్యావరణాన్ని కాపాడుతుంది.**

**-- రవిబాబు పిట్టల, ఎం.ఎస్సీ., ఎం.టెక్., (పిహెచ్.డి), పర్యావరణవేత్త, మాజీ అసిస్టెంట్ ప్రొఫెసర్, జే.యన్.టీ.యు.హెచ్, హైదరాబాద్ మరియు జాయింట్ సెక్రటరీ, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ ఎన్.జి.ఓ., తెలంగాణ స్టేట్, ఇండియా. మొబైల్: ०91 9849425271**

## పోలవరం జిల్లాలో పుసంచారం 20 రోజులుగా స్థానికుల ఆందోళన

పోలవరం జిల్లాలో గత 20 రోజులుగా పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. ఈ పులి మొదట్లో పోలవరం జిల్లాలోని అడవి ప్రాంతాల్లో, రంపచోడవరం, అడ్డతీగల మండలాల పరిసరాల్లో కనిపించింది. ఆ తర్వాత కొన్ని రోజుల పాటు తూర్పు గోదావరి జిల్లాలోకి వెళ్లి, ఏలేశ్వరం మండలం పరింతడక, మర్రివీడు ప్రాంతాల్లో పశువులపై దాడులు చేసింది. అక్కడ గేదెలు, దూడలను దాడి చేసి చంపేసింది. దీంతో అటవీ అధికారులు అప్రమత్తమై, పులిని బంధించేందుకు విస్తృతంగా చర్యలు చేపట్టారు. అయితే, పులి మళ్లీ తప్పించుకుని పోలవరం జిల్లాలోనికి తిరిగి ప్రవేశించింది. ప్రస్తుతం రాజవొమ్మంగి రేంజ్ పరిధిలోని సర్రంపేట అడవి ప్రాంతంలో సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు సమీప గ్రామాల ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అటవీ ప్రాంతాలకు వెళ్లవద్దని, ఒంటరిగా తిరగవద్దని సూచించారు. పశువులను అడవి ప్రదేశాలకు తీసుకెళ్లి మేపవద్దని, రాత్రి వేళల్లో బయటకు రావద్దని, పశువులను సురక్షితంగా ఉంచాలని కోరారు. పులిని సురక్షితంగా బంధించేందుకు పెద్ద ఎత్తున గాలింపు, ఆపరేషన్ చర్యలు కొనసాగుతున్నాయి. ఇటీవల వీరభద్రపురం, కొనలోవ, గొండోలు, గవరయ్యపేట, కొట్టంపాలెం వంటి గ్రామాల పరిసరాల్లో పులి జాడలు, పాదముద్రలను అటవీశాఖ అధికారులు గుర్తించిన విషయం తెలిసిందే. యేలేరు రిజర్వాయర్ పరివాహక ప్రాంతం నుంచి రాజవొమ్మంగి అటవీ ప్రాంతంలోకి పులి ప్రవేశించినట్లు ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు.

## ఇండస్ట్రీలకు అనుగుణంగా నైపుణ్యాలు

**- 99 రోజుల ప్రణాళికలో ఐటీఐలో ఆధునిక కోర్సులు**
**- కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి**

తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా మల్లేపల్లి ప్రభుత్వ ఐటీఐలోని అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ లో నూతన స్వల్పకాలిక కోర్సులను రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డా. జీ. వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎన్‌సీ మెషిన్ ఆపరేషన్, రోబోటిక్స్, ఈవీ టెక్నాలజీ, ప్రొడక్ట్ డిజైనింగ్ వంటి ఆధునిక కోర్సులను ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. యువతకు ఆధునిక నైపుణ్యాలు పెంచి ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, ఉపాధి మరియు శిక్షణ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ, అధికారులు, ట్రైనర్లు పాల్గొన్నారు. ఏటీసీ మరియు ఐటీఐ విద్యార్థులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తోందన్నారు. ఈ ప్రణాళికలో తీసుకున్న నిర్ణయాలను దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు కలిగిన యువత అందుబాటులో లేరని అనేక పరిశ్రమలు చెబుతున్నాయని, అందుకే ఇండస్ట్రీలకు అవసరమైన స్కిల్ సెట్స్ను విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఏటీసీలు, ఐటీఐలు భవిష్యత్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో కూడిన శిక్షణ పొందిన నిపుణులను తయారు చేస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. ÷ళిటి ప్రపంచంలో ఒక్క నైపుణ్యం సరిపోదని, యువత మల్టీ స్కిల్డ్ ఉంటేనే అవకాశాలు మరింత పెరుగుతాయని తెలిపారు. ఏటీసీల నుంచి బయటకు వచ్చే ప్రతి విద్యార్థికి ఉపాధి అవకాశాలు కల్పించేలా శిక్షణా విధానం ఉండాలని ప్రిన్సిపాల్స్‌కు సూచిస్తున్నామని చెప్పారు. ÷-రామీణ ప్రాంతాల్లో టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన కోర్సులను త్వరలో ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రపంచంతో పోలిస్తే వ్యవసాయ రంగంలో మన ఉత్పాదకత తక్కువగా ఉన్నందున అగ్రి అలైడ్ సెక్టార్‌లో నైపుణ్యాలను పెంచే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## ఇరాన్ సుప్రీం లీడర్‌కు రష్యా మద్దతు

**- మొజ్తాబా ఖమేనికి వ్లాదిమిర్ పుతిన్ అభినందనలు**

ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా ఎన్నికైన అయతొల్లా మొజ్తాబా ఖమేనికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అభినందనలు తెలిపారు. ఇరాన్‌కు మద్దతుగా ఉంటామని పుతిన్ హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం పుతిన్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఎన్నికైన మొజ్తాబాకు శుభాకాంక్షలు. ఈ క్లిష్ట సమయంలో ఇరాన్‌కు రష్యా అండగా నిలబడుతుంది. ఇరాన్‌లోని మా స్నేహితులకు, వారి సమగ్రతకు రష్యా మద్దతుగా ఉంటుంది. మొజ్తాబా తన తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఇరాన్ ప్రజల్ని ఏకతాటిపైకి తెస్తారని భావిస్తున్నాం. యుద్ధం కొనసాగుతున్న ఈ సమయంలో నాయకత్వం వహించడానికి మొజ్తాబాకు గొప్ప ధైర్యం, పట్టుదల కావాలని పుతిన్ తన సందేశంలో పేర్కొన్నారు. ఒకవైపు మొజ్తాబా ఎన్నికపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేస్తుంటే, రష్యా మాత్రం మద్దతుగా నిలవడం విశేషం. ఈ యుద్ధ సమయంలో ఇరాన్‌కు రష్యా నైతిక మద్దతు ప్రకటించింది. ఇటీవలే ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్తో పుతిన్ ఫోన్లో మాట్లాడారు. దాడుల్లో మరణించిన ఖమేనీ, అతడి కుటుంబ సభ్యులు, ఇరాన్ ప్రజలు, సైనికులకు పుతిన్ సంతాపం తెలిపారు. దీనికి మసౌద్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా ఇరాన్ సుప్రీం లీడర్‌గా మొజ్తాబాను అక్కడి అసెంబ్లీ ఎన్నుకున్న సంగతి తెలిసిందే. 1969లో జన్మించిన మొజ్తాబా ఇరాన్‌లోనే మత గురువుల వద్ద విద్యనభ్యసించారు.

తాజాగా ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో మొజ్తాబా తండ్రి, ఇరాన్ సుప్రీం లీడర్ అయిన అయతొల్లా ఖమేని, తల్లి, అతడి భార్య కూడా మరణించారు. మొజ్తాబా ఎన్నికతో అతడి మద్దతుదారులు ఇరాన్‌లో సంబరాలు చేసుకుంటున్నారు. కాగా.. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంలో ఇరాన్‌కు రష్యా ఇంటెలిజెన్స్ సహకరిస్తోందనే ఆరోపణలున్నాయి. దీనిపై అమెరికా కూడా ఆరోపణలు చేసింది.

# ప్రభుత్వ భూములు, చెరువుల ఆక్రమణలపై తక్షణ చర్యలు తీసుకోవాలి

» ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ ఫిర్యాదు



**కుత్బుల్లాపూర్, మార్చి 9 భారతీయ తెలుగు**
ప్రభుత్వ భూములు, చెరువుల పరిధిలో జరుగుతున్న అక్రమ ఆక్రమణలపై తక్షణ చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త, నిజాంపేట్ బిజెపి మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ జిల్లా అధికారులను కోరారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌కు ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 233/22, 233/23, 233/24, 233/25, 233/26, 233/27లలో దాదాపు 13 ఎకరాల లావణి పట్టా ప్రభుత్వ భూమి ఖాళీగా ఉండగా, కొంతమంది వ్యక్తులు అక్రమంగా చిన్నచిన్న దుకాణాలు నిర్మించడం మాత్రమే కాకుండా ప్రభుత్వ అనుమతులు లేకుండా వెంచర్లు చేసి ప్లాట్లు విక్రయిస్తున్నారని ఆరోపించారు. సుమారు ?200 కోట్ల విలువైన ఈ భూమిని అధికార పార్టీ నాయకుల సహకారంతో ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ భూమిని వెంటనే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షించాలని, అలాగే ప్రజలకు ఉపయోగపడే విధంగా మినీ స్టేడియం నిర్మాణం కోసం కేటాయించాలని సూచించారు. అదేవిధంగా నిజాంపేట్ గ్రామంలోని సర్వే నెంబర్ 109, శ్రీనివాస్ నగర్ కాలనీలో ఉన్న దాదాపు 7.30 ఎకరాల ప్రభుత్వ ఖాళీ భూమిని 2003 సంవత్సరంలో తప్పుడు రాజకీయ సఫర్ కోటా కింద ఎన్‌ఓసీ పొందినట్లు చూపించి కొంతమంది వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసి ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపి తప్పుడు పత్రాలతో ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే సమయంలో మేడ్చల్ గ్రామ పరిధిలోని పెద్ద చెరువు పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కూడా ఆకుల సతీష్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే నంబర్లు 879, 881 పరిధిలో ఉన్న బఫర్ జోన్‌లో విల్లాలు, కాంపౌండ్ వాల్‌లు, షెడ్లు నిర్మిస్తున్నారని తెలిపారు. ఈ నిర్మాణాలు శ్రేయస్ లైఫ్ స్పేసెస్ కన్స్ట్రక్షన్ సంస్థ ద్వారా చేపడుతున్నట్లు ఆయన ఆరోపించారు. 2022లో ఎఫ్‌టిఎల్ కోఆర్డినేట్స్ మార్పులు చేసి అనుమతులు ఇచ్చినట్లు, అలాగే హెచ్‌ఎండిఏ నుంచి మాన్యువల్ అనుమతులు తీసుకుని నిర్మాణాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నవంబర్‌లో నిర్వహించిన జాయింట్ సర్వే నివేదికలో ఈ విషయాలు స్పష్టంగా ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు. అందువల్ల జిల్లా అడిషనల్ సర్వే అధికారి ఆధ్వర్యంలో మళ్లీ జాయింట్ సర్వే నిర్వహించి, తక్షణమే నిర్మాణ పనులను నిలిపివేయాలని, బఫర్ జోన్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని, అలాగే ఎఫ్‌టిఎల్ కోఆర్డినేట్స్ మార్పుపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, ఎల్ల స్వామి, పాండు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా కొంపల్లి సర్కిల్‌లో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం

– ప్రభుత్వ కార్యాలయాలు, బస్తీ దవాఖానాల్లో క్లీన్లినెస్ డ్రైవ్ -- ప్రజల సహకారం అవసరమని అధికారులు పిలుపు



**కొంపల్లి, మార్చి 9 భారతీయ తెలుగు**
తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు సోమవారం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కొంపల్లి సర్కిల్--56లో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం (క్లీన్‌లినెస్ డ్రైవ్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బస్తీ దవాఖానాలు, కమ్యూనిటీ హాల్స్, మున్సిపల్ కాంప్లెక్సులు , ఇతర ప్రభుత్వ సంస్థల ప్రాంగణాల్లో మున్సిపల్ సిబ్బంది విస్తృతంగా శుభ్రత పనులు చేపట్టారు. కార్యాలయాల పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వ సంస్థల చుట్టూ ఉన్న ప్రాంతాల్లో మురుగు, చెత్త పేరుకుపోకుండా ప్రత్యేకంగా శుభ్రపరిచే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ కార్యాలయాలు, బస్తీలు, పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యకరమైన సమాజానికి పునాదిగా నిలుస్తుందని తెలిపారు. ప్రజలు తమ ఇళ్లతో పాటు పరిసర ప్రాంతాలను కూడా పరిశుభ్రంగా ఉంచుతూ మున్సిపాలిటీ కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక విజయవంతంలో నంబర్ వన్ గా నిలవాలి..

» గ్రామాల స్వరూపాన్ని మారుద్దాం.
» రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**చిగురుమామిడి, మార్చి 09, భారతీయ తెలుగు**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై చిగురుమామిడి,సైదాపూర్ మండలాలను నంబర్ వన్‌గా నిలపాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య ఎక్కడా తలెత్తకుండా అధికారులు,ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి,సైదాపూర్ మండలాల్లో జరిగిన సన్నాహక సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో జిల్లా మండల స్థాయి అధికారులు ఆయా మండలాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గొప్ప కార్యక్రమం అని దీంతో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవచ్చని పేర్కొన్నారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు మండల జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. వేవంతంగా పనులు పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. గ్రామాల్లో పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు పంపని గ్రామాల్లో ఎంత పెద్ద పనైనా చేసి పెడతానని హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూడా అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి వ్యక్తికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ తయారు చేసి ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాలు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయని పేర్కొన్నారు. గ్రామాల్లో విద్య వైద్యము ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తోపాటు తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలనీ ఆదేశించారు. ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు.చిగురుమామిడి లో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ అధికారుల మందిరము సమిష్టిగా కృషి చేసి కరీంనగర్ జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సక్సెస్ చేస్తామని పేర్కొన్నారు. గ్రామాల వారీగా పంచాయతీ కార్యదర్శులు మండల అధికారులు తాగునీటి సమస్య రాకుండా మిషన్ మోడ్ పనిచేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని నిధులు నిధుల వినియోగంపై పకడ్బందీ ప్రణాళిక అవగాహనతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రజల్ని కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని పేర్కొన్నారు. 99 రోజులపాటు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి గ్రామాలను సమూలంగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో పల్లెలను ప్రగతి పథంలో పయనించేలా చూస్తామన్నారు. ఆయా మండలాలకు సంబంధించి అధికారులు వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోస్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, ఆర్డీవో కే మహేశ్వర్ డిపిఓ జగదీశ్వర్ డి ఆర్ డి ఓ శ్రీధర్ జిల్లా వైద్యాధికారి వెంకట రమణ సంక్షేమ అధికారి సరస్వతి హౌసింగ్ పిడి శ్రీనివాస్ స్పెషల్ ఆఫీసర్లు, వివిధ శాఖల జిల్లా మండల స్థాయి అధికారులు సర్పంచులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

– మహిళలను గౌరవించే సమాజమే అభివృద్ధి చెందుతుంది : సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, మార్చి 8 భారతీయ తెలుగు**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహదేవపురం డివిజన్‌లోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో మహిళా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమెన్స్ డే వేడుకల్లో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి తో కలిసి మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ మహిళల గౌరవం సమాజ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. "ఎక్కడ స్త్రీలను గౌరవిస్తారో అక్కడ దేవతలు నివసిస్తారు. స్త్రీలకు గౌరవం ఉన్న కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి చెందుతుంది. మహిళలను గౌరవించే చోట శాంతి, సంతోషం, సిరిసంపదలు ఉంటాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు అంజలి యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీ-బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సొంటిరెడ్డి చైతన్య, డాక్టర్ నవ్య, సరితతో పాటు మహిళా కమిటీ సభ్యులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# సింగాటం సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ కు సన్మానం



**గజ్వేల్ మార్చి 09, భారతీయ తెలుగు**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం సింగాటం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ కు సోమవారం తెలంగాణ రాష్ట్ర గౌడ కల్లుగీత సమన్వయ కమిటీ కో కన్వీనర్ అంబటి బాలచంద్రం ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని గౌడ సమాజం అభివృద్ధి కోసం కల్లుగీత సమన్వయ కమిటీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు హరిప్రసాద్ గౌడ్ విశ్వనాథ్ గౌడ్ నరేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు

# మహిళా శక్తితో... అద్భుత ఫలితాలు సాధ్యం

» మహిళలు మానసిక దృఢత్వంపై దృష్టి పెట్టాలి
» వివిధ రంగాల ప్రముఖ మహిళలకు సత్కారం
» కావేరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ప్రవీణ్ రావు



**గజ్వేల్ మార్చి 09 భారతీయ తెలుగు**
మహిళలు తలుచుకుంటే అద్భుత ఫలితాలు సాధిస్తారని కావేరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ప్రవీణ్ రావు స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా గౌరారంలోని కావేరి వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా "శక్తి నేషనల్ లీడర్‌షిప్ కాంక్లేవ్ 2026 ఘనంగా నిర్వహించారు. అయితే విద్యార్థులు, అధ్యాపకులలో స్ఫూర్తిని నింపేందుకు ప్రముఖ మహిళా సాధకులను ఒకే వేదికపైకి తేగా, ఉపన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, ఇంటరాక్టివ్ సెషన్ల ద్వారా మహిళా నాయకత్వం, ఆత్మస్థైర్యం, సమాజానికి వారు చేసిన సేవలు పేర్కొంటూ స్ఫూర్తిని నింపారు. విద్య, ఉపాధి, నాయకత్వంలో వారికి సమాన అవకాశాలు దక్కితేనె సమాజాభివృద్ధి సాధ్యపడుతుందని పేర్కొన్నారు. "శక్తి" కార్యక్రమాన్ని ఆయన అభినందిస్తూ, ఇంతటి విజయం సాధించిన మహిళలు క్యాంపస్‌కు రావడం విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరడానికి, సంప్రదాయ అడ్డంకులు అధిగమించడానికి ఎంతో ప్రేరేపిస్తుందని తెలిపారు. ఆభాస రిహాబ్ సెంటర్ డైరెక్టర్ గాయత్రి అరవింద్, ఎస్ఎంఎస్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ మంజుల రావు, ఐసిఏఆర్ రిటైర్డ్ ప్రిన్సిపాల్, శాస్త్రవేత్త కెబిఆర్ఎస్ విశారద, గిన్నిస్ వరల్డ్ రికార్డు గ్రహీత సోఫియా సూఫీ, స్ట్రాటజీ మరియు బిజినెస్ మాజీ సీఈఓ వైశాలి నియోజియా, క్లాసికల్ డ్యాన్సర్, గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ గ్రహీత విదూషి దీక్ష లను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ప్రవీణ్ రావు సత్కరించారు. కాగా మొదటగా వారు ప్రసంగిస్తూ నేటి పోటీ ప్రపంచంలో మానసిక ఆరోగ్యం, స్వస్థత, సహానుభూతి అవసరమని అన్నారు. విద్యార్థులు మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళల స్వాతంత్ర్యానికి ఆర్థిక సాధికారత కీలకమని చెప్పారు. యువతులు ఆర్థిక అక్షరాస్యతపై దృష్టి పెట్టాలని, ఉద్యోగశీ కోసం చూడకుండా తామే ఉద్యోగాలు సృష్టించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, పట్టుదలకు లింగభేదం ఉండదని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ శ్రీనివాసులు, డైరెక్టర్ హర్ష పోలసాని, డీన్స్ డాక్టర్ కొండ శ్రీనివాస్, డాక్టర్ ప్రతాప్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ లక్ష్మీ శ్రీనివాస్ ను సన్మానించిన ప్రశాంతి

» మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్



**గజ్వేల్ మార్చి 09, భారతీయ తెలుగు**
గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 14 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ శ్రీమతి గుంటుకు లక్ష్మి శ్రీనివాస్ కు మహిళా దినోత్సవం సందర్భంగా వారి స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు సిద్దిపేట జిల్లా మహిళ కాంగ్రెస్ నాయకురాలు, ఐ హెచ్ ఆర్ సి ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు సామ ప్రశాంతి. ఈ సందర్భంగా కౌన్సిలర్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్ కు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఆఫ్ ఇండియా నూతన ఆంగ్ల నామ సంవత్సర డైరీ ని అందజేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుంటుకు లక్ష్మీ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో నిర్విఘ్నంగా పాల్గొంటూ రాజకీయాలలో చురుకుగా ఉంటూ ఐ హెచ్ ఆర్ సి ఐ జిల్లా అధ్యక్షురాలు గా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న సామ ప్రశాంతి కి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ నాకు డైరీ ని అందించిన ఐ హెచ్ ఆర్ సి ఐ కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గజ్వేల్ ప్రజాపూర్ కాంగ్రెస్ నాయకుడు గుంటుకు శ్రీనివాస్ , మహిళా కాంగ్రెస్ నాయకురాలు శిరీష, సినీ బాలనటి సాయి నికిత, కాంగ్రెస్ యువ నాయకుడు గుంటుకు అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

» రాష్ డ్రైవింగ్ ప్రమాదకరం –
» ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలి
» మైనర్లు వాహనాలు నడపవద్దు
» గజ్వేల్ సిఐ రవికుమార్




**గజ్వేల్ మార్చి 09 భారతీయ తెలుగు**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో విద్యార్థిని విద్యార్థులు చదువుకునే పాఠశాలలు విద్యాలయాల వద్ద, పలువురు యువకులు ద్విచక్ర వాహనాలపై రాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రమాద భరితంగా వివిధ భంగిమల్లో ద్విచక్ర వాహనాలను నడిపిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన పలువురు యువకులను ఉద్దేశించి వారి వీడియోలను సోమవారం వివిధ సోషల్ మీడియా గ్రూపుల్లో గజ్వేల్ కు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్తలు పోస్ట్ చేశారు ఈ విషయాన్ని గమనించిన గజ్వేల్ సిఐ రవికుమార్ పోలీస్ బృందంతో వెళ్ళి రాష్ డ్రైవింగ్ చేస్తూ వీడియోలు తీసిన యువకులను వెంటనే అదుపులోకి తీసుకొని, వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు, ఈ సందర్భంగా సిఐ రవికుమార్ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపితే, చట్టపరమైన చర్యలు చేపడతామని, ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని రోడ్డు నియమాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు, కాగా ద్విచక్ర వాహనాన్ని రాష్ గా నడిపిస్తూ ప్రమాద భరితంగా ఇతరులకు ఇబ్బంది పెట్టే విధంగా వీడియోలు తీసిన యువకులను వెంటనే పట్టుకొని వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వదిలిపెట్టిన సీఐ రవికుమార్ కు పలువురు అభినందనలు తెలిపారు

# వినికిడికి శబ్ద శాపం

## నేడు వరల్డ్ హియరింగ్ డే



సమస్త శబ్ద ప్రపంచంతో మనల్ని ముడివేసేది వినికిడే. ఇతరులతో మాట్లాడటం, ఆలోచనలు పంచుకోవటం, పాఠాలు వినటం, నేర్చుకోవటం, సంగీతాన్ని ఆస్వాదించటం, చుట్టుపక్కల సంభవించే ప్రమాదాలను పసిగట్టటం వంటివన్నీ దీంతోనే సాధ్యమవుతాయి. వినికిడి లోపిస్తే ప్రపంచమే నిశ్శబ్దమయమైనట్టు తోస్తుంది. వృద్ధాప్యం, చెవి ఇన్ఫెక్షన్లు, జబ్బుల వంటివెన్నో వినికిడి లోపానికి కారణమవు తుంటాయి. దీనికిప్పుడు పెద్ద శబ్దాలూ పెను శాపంగా మారుతున్నాయి. చిన్నతనంలోనే వినికిడిని దెబ్బతీస్తున్నాయి. మంచి విషయం ఏంటంటే- ఇలాంటి వినికిడి లోపాన్ని పూర్తిగా నివారించుకునే వీలుండటం.

వినికిడి ప్రస్తుతం పెద్ద ప్రమాదంలో పడింది. నైట్ క్లబ్బులు, పబ్బులు, డిస్కోథెక్కులు, బార్లు, కచేరీలు, సినిమా హాళ్లు, క్రీడల స్టేడియాలు, జిమ్‌లు, వాహనాల రద్దీతో కూడిన రోడ్లు.. ఇలా అన్నిచోట్లా శ్రుతి మించిన శబ్దాలు చెవులను అదరగొడుతున్నాయి. ఇవి చాలవన్నట్లు మొబైల్ ఫోన్లు, ఆన్‌లైన్ గేమ్స్, మ్యూజిక్ ప్లేయర్లు పిల్లల దగ్గరి నుంచి పెద్దవారి వరకూ అందరికీ ముప్పు తెచ్చిపెడుతున్నాయి. ఇయర్ ఫోన్స్, బడ్స్‌లో మితిమీరిన వాల్యూమ్‌తో గంటల కొద్దీ వింటూ, తమకు తామే అనర్థం కొని తెచ్చుకుంటున్నారు. వినికిడిని కోలుకోలేనంత విధంగా పోగొట్టుకుంటున్నారు.

భారీ శబ్దాల మూలంగా ప్రపంచవ్యాప్తంగా 100 కోట్ల కన్నా ఎక్కువ మందికి వినికిడి లోపం ముప్పు పొంచి ఉంటోందని ప్రపంచ ఆరోగ్యసంస్థ చెబుతోంది. ముఖ్యంగా.. 12-35 ఏళ్ల వయసువారిలో సుమారు 40% మంది నైట్‌క్లబ్బులు, డిస్కోథెక్‌లు, బార్ల వంటి చోట్ల ప్రమాదకర స్థాయిలో శబ్దాల ప్రభావానికి గురవుతున్నారు. మొబైల్ ఫోన్ల వంటి పర్సనల్ ఆడియో పరికరాలతో ఎక్కువ వాల్యూమ్‌తో, ఎక్కువ సమయం గడపటం మూలంగా సుమారు 50% మంది ముప్పును ఎదుర్కొంటున్నారు. చిన్నవయసులోనే వినికిడికి ఎంత ప్రమాదం ముంచుకొస్తోందో అనటానికి ఇంతకన్నా నిదర్శనం ఏం కావాలి?

### అదృశ్య అనర్థం

శారీరక వైకల్యం మాదిరిగా వినికిడి లోపం కంటికేమీ కనిపించదు. ఎదుటివారితో మాట్లాడటం, చదువుకోవటం, భావోద్వేగాల నియంత్రణ వంటి వాటిని ప్రభావితం చేసేంతవరకూ అదృశ్యంగానే ఉండిపోతుంటుంది. మన తెలుగు రాష్ట్రాల్లో సుమారు 7% మంది వినికిడి లోపంతో బాధపడుతున్నారని అంచనా. 2030-40 నాటికిది 10-12 శాతానికి ఎగబాకే ప్రమాదముంది. మామూలు వినికిడి లోపాన్ని ఒకప్పుడు వృద్ధుల సమస్యగానే భావించేవారు. ఇప్పుడు యువతీ యువకులు, మధ్య వయసువారే ఎక్కువగా దీనికి గురవుతున్నారు. ఇందుకు పరిసరాలు, పర్యావరణ శబ్దాలు, ఫోన్ వాడకమే ప్రధానంగా దోహదం చేస్తున్నాయి. హైదరాబాద్, విజయవాడ, వైజాగ్, గుంటూరు వంటి పట్టణ ప్రాంతాల్లో శబ్దాల తీవ్రత తరచూ 70-90 డెసిబెల్స్‌ను మించుతుండటం ఆందోళనకరం.

### ప్రమాదం ఇలా..

మనం శబ్దాలను అలవోకగా వింటుంటాం గానీ ఇదో సున్నితమైన, సంక్లిష్ట ప్రక్రియ. చెవి మార్గం ద్వారా లోపలికి వచ్చే శబ్దాలు ముందుగా మధ్య చెవిలోని కర్ణభేరిని, దానికి అనుసంధానంగా ఉండే మూడు చిన్న ఎముకలను కంపింపజేస్తాయి. అప్పుడు శబ్ద తరంగాలు యాంత్రిక తరంగాలుగా మారి, చివరి గొలుసు ఎముక ద్వారా లోపలి చెవిలోని కాక్లియాకు చేరతాయి. ఇందులో ద్రవం, ఆ ద్రవంలో రోమకణాలు తేలియాడుతూ ఉంటాయి. యాంత్రిక తరంగాలతో ద్రవంలో అలలు రేగి, రోమకణాలు ఊగుతాయి. అప్పుడు యాంత్రిక తరంగాలు విద్యుత్ ప్రచోదనాలుగా మారి, శ్రవణ నాడి ద్వారా మెదడుకు చేరుకుంటాయి. దీంతో శబ్దం వినిపిస్తుంది. వాహనాల రొద, భారీ యంత్రాల శబ్దాలు, బాణసంచా పేలుళ్ల వంటి పెద్ద చప్పుళ్లకు గురైనప్పుడు ఈ రోమకణాలు అలసిపోతాయి. దీంతో తాత్కాలికంగా చెవులు దిబ్బడేయటం, రింగుమనే మోత తలెత్తుతాయి. ఇవి కొంత సేపయ్యాక కుదురుకుంటాయి. అయితే తరచూ, ఎక్కువసేపు భారీ శబ్దాలకు గురైతే మాత్రం రోమకణాలు శాశ్వతంగా దెబ్బతినే ప్రమాదముంది. ఇది వినికిడి లోపానికి దారితీస్తుంది. గమనించాల్సిన విషయమేంటంటే- రోమకణాలు తిరిగి వృద్ధి చెందవు. ఒకసారి దెబ్బతింటే అంతే సంగతన్నమాట.

### శబ్దాల తీవ్రత ఇదీ..

వాహనాలు, నిర్మాణ పరికరాలు, లౌడ్ స్పీకర్లు, డీజేలు, పరిశ్రమల యంత్రాలు, జనంతో కిక్కిరిసిన ప్రదేశాలు, మార్కెట్లు, జనరేటర్లు.. ఇలా వేటి నుంచి వచ్చే శబ్దాలైనా పర్యావరణ, పరిసరాల చప్పుళ్ల కిందికే వస్తాయి. శబ్దాల స్థాయులను డెసిబెల్స్‌లో కొలుస్తారు. ఇది 80 లోపు ఉండటం చెవులకు సురక్షితం. అంతకు మించితే ప్రమాదం పొంచి ఉన్నట్టే. మన పరిసరాల్లో శబ్దాల స్థాయులకు కొన్ని ఉదాహరణలు ఇవిగో..

ఆకుల కదలికలు - 0
గుసగుసలు- 20
రిఫ్రిజిరేటర్ - 40
ఒక మాదిరి వాన - 50
మామూలు ముచ్చట్లు - 60
ప్రెషర్ కుకర్ - 70
ట్రాఫిక్ రద్దీ - 80
మోటార్ సైకిల్ - 90
లౌడ్ స్పీకర్/డీజే - 100
డ్రిల్ యంత్రం - 110
హారన్/బాణసంచా - 120
రైలు హారన్ - 140

### తీవ్రతే కాదు, సమయమూ..

ఫోన్‌లో వాల్యూమ్ మరీ పెంచుకోకపోయినా మామూలు స్థాయిలో గంటల కొద్దీ విన్నా ప్రమాదం ముంచుకొస్తుందని గుర్తించాలి. ఎందుకంటే శబ్దాల తీవ్రత ఒక్కటే కాదు, దానికి ఎంతసేపు గురవుతున్నామనే దాని మీదా వినికిడి దెబ్బతినటం ఆధారపడి ఉంటుంది మరి.

85 డెసిబెల్స్ 8 గంటల వరకూ సురక్షితం
95 డెసిబెల్స్ కేవలం గంట వరకే సురక్షితం
100 డెసిబెల్స్ 15 నిమిషాలు దాటినా ప్రమాదమే
110 డెసిబెల్స్ కన్నా మించితే వెంటనే ముప్పు వాటిల్లుతుంది.

### స్మార్ట్‌ఫోన్‌తో పెను ముప్పు

రీల్స్, వీడియోలు ఎక్కువసేపు చూడటం, ఓటీటీ ప్రసారాలు అతిగా వీక్షించటం, హెడ్‌సెట్స్ ధరించి వీడియో, ఆన్‌లైన్ గేమ్స్ ఆడటం, పెద్ద వాల్యూమ్‌తో ఆన్‌లైన్ మీటింగుల్లో పాల్గొనటం, నాయిస్ క్యాన్సెలింగ్ దుర్వినియోగం (సుదీర్ఘంగా వినటం) వంటివి ఆధునిక ముప్పు కారకాలుగా పరిణమిస్తున్నాయి. యువతలో త్వరగా వినికిడి లోపం తలెత్తుతుండటానికి ఇవే ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్లు పెద్ద ప్రమాదాన్నే తెచ్చిపెడుతున్నాయి. ఇప్పుడు ఎవరి చేతిలో చూసినా సెల్‌ఫోనే. ఎవరి చెవిలో చూసినా ఇయర్ ఫోన్స్, ఇయర్ బడ్సే. ఇయర్‌ఫోన్లతో ముప్పేంటంటే- శబ్దాలు నేరుగా చెవి మార్గంలోకి వెలువడటం. దీంతో శబ్దాల తీవ్రత చాలా ఎక్కువవుతుంది. చాలామంది 70-100% వాల్యూమ్‌తో వింటుంటారు. ఇది చాలాసార్లు 90 డెసిబెల్స్‌ను మించి పోతుంది. రోడ్డు మీద నడుస్తునప్పుడు, వాహనాల్లో ప్రయాణిస్తున్నప్పుడు, జిమ్‌లో గడుపుతున్నప్పుడు మరింత వాల్యూమ్ పెంచుతుంటారు కూడా. ఇది చిన్న వయసువారిలో వినికిడికి పెను శాపంగా పరిణమిస్తోంది.

### తొలి హెచ్చరిక సంకేతాలు

పాటలు, సంగీతం వింటున్నప్పుడు పక్క వారితో గొంతు పెంచి మాట్లాడు తున్నారంటే వాల్యూమ్ శ్రుతిమించిందనే అర్థం. సాధారణంగా భారీ శబ్దాల ప్రభావం నెమ్మదిగా పడుతుంది. ఇబ్బందులు ఎదురయ్యేంత వరకూ అనర్థం జరిగిందన్న విషయమే తెలియదు. అయితే కొన్ని హెచ్చరిక సంకేతాలతో దీన్ని గుర్తించొచ్చు.

తరచూ 'ఏదీ మరోసారి చెప్పండి' అని ఎదుటివారిని అడగటం.

పెద్ద చప్పుడుకు గురయ్యాక చెవి దిబ్బడేసినట్టు ఉండటం.

ఫోన్ వాడకం అనంతరం చెవిలో మోగుతున్నట్టు అనిపించటం.

టీవీ లేదా మొబైల్ వాల్యూమ్‌ను పెంచుతుండటం.

### సాధనాల భరోసా

ఒకసారి వినికిడి లోపిస్తే తిరిగి మామూలు స్థితికి రావటం అసాధ్యం. ఉన్న వినికిడిని కాపాడుకోవటం తప్ప చేయగలిగిందేమీ లేదు. ఇందుకు వినికిడి సాధనాలు, కాక్లియర్ ఇంప్లాంట్ ఉపయోగపడతాయి.

వినికిడి సాధనాలు: వినికిడి లోపం 30-70 డెసిబెల్స్ మధ్యలో ఉన్నట్టయితే ఇవి మేలు చేస్తాయి. ఇప్పుడు కృత్రిమ మేధతో కూడినవీ వస్తున్నాయి. తమకు తామే పరిసరాలను గుర్తించి, శబ్ద తీవ్రతను సరిచేసుకుంటాయి. మాటలు, చప్పుడు, ప్రశాంత వాతావరణం మధ్య తేడాలను పసిగట్టటం ద్వారా స్పష్టంగా వినిపించేలా చేస్తాయి.

కాక్లియర్ ఇంప్లాంట్: వినికిడి లోపం తీవ్రంగా.. 80-120 డెసిబెల్స్ మధ్యలో ఉన్నవారికి కాక్లియర్ ఇంప్లాంట్ ఉపయుక్తం. ప్రస్తుతం అప్‌గ్రేడ్ చేయదగిన పరిజ్ఞానం గల స్మార్ట్ ఇంప్లాంట్‌లూ ఉన్నాయి. అంటే మున్ముందు పుట్టుకొచ్చే పరిజ్ఞానాల ప్రయోజనాలనూ పొందొచ్చన్నమాట. మరోసారి శస్త్రచికిత్స చేయాల్సిన అవసరముండదు. స్పీచ్ ప్రాసెసర్లలో మెషిన్ లెర్నింగ్ ఫీచర్లూ వస్తున్నాయి. ఇవి రోజూ వినే శబ్దాలకు అనుగుణంగా సరిదిద్దుకుంటాయి.

### నివారణ చిట్కాలు

60-60 సూత్రం: ఫోన్ లేదా టీవీల్లో గరిష్ఠ వాల్యూమ్ 60% లోపు ఉండేలా చూసుకోవాలి. అలాగే 60 నిమిషాల కన్నా ఎక్కువ సేపు వినొద్దు. మధ్య మధ్యలో చెవులకు విరామం ఇవ్వాలి.

ఇయర్/హెడ్‌ఫోన్స్ నాణ్యమైనవి వాడుకోవాలి.

నాయిస్ క్యాన్సెలింగ్ ఇయర్‌ఫోన్స్ మరీ ఎక్కువసేపు వాడొద్దు. ఇవి క్రమంగా స్పష్టమైన శబ్దాలు మాత్రమే వినిపించేలా మెదడును మార్చేస్తాయి. దీంతో మున్ముందు రణగొణ ధ్వనుల మధ్య మాటలు సరిగా వినిపించకుండా పోయే ప్రమాదముంది.

చెవి లోపల ఇమిడిపోయే ఇయర్‌ఫోన్స్, బడ్స్ కన్నా చెవి మీదుగా కప్పే హెడ్‌ఫోన్స్ మంచివి.

ఫోన్లలో బిల్టిన్‌గా ఉండే వాల్యూమ్ లిమిటింగ్, సౌండ్ లెవెల్ మానిటరింగ్ వంటి సేఫ్టీ ఫీచర్లు వాడుకోవాలి.

వాహనాల రద్దీ, జనం కిక్కిరిసిన ప్రాంతాల్లో ఫోన్ కాల్స్ మాట్లాడటం, సంగీతం వినటం మానెయ్యాలి.

భవన నిర్మాణ పరికరాలు, యంత్రాల చప్పుడు, లౌడ్ స్పీకర్ల వంటివి ఉన్నచోట ఇయర్‌ప్లగ్స్ వాడుకోవాలి.

వినికిడి లోపం ముప్పు ఎక్కువగా ఉన్నవారు తరచూ వినికిడి పరీక్ష చేయించుకోవాలి.

## ఆడవారికి దీర్ఘకాలం నొప్పులేల?

నొప్పుల విషయంలో ఆడవారి తీరే వేరు. మరింత తీవ్రంగా, ఎక్కువకాలంగా నొప్పులు వేధిస్తున్నాయని మహిళలు చెబుతుంటారు. భావోద్వేగంతో వాళ్లు అలా భావిస్తుండొచ్చని, అంతా వారి మెదడులోనే ఉందని చాలాకాలంగా భావిస్తూ వస్తున్నారు. అయితే ఇది నిజం కాదని ఎట్టకేలకు బయటపడింది. శరీరం నొప్పిని 'ఆపటం'లో ప్రాథమికంగానే ఆడ, మగవారి మధ్య తేడా ఉంటోందని మిషిగన్ స్టేట్ యూనివర్సిటీ అధ్యయనం పేర్కొంటోంది. ఇదంతా రోగనిరోధక వ్యవస్థతో ముడిపడి ఉంటుండటం గమనార్హం. దీర్ఘకాల నొప్పిని డాక్టర్లు చూస్తున్న తీరునే ఇది మార్చేసింది. ఇప్పటివరకూ డాక్టర్లు నొప్పి ఎలా మొదలైందనే దాని మీదే దృష్టి సారిస్తున్నారు. తాజా అధ్యయనం మాత్రం నొప్పి ఎందుకు తగ్గటం లేదనే దాన్ని నిశితంగా పరిశీలించింది. సమయం గడుస్తున్న కొద్దీ నొప్పి తగ్గటం మాటెలా ఉన్నా ఇదో చురుకైన ప్రక్రియని, ఒంట్లోని హార్మోన్ల మీద ఇది ఆధారపడి ఉంటున్నట్టు పరిశోధకులు గుర్తించారు.

ఎందుకీ తేడా?: మోనోసైట్స్ అనే తెల్ల రక్తకణాలు సమాచార వాహకాలుగా పనిచేస్తుంటాయి. ఇవి నొప్పి సంకేతాలను నాడులకు చేరవేయొద్దని శరీరానికి చెబుతుంటాయి. వీటి మీదే పరిశోధకులు ప్రత్యేకంగా అధ్యయనం చేశారు. టెస్టోస్టిరాన్ హార్మోన్ ప్రభావం కారణంగా మగవారిలో ఇవి చాలా చురుకుగా ఉంటున్నట్టు గుర్తించారు. పురుషులకు గాయాలైనప్పుడు వారి శరీరం ఐఎల్-10 అనే అణువులను విడుదల చేస్తుంది. ఇవి ఒకరకంగా నొప్పిని ఆపేసే శారీరక 'మీట' మాదిరిగా పనిచేస్తాయి. టెస్టోస్టిరాన్ ప్రేరేపితం కావటం వల్ల మగవారి శరీరం నొప్పి సంకేతాలను త్వరగా ఆపేస్తుందన్నమాట. దీన్ని మరింత లోతుగా విశ్లేషించగా- నాడులను శాంతింపజేయటానికి పురుషుల్లో రోగనిరోధక వ్యవస్థ ఇంకాస్త సమర్థంగా పనిచేస్తున్నట్టూ వెల్లడైంది. ఆడవారిలోనైతే ఈ ప్రక్రియ మందకొడిగా సాగుతున్నట్టు బయటపడింది. నొప్పి భావన తగ్గటానికి తోడ్పడే మోనోసైట్స్ స్త్రీలలో తక్కువగా ఉండటమే కాకుండా, అవి అంత చురుకుగా ఉండవు కూడా. దీని మూలంగానే వీరికి ఎక్కువకాలం నొప్పి కలుగుతుండొచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. ఆడవారిని దీర్ఘకాలం నొప్పులు ఎందుకు వేధిస్తుంటాయో.. ప్రమాదాల, గాయాలు, శస్త్రచికిత్సల నుంచి కోలుకున్నా నెలల తరబడీ నొప్పులతో ఎందుకు బాధపడుతుంటారో ఇది విశ్లేషిస్తోందని చెబుతు న్నారు.



TGTEL/26/A0320
భారతీయ తెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం మార్చి 10, 2026

## ‘నువ్వు నెల రోజులే ఫామ్‌లో లేవు.. నేను గత రెండేళ్లు జట్టులో లేను’




టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను చిత్తు చేయడంలో అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ కీలక పాత్ర పోషించారు. తొలుత బ్యాటింగ్‌లో వీరిద్దరూ హాఫ్ సెంచరీలు సాధించారు. ఫీల్డింగ్‌లో ఇషాన్ మెరుపు క్యాచులతో అదరగొట్టాడు. ట్రోఫీని అందుకొన్న అనంతరం ఇషాన్, అభిషేక్ మీడియాతో సరదాగా సంభాషించారు. ఆ వీడియోను బీసీసీఐ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. ఫామ్ గురించి అభిషేక్ శర్మను అడగా.. ““ఆ ప్రశ్నకు ఇప్పుడు సరైన సమాధానం ఇవ్వగలను” అని చెబుతుంటాడు. ఈలోగా ఇషాన్ మధ్యలో కల్పించుకుంటాడు. “ ఆ ప్రశ్నకు నేనూ జవాబు ఇస్తా. అరే భాయ్ నువ్వు కేవలం ఒక్క నెల మాత్రమే ఫామ్‌లో లేవు. నేను గత రెండేళ్లు జట్టులో లేను” అని ఇషాన్ అనడంతో అభిషేక్ శర్మ నవ్వేశాడు. దానికి అభిషేక్ ప్రతిస్పందిస్తూ.. “అదే నా ఒక్క నెల నీ రెండేళ్లుగా భావించా” అని బదులిచ్చాడు.

## అభిమానులకు దేవుడు..
# ఆటగాళ్లకు ‘మాస్టర్’!

క్రికెట్ దేవుడు అనగానే ఠక్కున గుర్తుకొచ్చే పేరు సచిన్ తెందుల్కర్. రికార్డులకు మారుపేరు ఈ క్రికెట్ దిగ్గజం.. ఇప్పుడు ‘గురువు’గా మారారు. అదేదో అకాడమీ పెట్టడం వల్లనో.. బీసీసీఐ ప్రత్యేకంగా పదవి ఇవ్వడం వల్లో కాదు. ఎవరైనా సరే ‘సార్’ సలహాలు కావాలని అడిగితే చాలు ‘మాస్టర్’ అయిపోతాడీ బ్లాస్టర్ బ్యాటర్. జాతీయ జట్టుకు ఎంపికైన తర్వాత ఆటగాళ్లకు తర్ఫీదు ఇవ్వడానికి కోచ్‌లు, సహాయక సిబ్బంది సిద్ధంగా ఉంటారు. వారి నుంచి ఎలాంటి సూచనలైనా, శిక్షణనైనా పొందొచ్చు. కానీ, మనకు ఎవరి మీదనైతే గురి ఉంటుందో.. వారినే ఎక్కువగా సలహాలు అడగడానికి ఆసక్తి చూపుతుంటాం. వారు మాజీలైనా సరే. ఈ కోవలోకి వచ్చే లెజెండరీ ప్లేయర్ సచిన్. దాదాపు పాతికేళ్ల కెరీర్‌లో అంతర్జాతీయంగా వందల మ్యాచులను ఆడిన సచిన్‌ను మించిన ‘గురువు’ ఇంకెవరు ఉంటారు మరి! అందుకేనేమో ఫామ్‌తో ఇబ్బంది పడిన ప్రతి యువ క్రికెటర్ ‘మాస్టర్’తో టచ్‌లోకి వెళ్తారు. ఆయన నుంచి వచ్చిన చిన్న మాట సాయంతోనే భారీగా పరుగులు చేశామని పబ్లిక్‌గా బయటకు వెల్లడించిన భారత స్టార్‌లు చాలా మందే ఉన్నారు. చిన్నపిల్లలతోనూ క్రికెట్ ఆడేందుకు ఆసక్తి చూపించే ఈ ‘దేవుడు’.. కష్టాల్లో ఉన్న ఏ ప్లేయర్లను వదిలేయడుగా! తాజాగా టీ20 ప్రపంచ కప్‌లో అద్భుతంగా రాణించిన సంజు శాంసన్ తన సక్సెస్ వెనక సచిన్ ఉన్నట్లు వెల్లడించాడు. అంతకుముందు శుభ్‌మన్ గిల్ కూడా సచినే తనలో స్ఫూర్తి నింపాడని ఓ సందర్భంలో అన్నాడు.

### సంజు ఇలా.. గిల్ అలా..

పొట్టి కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన సంజు శాంసన్‌కు నెల రోజుల ముందు వరకూ జట్టులో స్థానం కూడా సందిగ్ధంగానే ఉండేది. టీ20 ప్రపంచ కప్ 2024 ఎడిషన్‌లో కనీసం ఒక్క మ్యాచ్‌కూడా ఆడలేకపోయాడు. ఈ రెండేళ్లలో వచ్చిన ఛాన్స్‌లను సద్వినియోగం చేసుకోలేక ఇబ్బంది పడ్డాడు. అలాంటి సమయంలో సచిన్ సలహాలు బాగా పనిచేశాయని సంజు చెప్పాడు. గతంలో శుభ్‌మన్ గిల్ కూడా ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొన్నాడు. గతేడాది ఇంగ్లాండ్ గడ్డపై తొలిసారి కెప్టెన్‌గా టెస్టు సిరీస్ ఆడిన శుభ్‌మన్ భారీగా పరుగులు చేసిన సంగతి తెలిసిందే. ఇంగ్లిష్ బౌలర్ల పేస్‌ను ఎదుర్కోవడానికి ‘మాస్టర్’ ఇచ్చిన విలువైన చిట్కాలే బాగా పనిచేశాయని చెప్పాడు. డిఫెన్స్ ఆడేటప్పుడు బ్యాట్‌ను స్ట్రెయిట్‌గా పెట్టాలని.. స్క్వేర్ ఫీల్డింగ్ సెటప్‌లో పరుగులు రాబట్టాలని సచిన్ సలహా ఇచ్చాడట. ఆ దెబ్బతో గిల్ చెలరేగిపోయాడు.

### వీరికి కూడా..

భారత మహిళా జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్‌కూ సచిన్ విలువైన సలహాలు ఇచ్చాడు. ఆ విషయాన్ని ఆమే స్వయంగా గతంలో ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. యువ క్రికెటర్ పృథ్వీ షా ఫామ్‌ను అందుకోవడానికీ సచిన్ మద్దతుగా నిలిచాడు. అందుకే, సచిన్ తెందుల్కర్ ‘ఫీల్డ్’కు మాత్రమే రిటైర్‌మెంట్ ఇచ్చాడు.. భారత క్రికెట్‌కు కాదని విశ్లేషకులు చెబుతుంటారు.



## మాటకు మాట కాదు.. అదిరిపోయే ఆట..
# ఇదీ మన సంజు స్పెషల్




“సంజూనా.. మాకు నమ్మకం లేదయ్యా. ఎప్పుడూ కీలక మ్యాచుల్లో విఫలమవుతాడు. అతడికి అవకాశాలు ఎందుకు?” ఇలాంటి మాటలు ఎన్నో విన్నాడు. అయినా, తన నోటి నుంచి పల్లెత్తు మాట రాలేదు. ఓర్పు, సహనంతో సత్తా చాటితే ప్రపంచమే తన చెంతకు వస్తుందని నిరూపించాడీ ‘కేరళం’ ఆటగాడు సంజు శాంసన్.

### నిరంతరం శ్రమిస్తూనే..

పైన మనం అనుకొన్న మాటలకు పూర్తి అపోజిట్‌గా ఈ ప్రపంచ కప్‌లో సంజు గేమ్ ఉంది. టీమ్‌ఇండియా ఆడిన మూడు డూ ఆర్ డై మ్యాచుల్లోనూ అతడే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్. టోర్నీలోనే ఐదు మ్యాచులను మాత్రమే ఆడిన సంజు ఏకంగా 321 పరుగులు చేసి ‘ప్లేయర్ ఆఫ్ ది సిరీస్’గా నిలిచాడు. దీని వెనుక నిరంతర శ్రమ, కఠోర సాధన ఉంది. సంజు మ్యాచ్ ఆడాల్సిన సమయంలో ఎంత కష్టపడతాడో.. జట్టుకు దూరమైనప్పుడు అంతకంటే రెట్టింపు సాధన చేస్తాడు. టీ20 ప్రపంచ కప్ 2024లో ఒక్క మ్యాచ్‌లోనూ ఆడే అవకాశం రాలేదు. అప్పుడే సచిన్ తెందుల్కర్‌తో మాట్లాడి విలువైన సూచనలు పొందాడు. పొట్టి కప్ ఫైనల్‌కు ముందు రోజూ సచిన్‌తో సంభాషించాడట. జట్టు కోసం ఏం చేయాలో ఓ స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేసుకున్నాడు. గత కొంతకాలంగా సోషల్ మీడియాకూ దూరంగా ఉన్నట్లు సంజు తెలిపాడు. పదేళ్ల కిందట క్రికెట్‌లోకి అడుగు పెట్టిన సంజు.. గత పది రోజుల్లో తాను ఎంత కీలక ఆటగాడినో నిరూపించాడు.

### మైలురాళ్ల కోసం ప్రయత్నించలేదు..

జింబాబ్వేపై 15 బంతుల్లోనే 24 పరుగులు చేసి తన ఉద్దేశం ఏంటో చెప్పకనే చెప్పాడు. వెస్టిండీస్‌పై అజేయంగా 97 పరుగులతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. తన సెంచరీ కంటే జట్టు గెలుపే ముఖ్యమని భావించాడు. దూకుడుగా ఆడిన తిలక్, హార్దిక్, శివమ్ దూబెకు ఆఖర్లో ఎక్కువ స్ట్రైకింగ్ ఇచ్చాడు. భీకరమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న ఇంగ్లాండ్ ఎదుట సెమీస్‌లో భారత్ 250ం స్కోరును లక్ష్యంగా నిర్దేశించడం వెనుకా సంజుదే కీలక పాత్ర. ఈ మ్యాచ్‌లోనూ 89 పరుగులు చేశాడు.

ఫైనల్‌లోనూ అద్భుతః అనిపించాడు. కివీస్‌పై 89 పరుగుల వద్ద మరోసారి భారీ షాట్‌కు యత్నించి పెవిలియన్‌కు చేరాడు. అప్పటికి ఇంకా ఐదు ఓవర్లు ఉన్నాయి. నెమ్మదిగా ఆడితే సెంచరీ చేసే ఛాన్స్ ఉంది. కానీ, అలా ఆలోచించలేదు.

“మా తాతయ్య జాలరి. సముద్రంలో వేటకు వెళ్లేటప్పుడు ఒక రోజు బాగా చేపలు పడేవి.. ఒక్కో రోజు ఒక్కటి కూడా దొరికేది కాదు. కానీ ఆయన ఎప్పుడూ తన పని మీద నమ్మకం కోల్పోలేదు. నేను కూడా అంతే. అవకాశం వచ్చినప్పుడు జట్టు కోసం ఆడతాను. ఒక్కో రోజు పరుగులు వస్తాయి. ఒక్కో రోజు రావు”

– ఇదీ జీవితం గురించి శాంసన్ ఆలోచించే విధానం. ఇలా ఆలోచిస్తాడు కాబట్టే ఇప్పుడు నేషనల్ స్టార్ అయ్యాడు

### వారిద్దరిని చూస్తూ..

సచిన్ తెందుల్కర్, రాహుల్ ద్రవిడ్ ఆటను చూస్తూ పెరిగిన సంజు శాంసన్‌కు వారే మార్గదర్శకులు. సంజు తండ్రి శాంసన్ విశ్వనాథ్ కూడా ఇదే మాట చెప్పారు. సంజు ఎప్పుడూ ఒత్తిడి లేకుండానే ఉంటాడు. అతడి బలం కూడా అదే” అని విశ్వనాథ్ తెలిపారు. రోహిత్, విరాట్ నుంచీ చాలా విషయాలను నేర్చుకున్నట్లు ఓ సందర్భంలో సంజు తెలిపాడు.

చివరిగా: సంజు శాంసన్ బ్యాటింగ్ ప్రదర్శనపై టీమ్‌ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌తోపాటు మాజీలూ ప్రశంసల వర్షం కురిపించారు. ‘క్లాస్’కు మారుపేరుగా సంజు నిలిచాడని అభినందించారు. మున్ముందూ ఇదే ఆటతీరు కొనసాగించి భారత జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షిద్దాం.




Publishers & Owner Gunnala lavanya PLOT NO 332/P, ROAD NO 13, KRUSHI NAGAR, MADINAGUDA, MIYAPUR, SERILINGAMPALLY, RANGAREDDY, TELANGANA-500049. RNI: TGTEL/26/A0320. Printers VASISTA PRINTERS, 18-97#306, 3rd loor, Rajini gandha Complex, kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Editor Gunnala Anilreddy Phone 9642844456, 9705043131